అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 09-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 310 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

అల్జీమర్స్, క్యాన్సర్ల నిర్ధారణకు నానో సెన్సార్



- (ఎన్‌యూఎస్‌టీ) పరిశోధనతో చికిత్సకు మార్గం

మాస్కో : శరీరంలో రాగి స్థాయిలు లెక్కించేందుకు విశిష్టమైన నానో సెన్సార్‌ను శాస్త్రవేత్తలు అభివృద్ధిపరిచారు. అల్జీమర్స్, క్యాన్సర్ వంటి వ్యాధులను నిర్ధారించి, చికిత్సనందించేందుకై కొత్త అవకాశాలకు ఇది మార్గం సుగమం చేస్తుందని ఎంఐఎస్ఐఎస్ లోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎన్‌యూఎస్‌టీ) పరిశోధకులు పేర్కొన్నారు. శరీరంలోని రాగి స్థాయిని లెక్కించడమనేది రాగి మెటబాలిజం లోపాలకు సంబం ధించిన వ్యాధులైన అల్జీమర్స్, వివిధ రకాల క్యాన్సర్లు, మెంకెస్ సిండ్రోమ్‌లను నిర్ధారించడంలో, ... 15లో



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం

చైర్మెన్‌గా భట్టి, సభ్యులుగా శ్రీధర్‌బాబు, పొన్నం

- ప్రత్యేక ఆహ్వానితులుగా కె కేశవరావు
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్‌గా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సభ్యులుగా మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు నియమితుల య్యారు. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శి/కార్యదర్శి ఈ సంఘానికి సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఈ మేరకు రాష్ట్ర ... 15లో

ప్రక్షాళన చేసి తీరుతాం

వరంగా ఉండాల్సిన మూసీ శాపంగా మారుతోంది

- ఇక్కడికి రావడంతో నా జన్మ ధన్యమైంది : సీఎం రేవంత్
- పుట్టిన రోజు సందర్భంగా యాదాద్రిలో ప్రత్యేక పూజలు
- ఇకపై యాదాద్రి కాదు.. యాదగిరిగుట్ట
- మూసీ నదిలో ప్రత్యేక పూజలు, పరివాహక ప్రాంతంలో పాదయాత్ర
- 30 రోజుల్లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు డిజైన్లను పూర్తి చేస్తామని వెల్లడి



నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

"ఒకనాడు మంచి నీటిని అందించిన మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారి విషాన్ని చిమ్ముతోంది.. మూసీ పరివాహక ప్రాంతంపై పాలకులు పగ పట్టారా.. దేవుడు శాపం పెట్టిండా.? అని మూసీ పరివాహక ప్రాంత ప్రజలు బాధపడుతున్నారు. మూసీని పునరుజ్జీవనం చేయాలని కోరుతున్నారు. నల్లగొండ రంగారెడ్డి జిల్లా ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యంతో మేధావుల ఆలోచనతో మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం.." అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సీఎం 55వ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రిలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులు, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కూడా పాల్గొన్నారు. ఇకపై యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చాలని, అన్ని రికార్డుల్లోనూ సరి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

జనవరిలో వాడపల్లి నుంచి పాదయాత్ర

ఇది ట్రయల్ మాత్రమేనని, జనవరిలో వాడపల్లి నుంచి మూసీ పాదయాత్రను ప్రారంభిస్తామని, గోదావరిని మూసీతో కలిపి, మూసీ, ఈసీ నదులను కృష్ణాలో అనుసంధానించే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని సీఎం వివరించారు నవంబర్ 8న తన జన్మదినం కాదని, జన్మ ధన్యమైన రోజు అని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మూసీ ప్రక్షాళనకు ఎవరు అడ్డుపడినా బుల్డోజర్లతో తొక్కిస్తామని హెచ్చరించారు. పరివాహక ప్రాంత పునరుజ్జీవం కోసం 30 రోజుల్లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు డిజైన్లను పూర్తి చేయనున్నట్టు సీఎం ప్రకటించారు.


సీఎంకు సీపీఐ(ఎం) వినతి

మూసీ ప్రక్షాళన చేయాలని, ఆర్ఆర్ఆర్ రోడ్డులో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సీపీఐ(ఎం) నాయకులు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ నారి ఐలయ్య, భువనగిరి జిల్లా నాయకులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం తదితరులు ఉన్నారు.

అనంతరం సీఎం వలిగొండ మండలం సంగెం గ్రామానికెళ్లారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని సందర్శించి నది ముందు భాగంలో ఉన్న భీమలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. మూసీ పరివాహక ప్రాంతంలో 2.1/2 కిలోమీటర్లు సీఎం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో రైతులు, కుల వృత్తిదారులు, మత్స్యకారులు, కుమ్మరి, యాదవ, గీత కార్మికులతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను ... 6లో

కేసీఆర్ లేకపోతే

తెలంగాణ వచ్చేదా?



సీఎంకు మాజీ మంత్రి హరీశ్‌రావు సూటి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా? రేవంత్ ముఖ్యమంత్రి అయ్యేవారా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ట్వీట్ చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చెరిపేస్తానంటూ వ్యాఖ్యానించిన రేవంత్, ఇప్పుడు అదే కేసీఆర్ నిర్మించిన యాదాద్రి దేవాలయంలో పూజలు నిర్వహించారని ఎద్దేవా చేశారు. అక్కడ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారని తెలిపారు. మూసీకి మంచినీళ్లను కాళేశ్వరం నుంచే తరలిస్తామంటూ సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. రేవంత్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన కేసీఆర్‌ను ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని తెలిపారు. భూగ్రహం ఉన్నంతకాలం తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచే ఉంటారని వివరించారు. ఇప్పటికైనా కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను విమర్శించటం మానుకుని, పరిపాలనపై దృష్టి సారించాలని హరీశ్‌రావు సీఎంకు హితవు పలికారు.

రేవంత్‌రెడ్డి సీఎం.. కేటీఆర్ యాక్టింగ్ సీఎం

పగలు ఫైట్ చేస్తున్నట్టు నటన.. రాత్రయితే ఒక్కటైపోతరు



- కేటీఆర్‌తో పోలిస్తే హరీశ్‌రావుకు విశ్వసనీయత ఎక్కువ
- సంగెం వద్ద కాదు.. మూసీ బాధితుల ప్రాంతాల్లో పాదయాత్ర చేయ్ రేవంత్ : కేంద్రమంత్రి బండి 15లో..





లెబనాన్, గాజాల్లో ఇజ్రాయిల్ దాడులు

వంద మందికిపైగా మృతి

గాజా : పాలస్తీనాపై ఇజ్రాయిల్ సైన్యం దాడులు కొనసాగిస్తూనే ఉంది. తాజాగా గాజా, లెబనాన్‌లో జరిపిన దాడుల్లో వంద మందికిపైగా మృతి చెందారు. గడిచిన 24 గంటల్లో గాజా అంతటా ఇజ్రాయిల్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో 50 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారని వైద్యవర్గాలు మీడియాకు వెల్లడించాయి. మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయిల్ దళాలు జరిపిన దాడుల్లో 52 మంది చనిపోయారు. 161 మంది గాయాలపాలైనట్టు తాజాగా లెబనాన్ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపింది.

కాగా, ఈ దాడికి ప్రతిదాడిగా హెజ్బుల్లా గ్రూపు హైఫా నగరానికి వాయువ్యంగా ఉన్న ... 15లో

మోడీ వర్సెస్ ట్రంప్

'అమెరికా ఫస్టా.. మేక్ ఇన్ ఇండియానా'!



వాషింగ్టన్ : డొనాల్డ్ ట్రంప్ కొత్త శకం 'అమెరికా ఫస్ట్' (ముందు అమెరికా)నాంది పలకబోతోంది. ఈ కొత్త వ్యూహానికి సహనం, తెలివైన విధానం అవసరమని నూతన అధ్యక్షుడు భావిస్తున్నట్టు లీకులు వస్తున్నాయి. అందువల్ల ఈ సారి ఊహించనిది జరిగే అవకాశాలున్నాయి. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రంప్ వ్యూహం మునుపటి కంటే మరింత స్పష్టంగా అమెరికానే ముందుగా ఉండనుందని సమాచారం. ప్రపంచ స్థాయిలో కొత్త ఒత్తిళ్లు, ఉద్రిక్తతలు సృష్టించగల అమెరికా ప్రయోజనాలపైనే ఈసారి ఆయన ప్రత్యేకంగా దృష్టి ఉండబోతోందని అమెరికన్లలో చర్చ జరుగుతోంది.

ట్రంప్ అంతరంగికులే కీలకం

ఈసారి ట్రంప్ తన పాలసీలో ఎలాంటి అడ్డంకులు సృష్టించని నమ్మకమైన వ్యక్తులను మాత్రమే తన చుట్టూ కోటరీగా ఉంచుకోనున్నారు. 2016లో తొలిసారిగా ఎన్నికైనప్పుడు తనపై కుట్ర పన్నినట్టు అనుమానిస్తున్న 'డీప్ స్టేట్' లేదా అంతర్గత సంస్థలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన ఇప్పటికే ప్లాన్ చేసుకున్నారు. ఈసారి తమ ఆదేశాలను యథాతథంగా అమలు చేసే ఉన్నతాధికారులను మాత్రమే యూఎస్ రక్షణ, ఇంటెలిజెన్స్ విభాగాలకు చెందిన వారిని నియమించనున్నారు. ట్రంప్ తన 'అమెరికా ఫస్ట్' ఎజెండాకు మద్దతు ఇచ్చే తన మద్దతుదారులు , సహచరుల నుండి వందలాది మంది సంభావ్య అధికారుల జాబితాను సిద్ధం చేశారు. ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెల్లడైన వెంటనే, ట్రంప్ తన మొదటి ముఖ్యమైన నియామకాన్ని ప్రకటించారు, ఇందులో అతని ప్రచార నిర్వాహకుడు సూసీ విల్స్ వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఎంపికయ్యారు. 'ఐస్ మైడెన్'గా ప్రసిద్ధి చెందిన విల్స్ ట్రంప్ రాజకీయ పునరాగమనానికి ప్రధాన చోదక శక్తిగా భావిస్తున్నారు.



ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వంలో ముఖ్యమైన పదవుల కోసం పోటీ మొదలైంది . కాంగ్రెస్‌లో రిపబ్లికన్ నాయకులు లేదా వ్యాపారవేత్తలు, బయటి నాయకులను చేర్చుకోవాలా? వద్దా అనే చర్చ జరుగుతోంది. కానీ అందరికీ డొనాల్డ్ ట్రంప్ జూనియర్ ఆమోదం అవసరం.

'అమెరికా ఫస్ట్' .. 'మేక్ ఇన్ ఇండియా' గొడవ?

అక్రమ వలసలపై అణచివేత, అన్ని దిగుమతులపై అధిక సుంకాలు , ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడం వంటి అనేక సమస్యలపై ట్రంప్ వైఖరి గతంలో కంటే కఠినంగా ఉండనుంది. ముస్లిం మెజారిటీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించడంపై కూడా ఆయన మాట్లాడారు. ట్రంప్ , ప్రధాని నరేంద్ర మోడీ మధ్య స్నేహపూర్వక సంబంధాలు ... 6లో

నిరుద్యోగులకు నిరాశే!

పీఎంఈజీపీ.. యూనిట్ల లక్ష్యం లేదు... గ్రౌండింగ్ లేదు


- మొక్కుబడిగా రెండంకెల యూనిట్లే గ్రౌండింగ్
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వందల మంది
- నిరుద్యోగుల పట్ల పాలకుల నిర్లక్ష్యం : డీవైఎఫ్ఐ

ప్రధాన మంత్రి ఎంప్లాయిస్ జనరేషన్ ప్రొగ్రాం (పీఎంఈజీపీ) నిరుద్యోగులకు అందని ద్రాక్షలా మారింది. పరిశ్రమల శాఖ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా అమలయ్యే పీఎంఈజీపీ 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్నట్టుగా మారింది. ఉద్యోగం, ఉపాధి లేని నిరుద్యోగులకు స్వయం ఉపాధి పొందేందుకు మార్జిన్ మనీ అందించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాల్సిన కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. ప్రధాన మంత్రి పేరిట ఉన్న పథకం ఉట్టెక్కిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ రాయితీ కోసం ఆన్‌లైన్ పద్ధతిలో అనేక మంది దరఖాస్తు చేసుకున్నా ఆర్థిక సంవత్సరంలో ఐదు పది యూనిట్లకు మించి గ్రౌండింగ్ కాని పరిస్థితి ఉంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కొత్త స్వయం ఉపాధి వెంచర్లు, ప్రాజెక్టులు, సూక్ష్మ సంస్థల ఏర్పాటు ద్వారా దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గతంలో ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన, గ్రామీణ ఉపాధి కల్పన అనే రెండు పథకాలుండేవి. రెండు పథకాలను కలిపి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ)గా మార్చారు. నిరుద్యోగ యువతకు నిరంతర, స్థిరమైన ఉపాధిని అందించడం ద్వారా పట్టణ ప్రాంతాలకు గ్రామీణ యువత వలసలను నిరోధించడానికి ఇది ఉపయోగపడుతుందని భావించారు. చేతివృతుల వారికి వేతన సంపాదన సామర్థ్యం పెంచడం, గ్రామీణ, పట్టణాల్లో ఉపాధి వృద్ధి రేటు పెరుగుదలకు దోహదం పడుతుందని చెప్పారు. పీఎంఈజీపీ కింద తయారీ రంగం, వ్యాపార, సేవా రంగాల కోసం ఆర్థిక సహాయం పొందేందుకు వీలుంది. 18 సంవత్సరాలు పైబడిన ఎవరైనా ఏదైన ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఆదాయ పరిమితి లేదు. పీఎంఈజీపీ లక్ష్యం ఎంతో గొప్పగా ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయడంలో ... 15లో





ఆర్తులకు సేవలందించడం కన్నా మిన్న ఏదీ లేదు



సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్

- ఘనంగా వీడ్కోలు పలికిన అత్యున్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ : అవసరంలో వున్న వారికి సేవలందించడం కన్నా గొప్ప అనుభూతి మరేమీ వుండదని ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. ఈ నెల 10న పదవీ విరమణ చేయనున్న ఆయనకు శుక్రవారం చివరి పనిదినం కావడంతో అత్యున్నత న్యాయస్థానం ఘనంగా వీడ్కోలు పలికింది. తన వృత్తి జీవితం పట్ల తనకు పూర్తి సంతృప్తి వుందని ఆయన చెప్పారు. అంతేకాదు ఈ రకంగా దేశానికి సేవలందించే అవకాశం దక్కినందుకు కూడా సంతృప్తిగా వున్నానన్నారు. చంద్రచూడ్, ఆయన తర్వాత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా ... 6లో

'జల్, జంగల్, జమీన్'

దోపిడీకి బీజేపీ కుట్ర



- 'నోట్ల రద్దు' ఎనిమిదేండ్లైనా నగదు చలామణి : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

రాంచీ : గిరిజనుల నుంచి జల్, జంగల్, జమీన్ (నీరు, అడవి, భూమి)ను దోచుకునేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. జార్ఖండ్ ఎన్నికలను ఇండియా బ్లాక్, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల మధ్య సైద్ధాంతిక పోరుగా అభివర్ణించారు. శుక్రవారం సిమ్‌దేగా నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, అడవి, నీరు కాషాయపార్టీ, ఆర్ఎస్ఎస్, పెట్టుబడిదారులకు చెందినవని బీజేపీ భావిస్తోందన్నారు. అందుకే ప్రధాని మోడీ మిమ్మల్ని వనవాసీ అని పిలుస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను లాక్కోవాలని బీజేపీ చూస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు ఇండియా బ్లాక్ యత్నిస్తోందని అన్నారు. నోట్ల రద్దు చేసి ఎనిమిదేండ్లయినా ఇంకా నగదు చలామణి అవుతుందని వివరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కులగణన చేపడతామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని అన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత జార్ఖండ్‌లో రాహుల్ పర్యటన ఇది రెండోసారి.

రేఖపల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్



ముగ్గురు మావోయిస్టుల మృతి

- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ సరిహద్దు జిల్లాలో ఘటన

వివరాలు 15లో



మైనారిటీ హోదాను కాదనలేం

అలీగఢ్ ముస్లిం వర్సిటీపై సుప్రీం కీలక తీర్పు !

- రెగ్యులర్ బెంచ్ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి

వివరాలు 15లో

కులాంతర వివాహిత జంటపై దాడి అమానుషం : కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కులాంతర వివాహం చేసుకున్న జంటపై దాడి అమానుషమనీ, అందుకు బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కులాంతర వివాహం చేసుకున్న హరిప్రసాద్, రాజేశ్వరిలపై అమ్మాయి తల్లిదండ్రులు అత్యంత దుర్మార్గంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హరిప్రసాద్ కండ్లలో కారంకొట్టి రాజేశ్వరిని బలవంతంగా తీసుకెళ్లిన దుండగులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివాహం జరిగిన రోజే ఆ దంపతులు నల్గొండ డీఎస్పీని కలిసి రక్షణ కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఇరువురు తల్లి తండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినప్పటికి ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టారని పేర్కొన్నారు. ఇద్దరూ మేజర్లు అయినప్పటికీ అబ్బాయి దళితుడు కావడంతో ఈ అగ్రకుల దూరహంకార చర్యకు పాల్పడ్డారని తెలిపారు. దాడి చేసిన వ్యక్తులపై హత్య నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ కేసు, కిడ్నాప్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ జంటకు పోలీసులు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని కోరారు.

బీఫార్మసీలో 8,649 మందికి సీట్ల కేటాయింపు

- సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 11

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి బీ ఫార్మసీ, ఫార్మా-డీ, బయోటెక్నాలజీ, బయోమెడికల్ ఇంజినీరింగ్, ఫార్మాసూటికల్ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎప్‌సెట్ బైపీసీ అభ్యర్థులకు తుది విడత కౌన్సెలింగ్‌లో సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్‌సెట్‌లో 82,163 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారని వివరించారు. వారిలో 17,201 మంది ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారని తెలిపారు. 10,612 మంది వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11,060 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

తుది విడత కౌన్సెలింగ్‌లో 10,692 (96.7 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు. ఇంకా 368 (3.3 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. 127 కాలేజీల్లో 9,002 బీ ఫార్మసీ సీట్లుండగా, 8,649 (96.1 శాతం) మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. ఇంకా 353 (3.9 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు.

ఎనిమిది విశ్వవిద్యాలయ, ఒక ప్రభుత్వ, 51 ప్రయివేటు కాలేజీలు కలిపి 60 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని వివరించారు. సీట్లు పొందిన అభ్యర్థులకు సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు ఈనెల 11 వరకు ఉందని తెలిపారు. కాలేజీల్లో రిపోర్టు చేసే గడువు ఈనెల 12 వరకు ఉందని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం https://tgeapcetb.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

సర్వే ప్రశాంతంగా జరిగేలా సహకరించండి : బీసీ కమిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర కులాల సర్వే ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని బీసీ కమిషన్ కోరింది. ఈ మేరకు శుక్రవారం బీసీ కమిషన్ చైర్‌పర్సన్ నిరంజన్ ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ కమిషన్ వద్ద తగినంత యంత్రాంగం లేని కారణంగా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో సర్వే జరుగుతుందని తెలిపారు.

ఈ సర్వేతో ఆయా రంగాల్లో బీసీల వెనుకబాటుతనం తెలుస్తుందనీ, భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలు, సూచనలకు సర్వే సేకరించే సమాచారం కీలకంగా ఉండబోతుందని స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం నమోదు చేసే వారిపై చట్టబద్ధమైన చర్యలుంటాయని హెచ్చరించింది.

టెట్‌కు 775 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు రాష్ట్రవ్యాప్తంగా 775 మంది దరఖాస్తు చేశారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ రమేష్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్మెన్ ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ పేపర్-1కు 214, పేపర్-2కు 431, రెండింటికీ 130 కలిపి మొత్తం 775 మంది దరఖాస్తు చేశారని వివరించారు. టెట్ దరఖాస్తుల సమర్పణకు తుది గడువు ఈనెల 20 వరకు ఉన్న విషయం తెలిసిందే. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి 20వ తేదీ వరకు రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అయితే గతసారి కంటే టెట్ దరఖాస్తు ఫీజును ప్రభుత్వం తగ్గించింది. గతసారి ఒక పేపర్‌కు రూ.వెయ్యి, రెండు పేపర్లకు రూ.రెండు వేలు చెల్లించాలని నిర్ణయించింది. ఈసారి దాన్ని ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.వెయ్యి చెల్లించాలని కోరింది. ఇంకోవైపు ఈ ఏడాది మేలో టెట్ రాసిన అభ్యర్థులకు ఫీజు నుంచి ప్రభుత్వం మినహాయింపునిచ్చింది.

ఇంటింటికీ ఫ్రీ గ్యాస్ ఇవ్వాలి

కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఉపాధి హామీ చట్టం | **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్**

పార్టీ మంచిర్యాల జిల్లా 3వ మహాసభ ప్రారంభం



నవతెలంగాణ-మంచిర్యాల

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది కావస్తున్నా మహిళలకు ఉచిత బస్సు హామీ ఒక్కటి అమలు చేసి.. మిగతావి గాలికి వదిలేసిందని, ఇంటింటికీ ఉచిత గ్యాస్ ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా 3వ మహాసభ శుక్రవారం మందమర్రిలో ప్రారంభమైంది. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి.. సీతారాం ఏచూరీకి నివాళి అర్పించారు. అనంతరం ప్రతినిధుల సభలో భాస్కర్ మాట్లాడారు. మహిళలకు ఫ్రీ బస్‌తో సరిపెట్టడం కాదు.. ఇంటింటికీ ఫ్రీ గ్యాస్ చేరాలన్నారు. పేద వాడు మూడు పూటలా తిండి తినాలనే ఉద్దేశంతో కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందని గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ సమగ్ర సర్వే చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఇంటింటి సర్వే చేస్తోందని, ఈ సర్వేలతో ఎవరికి ఉపయోగం అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు పేద ప్రజలు, కార్మికుల, రైతులపై చిత్త శుద్ధి లేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ.. హైదరాబాద్‌లో 144 సెక్షన్ విధించి ఆంక్షలు అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద, గిరిజన, సామాన్య, కార్మిక, మహిళల హక్కులకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని చెప్పారు. పాలకవర్గాలు సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శిం చారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, తుమ్మితే ఊడిపోయే కొలువుల్లో యువత జీవనం సాగిస్తోందని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, పోషకాహార లోపంతో దేశంలో ఎంతో మంది పిల్లలు చనిపోతున్నా పట్టింపులేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సంక్షోభం దిశగా దేశం పయనిస్తోందన్నారు. గ్యాస్, పెట్రోల్ ధరల పెరుగుదల నిత్యావసర వస్తువులపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణి, రైల్వే, టెలికం, టోల్ గేట్లను ఆదానీ, అంబానీలకు కట్టబెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మత కల్లోలాలు సృష్టించి ప్రజల్లో విబేధాలు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంద న్నారు. ఇటీవల జైనూర్‌లో జరిగిన ఘటనను మతోన్మాదులు తమకు అనుకూలంగా సొమ్ము చేసుకునే ప్రయత్నం చేశారని తెలిపారు.

ఇలాంటి ప్రజల మధ్య చిచ్చుపెట్టే యత్నాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాడుతుందని చెప్పారు. కార్మిక, కర్షక, పేద ప్రజల సమస్యలపై పార్టీ ఉద్య మిస్తుందని, పోరాటాలతోనే సమస్యలు పరిష్కా రమవుతాయని స్పష్టం చేశారు. మహాసభల్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య జిల్లా కార్యదర్శి సంకె రవి, కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, సీనియర్ నాయకులు ఎస్‌వి.నరసింహారావు, సత్యనారాయణ, కమల కుమారి, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పాల్గొన్నారు.

ఎరువుల నిర్వహణలో కేంద్రం వైఫల్యం

ఎరువుల కొరత, సంక్షోభాన్ని పరిష్కరించాలి

పంటల సేకరణలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు కష్టాలు : ఏఐకేఎస్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎరువుల నిర్వహణలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఏఐకేఎస్ ఖండించింది. ఎరువుల కొరత, సంక్షోభాన్ని ఆపాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్ర వారం ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూ కృష్ణన్ ఓ ప్రకటన విడుదల చేశారు. రబీ పంటల విత్తనం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు దేశంలోని అనేక ప్రాంతాల్లో తగినంత డి-అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ), ఇతర ఎరువులు అందుబాటులో లేకపోవడంపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐకేఎస్ తన తీవ్ర నిరసనను వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమైన ఎరువులు -డీఏపీ అవసరమైనప్పుడు పొందడానికి రైతులు పరుగెత్తుతున్నారని తెలిపారు. డీఏపీ పంపిణీ శాంతి భద్రతల సమస్యగా మారి హర్యానాలోని చాలా చోట్ల పోలీస్ స్టేషన్‌ల నుంచి విక్రయిస్తున్నారంటే ఎరువులకు ఏ మేరకు సంక్షోభం ఏర్పడిందో ఊహించు కోవచ్చని తెలిపారు. చాలా చోట్ల మహిళలు, పిల్లలతో సహా రైతులు పెద్ద ఎత్తున క్యూలో నిలబడటం, గంటల తరువాత కూడా చాలా మంది ఖాళీ చేతులతో తిరిగి వెళ్తున్నారని పేర్కొన్నారు. రబీ సీజన్‌కు ప్రణాళిక చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, 2023లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 34.5 లక్షల టన్నులు దిగుమతి కాగా, ఈ ఏడాది అదే కాలంలో 19.7 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి అయ్యిందని తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి కూడా పడిపోయిందని, 2024 అక్టోబర్ 1న సిఫారసు చేసిన 27-30 లక్షల టన్నులకు గాను కేవలం 15-16 లక్షల టన్నులు స్టాక్‌లో ఉన్నాయని, ఇది అక్టోబరు మధ్య నుండి డిసెం బర్ మధ్యకాలంలో సుమారు 60 లక్షల టన్నుల డిమాండ్‌ను అంచనా వేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన డీఏపీ ఎంఆర్‌పి కంటే దాదాపు రూ.300-రూ.400 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని, అంటే 50 కిలోల బ్యాగ్‌కు రూ.1,350 అవుతోందని తెలిపారు.

పంటల సేకరణలో కేంద్రం నిర్లక్ష్యం

ముఖ్యంగా హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాలలో వరి, పెసలు ఇతర పంటల సేకరణలో కేంద్రం నిర్లక్ష్యాన్ని ఏఐకేఎస్ ఖండిస్తుందని వారు పేర్కొన్నారు. వరిని నిదానంగా ఎత్తివేయడం, ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా సేకరణ ప్రక్రియ నిర్వహణ లోపం వల్ల రైతులు కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పి) కంటే కూడా చాలా తక్కువ ధరలకు విక్రయించాల్సి వస్తోందని తెలిపారు. పెసలు క్వింటా రూ.8,682 ఎంఎస్పీ వద్ద కొనుగోలు చేయడం లేదని, రైతులు దానిని క్వింటాల్‌కు రూ.2000 నష్టానికి విక్రయించాల్సి వస్తోందని పేర్కొన్నారు. డీఏపీ, ఇతర ఎరువులు తగినంతగా సరఫరా చేయాలని, ఖరీఫ్ పంటలను సి2050 శాతం ఎంఎస్‌పికి కొనుగోలు చేయాలని ఏఐకేఎస్ డిమాండ్ చేస్తుందని, రైతులను వేధించకుండా ప్రభుత్వం నిర్వహణ బాధ్యత తీసుకోవాలని కోరుతోందని తెలిపారు.

ప్రపంచంలో ఏ శక్తీ ఆర్టికల్ 370ని పునరుద్ధరించలేదు

మహా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



ధులే : ప్రపంచంలో ఏ శక్తీ జమ్ముకాశ్మీర్‌కు ఆర్టికల్ 370ను పునరుద్ధరించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం తొలిసారిగా మోడీ రాష్ట్రంలో ప్రచారంలో పాల్గొన్నారు. ధులే జిల్లాలోని నాసిక్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌ను భారత రాజ్యాంగం నుంచి దూరంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ నేతృత్వం లోని ఇండియా వేదిక కోరుకుంటుందని విమర్శించారు. ప్రపంచంలో ఏ శక్తీ జమ్ముకాశ్మీర్‌కు ఆర్టికల్ 370ను పునరుద్ధరించలేదని అన్నారు. అలాగే ప్రజల మధ్య కులాల చిచ్చు పెట్టాలని కాంగ్రెస్ యత్నిస్తోందని, ప్రజలు ఐక్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాల 'పాకిస్థాన్ ఎజెండా'ను ప్రోత్సహించవద్దని, వేర్పాటువాదుల భాష మాట్లాడవద్దని ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. 'జమ్ముకాశ్మీర్‌లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని మాత్రమే అనుసరిస్తారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోసం ఆ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ఎలా జరిగిందో టీవీల ద్వారా అందరూ చూశారు. నిరసన తెలిపిన బిజెపి ఎమ్మెల్యేలను బయటకు విసిరివేశారు' అని మోడీ తెలిపారు. గతంలో కాంగ్రెస్ మత రాజకీయాలకు పాల్పడిందని, ఇప్పుడు కుల రాజకీయాలకు పాల్పడుతోందని మోడీ విమర్శించారు. కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్‌పీ)లతో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) చక్రాలు, బ్రేకులు లేని వాహనం అని, డ్రైవింగ్ సీటులో కూర్చోవడానికి అక్కడ గొడవ జరుగుతోందని మోడీ విమర్శించారు. 'కాంగ్రెస్ ఇప్పుడు అఖిల భారత కాంగ్రెస్ కాదు. ఇప్పుడు ఆ పార్టీ పరాన్నజీవి' అని మోడీ విమర్శించారు. 'మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్..తో సహా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఇతర పార్టీల మద్దతుతో మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే స్థితిలో ఉంది' అని మోడీ తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను పట్టించుకోవని మోడీ విమర్శించారు. వచ్చే ఐదేళ్లలో మహారాష్ట్ర అభివృద్ధిని కొత్త శిఖరాలకు తీసుకెళ్తామని మోడీ చెప్పారు. మహారాష్ట్రలో ఈ నెల 20న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మహాయుతి కూటమి పేరుతో బిజెపి, శివసేన (ఏక్‌నాథ్ షిండే), ఎన్‌సిపి (అజిత్ పవార్) పోటీ చేస్తున్నాయి.

మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ ఆడియో క్లిప్‌పై సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ : మణిపూర్ హింసాకాండలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ పాత్ర ఉందని చెబుతున్న ఆడియో రికార్డింగ్‌ను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. 2023లో ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగిన సమావేశానికి సంబంధించిన ఈ ఆడియో క్లిప్ ప్రస్తుతం విచారణ కమిషన్ వద్ద ఉంది. ఈ ఆడియోలో బీరేన్ సింగ్ మాటాలు రికార్డయి ఉన్నాయి. రెండు నిషేధించిన మెయితీ సంస్థలు భద్రతా సిబ్బంది యూనిఫాంతో సంచరించడాన్ని, వారు ప్రాణాంతక ఆయుధాలను ఉపయోగించడాన్ని ముఖ్యమంత్రి సమర్థిస్తున్నట్లుగా ఈ క్లిప్‌లో ఉంది. అలాగే ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఉరేగించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ క్లిప్ విషయాన్ని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్లారు. 'ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ హింసాకాండకు ఆజ్యం పోశారు. ఆయుధాలను దోచుకున్న వారిని రక్షించాడు' అని విన్నవించారు. ఈ ఆడియో క్లిప్‌ను పరిశీలిస్తామని, అలాగే ఈ క్లిప్ ప్రామాణికతను సూచించే ఆధారాలను కూడా సమర్పించాలని ధర్మాసనం ప్రశాంత్ భూషణ్‌ను ఆదేశించింది. సీజేఐ డివై చంద్రచూడ్, జస్టిస్ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహత ఈ ఆడియో క్లిప్‌పై తీవ్ర అభ్యంతరం తెలిపినప్పటికీ ఈ టేపులపై దర్యాప్తు చేయాలని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. 'మణిపూర్‌లో ఏం జరిగిందో మనందరకు తెలుసు. కాబట్టే ఈ ఆడియో క్లిప్‌ను కొట్టిపారేయలేం. దీనిని పరిశీలిస్తాం' అని సిజెఐ చంద్రచూడ్ ఈ సందర్భంగా తెలిపారు.

భారత్‌ను అగ్ర దేశాల జాబితాలోకి చేర్చాలి

• రష్యా నేత పుతిన్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : మరే ఇతర దేశం కన్నా భారతదేశ ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నందున భారత్‌ను ప్రపంచ అగ్ర దేశాల జాబితాలోకి చేర్చాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. శోచిలో వాల్డాయ్ డిస్కషన్ క్లబ్ ప్లీనరీ సమావేశంలో గురువారం పుతిన్ ప్రసంగించారు. భారత్‌లో అన్ని రంగాల్లో సంబంధాలను రష్యా అభివృద్ధి పరుచుకుంటోందని చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాల్లో కూడా గొప్ప విశ్వాసం నెలకొందన్నారు. దాదాపు 150కోట్ల జనాభా కలిగిన, ప్రపంచంలోకెల్లా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా, ప్రాచీన సంస్కృతి కలిగిన, మరింత అభివృద్ధికి అవకాశాలు కలిగిన దేశంగా భారత్‌ను అగ్ర రాజ్యాల జాబితాలోకి నిస్సందేహంగా చేర్చాలని ఆయన సూచించారు. భారత్‌ను గొప్ప దేశంగా అభివర్ణించారు. ఈనాడు నెలకొన్న వాస్తవికతల ఆధారంగానే తాము సంబంధాలు వృద్ధి చేసుకుంటున్నామని చెప్పారు.

ఏటికేడాది భారత్‌తో తమ సహకారం అనేక రెట్లుగా పెరుగుతూ వస్తోంద న్నారు. భద్రత, రక్షణ రంగాల్లో కూడా ఇరు దేశాల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రష్యా సైనిక సామాగ్రిని చాలా రకాలుగా భారత సాయుధ బలగాలు వినియోగిస్తున్నా యన్నారు. కేవలం భారతకు ఆయుధాలు విక్రయించడం లేదని, వారి కోసం సంయుక్తంగా డిజైన్ కూడా చేస్తున్నామని చెపారు. భారత్ భద్రతా ప్రయో జనాలకు అనువుగా సరిపోయేలా గాల్లో, నేలపై, నీటిలో ఉపయోగించేలా క్షిపణులను రూపొందించా మన్నారు. ఈ ప్రాజెక్టులతో పరస్పర విశ్వాసం, సహకారం బాగా పెరిగాయన్నారు.

వామపక్షాలే నిజమైన ప్రజల పక్షాలు

మోడీ చేతిలోనే విద్యా, ఉద్యోగ, కార్మిక సంక్షేమం తాళం చెవి

కాలుష్యం కోరల్లో జడ్చర్ల : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్న వామపక్షాలే నిజమైన ప్రజల పక్షాలు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. దేశంలో విద్య, ఉద్యోగ, కార్మిక సంక్షేమ రంగాలకు నిధులు కేటాయించే తాళం చెవి మోడీ చేతిలోనే ఉందని అన్నారు. సెజ్ పేరుతో కంపెనీలు జిల్లాకు రావడంతో మినీ ఇండియా లాంటి జడ్చర్ల కాలుష్యం కోరల్లో చిక్కుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి చేస్తే మద్దతు ఇస్తాం.. చెడు చేస్తే ఉద్యమిస్తామని చెప్పారు. సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా 20వ మహాసభ శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ బవన్ సమీపంలో ప్రారంభమైంది. ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో జూలకంటి ప్రసంగించారు. ఈ దేశ ప్రజల భవిష్యత్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న పథకాలపై ఆధారపడి ఉందన్నారు. వారు మంచి చేస్తే. పేదలు అభివృద్ధిలోకి వస్తారని చెడు చేస్తే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. బరితెగించి ధరలు పెంచిన ప్రధాని మోడీ నిజమైన ప్రజాద్రోహి అన్నారు. ఎన్ని కలకు ముందు రైతులను ఆదుకుంటామని చెప్పి.. ఆ తర్వాత నల్ల చట్టాలను తెచ్చి సాగు భూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పనిదినాల నుంచి 12 గంటలకు పెంచారన్నారు. మత విద్వేషాలను రెచ్చ గొట్టడం, 70 ఏండ్ల పబ్లిక్ సెక్టార్‌ను ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిన ప్రజావ్యతిరేకి మోడీ అని విమర్శించారు. పాలకులకు ఓట్లేసి దరిద్రం అనభవించాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. పాలకులు పెద్దల కోసం పనిచేస్తూ.. ప్రజలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఉన్న దేశాల్లో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. ప్రజల కోసం పోరాటాలు చేసేది కేవలం ఎర్రజెండాలేనని తెలిపారు.

తెలంగాణలో సీఎం రేవంత్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ సంపూర్ణంగా అమలు చేయడం లేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500, గ్యాస్, రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కావడం లేదన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యం కావల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సభకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రాములు అధ్యక్షత వహించగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, టి.సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు విజయలక్ష్మి, వెంకట్‌రాములు, నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కిల్లె గోపాల్ కురుమూర్తి, చంద్రకాంత్, పద్మ, సీనియర్ నాయకులు రాంరెడ్డి, సత్తయ్య, దీప్లానాయక్, జగన్ పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని మార్చే మోడీ కుట్రలను తిప్పికొట్టండి

అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలి : కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ-ఖమ్మం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' పేరుతో ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తున్నదని, దాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రజలందరి పైనా ఉందని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు. భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, దాని రక్షణకు యువతరం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మంలోని ఎన్ఎస్‌పీ క్యాంప్‌లోని ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. ప్రాచీన మనువాద సంస్కృతి, సైద్ధాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి, అంబేద్కర్ ఆలోచనలను తుది ముట్టించడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక శక్తులు సమైక్యం కావాలన్నారు. కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు, న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం వల్ల దేశ ప్రజలందరూ మత చాందస, మూఢవిశ్వాసాల మాటున ఉన్నారని చెప్పారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. మతాన్ని, దేవున్ని రాజకీయాలతో మిళితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బీజేపీ లాంటి మతోన్మాద పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని, తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. దేశ సమైక్యత, సమగ్రత, లౌకిక విలువల కోసం నేటితరం యువత కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యసభ స్థానాల్లో రిజర్వేషన్లతో పాటు ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. ఎస్సీల్లో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్పి కొట్టారు. అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ ఔన్నత్యాన్ని పెంపొందించాలన్నారు. జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. ఎస్సీలకు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. దళితులకు చెందిన అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, కొమ్ము శ్రీను, నకరికంటి చిరంజీవి పాల్గొన్నారు.

బైడెన్‌కు ఎదురు దెబ్బ

ఇమ్మిగ్రేషన్ విధానాన్ని కొట్టివేసిన ఫెడరల్ జడ్జి



వాషింగ్టన్ : మరికొద్ది రోజుల్లో పదవి నుండి వైదొలగనున్న అధ్యక్షుడు జో బైడెన్‌కు ఎదురు దెబ్బ తగిలింది. సరైన పత్రాలు లేకుండా అమెరికన్లను వివాహం చేసుకున్న భాగ స్వాములకు చట్టపరమైన హోదా కల్పించే లక్ష్యంతో తీసుకువచ్చిన 'కీపింగ్ ఫ్యామిలీస్ టుగెదర్' విధానాన్ని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు గురువారం కొట్టివేశారు. ఈ పథకం వల్ల లబ్దిపొందడానికి అర్హులైన దాదాపు ఐదు లక్షలమందికి కూడా ఇది పెద్ద ఎదురుదెబ్బే. అక్రమ వలసలపై అణచివేత చర్యలు తీసుకుంటామని, పెద్ద ఎత్తున వారిని తరలించేందుకు చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చిన ట్రంప్ విజయం సాధించిన రోజుల వ్యవధిలోనే ఈ రూలింగ్ వెలువడింది. అమెరికా పౌరులను వివాహమాడిన, ఎలాంటి పత్రాలు లేని ఇమ్మిగ్రెంట్లకు శాశ్వతంగా నివాస హోదా కల్పించడానికి ఈ విధానం ఉద్దేశించబడింది. ట్రంప్ హయాంలో టెక్సాస్ తూర్పు జిల్లా జడ్జిగా నామినేట్ అయిన జె కేంప్‌బెల్ బార్కర్ ఈ రూలింగ్ ఇచ్చారు. ఈ విధానానికి ఫెడరల్ సంస్థలకు చట్టబద్ధమైన అధికారం కొరవడిందని ఆయన వ్యాఖ్యానించారు. టెక్సాస్‌తో సహా రిపబ్లికన్ల నేతృత్వంలోని రాష్ట్రాల సంకీర్ణం ఈ విధానాన్ని నిషేధించాలంటూ కేసు వేసింది. దీనివల్ల ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి రంగాలతో సహా పలు ప్రభుత్వ సర్వీసులకు లక్షలాది డాలర్లు ఖర్చవుతుందని పేర్కొంది.

వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సూసీ వైల్స్ నియామకం



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ గురువారం తన మొదటి నియామకం చేపట్టారు. గత మూడేళ్లుగా తనకు ముఖ్యమైన సలహాదారుగా ఉన్న సూసీ వైల్స్‌ను వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు. దీంతో అమెరికా చరిత్రలో వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా విధులు నిర్వహించిన మొదటి మహిళ సూసీ వైల్స్ కానున్నారు. చీఫ్ ఆఫ్ స్టాఫ్ అనేది వైట్‌హౌస్ పోస్ట్‌లలో చాలా ముఖ్యమైనది. అధ్యక్షుడికి కీలక సమాచారం అందించడంతో పాటు పరిపాలనలో కూడా భాగస్వామ్యులవుతారు.

"సూసీ తెలివైన, వినూత్న ఆలోచనలు కలిగిన వ్యక్తిగా పేరుపొందారు.

అమెరికాను మళ్లీ గొప్పగా మార్చేందుకు సూసీ అవిశ్రాంతంగా కషి చేస్తూనే ఉంటారు. అమెరికా చరిత్రలో మొట్టమొదటి మహిళా చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సూసీని నియమించడం గొప్ప గౌరవం. దేశం గర్వపడేలా ఆమె పని చేస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు" అని ట్రంప్ ఒక ప్రకటనలో తెలిపారు. 2016, 2020 ఎన్నికల్లో ట్రంప్ ప్రచార బాధ్యతలను ఆమె విజయవంతంగా నిర్వర్తించారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ మళ్ళీ విజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించారు. నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న, ఫ్లోరిడాకు చెందిన రాజకీయ నేత సూసీ వైల్స్ ఎక్కువగా తెర వెనుకే వుండేందుకే ఇష్టపడతారు. ట్రంప్ తాను గెలిచిన అనంతరం వేదికపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినప్పటికీ. ఆమె సున్నితంగా తిరస్కరించారు.

ట్రంప్‌ను అభినందించిన పుతిన్



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్‌ను గురువారం రష్యా అధక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభినందించారు. రష్యాతో సంబం ధాలు పునరుద్ధరిం చుకోవాలని, ఉక్రెయిన్ సంక్షోభానికి స్వస్తి పలకాలని భావిస్తున్నామంటూ ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ దృష్టి సారించాల్సివ ఉందని అన్నారు. ట్రంప్‌తో చర్చలకు సిద్ధమేనని అన్నారు.

నల్ల జాతీయులంతా బానిసలే

పలు రాష్ట్రాల్లో జాత్యాహంకార' బెదిరింపులు

అమెరికా వ్యాప్తంగా నల్ల జాతీయులకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయి. కాలిఫోర్నియా, పెన్సిల్వేనియా, న్యూజెర్సీ, మిచిగాన్, నార్త్ కరోలినా, వర్జీనియా, అలబామాలతో సహా పలు రాష్ట్రాల్లో ఈ తరహా సందేశాలు ఎక్కువగా వస్తున్నట్లు గుర్తించారు. వీటిపై విచారణ చేపడుతున్నట్లు అమెరికా అధికారులు పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరమే బెదిరింపు సందేశాలు వచ్చాయని, అవి ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉన్నట్లు గుర్తించామని స్థానిక వార్తా నివేదికలు, సోషల్ మీడియా పోస్ట్‌లు పేర్కొన్నాయి. నల్లజాతీయులంతా బానిసలే అనే ఈ సందేశాలు ట్రంప్ మద్దతుదారు హ్యాష్‌ట్యాగ్‌తో వచ్చినట్లు తెలిపారు. తన 15 ఏళ్ల మేనకోడలికి ఈ తరహా సందేశం వచ్చిందని మిచిగాన్‌లోని గ్రాండ్ రాపిడ్స్‌కి చెందిన మహిళ పేర్కొన్నారు. కొన్ని రోజుల తర్వాత ఈ తరహా బెదిరింపులు వస్తాయని ముందుగానే వూహించామని, కానీ ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుండే వస్తున్నాయని, పరిస్థితి భయానకంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ బెదిరింపులు భయంకరమైనవి, ఆమోదయోగ్యం కానివి, సహించరానివి అని మేరీల్యాండ్ అటార్నీ జనరల్ ఆంథోనీ బ్రౌన్ వ్యాఖ్యానించారు.

నవతెలంగాణ

శాస్త్రం, కళలు మొత్తం ప్రపంచానికి చెందుతాయి.
వాటికి జాతుల పరిధులు ఉండవు - గోథే

శనివారం 09 నవంబరు 2024
www.navatelangana.com

సంపాదకీయం

ఏవి మన ప్రాధాన్యతలు

అవసరం.. అనివార్యత... ఈ రెండు అంశాలు మనిషిని బాగా ప్రభావితం చేస్తాయి. ఇవే వ్యవస్థలను సైతం శాసిస్తాయి. ప్రభుత్వాలు, పాలకులు కూడా ఈ సూత్రానికి భిన్నంగా వ్యవహరించలేరు. కానీ ఆ క్రమంలో వారి దృష్టి ఏయే వర్గాల వైపు ఉంది? దాని వల్ల ఎవరికి మేలు కలుగుతుందనేది ఇక్కడ కీలకం. నీళ్లు, నిధులు, నియామకాలనే ట్యాగ్‌లైన్లతో కొనసాగిన తెలంగాణ ఉద్యమం తర్వాత గులాబీ దళపతి కేసీఆరే పదేండ్లపాటు రాష్ట్ర ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన సంగతి మనకు విదితమే. ఆ కాలంలో కేజీ టూ పీజీ ఉచిత విద్య, దళితుడికి సీఎం పదవి, దళితులకు మూడెకరాల భూమి, యువతకు ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి తదితర అనేకానేక ప్రజోపయోగ హామీలన్నీ అటకెక్కగా...

> ఉమ్మడి రాష్ట్రంలోని పాత సచివాలయానికి ఇంకో యాభై ఏండ్లు ఢోకా లేదంటూ ఇంజనీర్లు చెప్పినా వినకుండా బీఆర్ఎస్ సర్కార్ దాన్ని కూల్చి కొత్త సెక్రటేరియట్‌ను కట్టింది, అదీ ప్రజలు అతలాకుతలమైన కరోనా కాలంలో. అధికారిక లెక్కల ప్రకారం దాన్ని కూల్చటానికి, తిరిగి కట్టడానికి సాలీనా రూ.5 వేల కోట్లు ఖర్చయింది. ఇప్పుడు ఆ సచివాల యానికి వాస్తు బాలేదంటూ ప్రధాన ద్వారాన్ని తీసేసి, మరోచోట ఇంకో ద్వారాన్ని నిర్మించబోతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనికి రూ.4 కోట్ల ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధమయ్యాయంటే మన పాలకుల ప్రాధాన్యతలు ఎలా ఉన్నాయి? వారి అడుగులు ఎటు పడుతున్నాయో తేలిగ్గానే తెలుసుకోవచ్చు.

నూతన సచివాలయ నిర్మాణం, కాళేశ్వరం ప్రాజెక్టు, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై అమరవీరుల స్థూపం, నగరంలో అనేక ఫ్లై ఓవర్లు, స్టీల్ బ్రిడ్జీల నిర్మాణాలు చకచకా జరిగిపోయాయి. అంతకుముందే సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రగతి భవన్‌ను నిర్మించారు. ఇవన్నీ వాగ్దాన భంగాలు, నిర్మిత హంగులు.



కానీ ఈ రాష్ట్రంలోని ఏ ఒక్క కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వకపోగా, వారితో మాకు ఎలాంటి సంబంధమే లేదని బీఆర్ఎస్ బాస్ కొట్టిపారేశారు. అప్పట్లో పంట నష్టపరిహారం ఊసే లేకుండా పోయింది. పదేండ్ల ఆ పార్టీ ఏలుబడిలో గురుకులాల సంఖ్యను 300 నుంచి రెండు వేలకు పెంచినా, వాటిలో 500కు మించి సొంత భవనాల్లేక పోవటం అప్పటి సర్కారు చిత్తశుద్ధికి నిదర్శనం. ఉమ్మడి రాష్ట్రంలో పెరిగిన వేతనాలే తప్ప తెలంగాణ వచ్చాక అసంఘటితరంగ కార్మికులకు ఒక్కసారంటే ఒక్కసారి కూడా కనీస వేతన జీవోలను సవరించని ఘనత కేసీఆర్ సర్కారుదే. ఇక్కడే అసలు గమ్మత్తు దాగుంది. 2014 నుంచి 2018 దాకా మనది ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్ర మంటూ ప్రకటించిన 'కారు'సారు, ఆ తర్వాత ఒక్కసారిగా కరోనాతో రూ.రెండు లక్షల కోట్ల మేర ఖజానాకు నష్టం వాటిల్లింది, అందువల్ల దుబారాను తగ్గించండంటూ అధికారులకు హితోపదేశం చేయటం కడు విచిత్రం. అదే సమయంలో పైన చెప్పిన నిర్మాణాలన్నింటినీ చేపట్టడం గమనార్హం.

పదేండ్ల బీఆర్ఎస్ ఏలుబడితో తమ ఆశలు, ఆకాంక్షలు నెరవేరటం లేదనే అభిప్రాయానికొచ్చిన తెలంగాణ ప్రజానీకం గతేడాది 'ఆరు గ్యారెంటీల'తో ముందుకొచ్చిన కాంగ్రెస్‌కు పట్టంగట్టారు. అప్పటి పీసీసీ చీఫ్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ ఆ పదవిని చేపట్టి వచ్చే డిసెంబరు ఏడు నాటికి సరిగ్గా ఏడాది పూర్తవుతుంది. అయితే ఆ ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవటం హస్తం పార్టీ పాలన తీరుకు అద్దం పడుతోంది. మాజీ సీఎం కేసీఆర్ ఆర్భాటానికి పోయి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే, ప్రస్తుత సీఎం రేవంత్ రూ. లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టబోతున్నారనే వార్తలు ఆశ్చర్యకరమే. అక్కడా, ఇక్కడా 'కమీషన్ల కహానీ'లే వినబడుతుండటం గమనార్హం.

తెలంగాణ తొలి సీఎం కొత్త సచివాలయాన్ని కడితే, తానేం తక్కువ కాదంటూ నేటి ముఖ్యమంత్రి నూతన శాసనమండలిని నిజాం నిర్మాణ శైలిలో నిర్మిస్తానంటూ గొప్పలకు పోవటం విడ్డూరం. ఉమ్మడి రాష్ట్రంలోని పాత సచివాలయానికి ఇంకో యాభై ఏండ్ల ఢోకా లేదంటూ ఇంజనీర్లు చెప్పినా వినకుండా బీఆర్ఎస్ సర్కార్ దాన్ని కూల్చి కొత్త సెక్రటేరియట్‌ను కట్టింది, అదీ ప్రజలు అతలాకుతలమైన కరోనా కాలంలో. అధికారిక లెక్కల ప్రకారం దాన్ని కూల్చటానికి, తిరిగి కట్టడానికి సాలీనా రూ.5 వేల కోట్లు ఖర్చయింది. ఇప్పుడు ఆ సచివాలయానికి వాస్తు బాలేదంటూ ప్రధాన ద్వారాన్ని తీసేసి, మరోచోట ఇంకో ద్వారాన్ని నిర్మించబోతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనికి రూ.4 కోట్ల ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధమయ్యాయంటే మన పాలకుల ప్రాధాన్యతలు ఎలా ఉన్నాయి? వారి అడుగులు ఎటు పడుతున్నాయో తేలిగ్గానే తెలుసుకోవచ్చు.

ఇక్కడ మన ప్రశ్న ఏంటంటే... రాష్ట్రంలోని ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు, ఇతర అణగారిన వర్గాలు, పేదలకు అవసరమైన పథకాలకు డబ్బుల్లేవని చెబుతున్న పాలకులకు... 'పెద్ద పెద్ద నిర్మాణాలకు' పైసలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? అందులోని మర్మమేంటి? అంటే ప్రపంచ బ్యాంకు, జికా లాంటి సంస్థలు... ఇలాంటి అనుత్పాదక రంగాలకే డబ్బులిస్తాయి తప్ప ప్రజల ఆర్థిక స్వావలంబన, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఒక్క నయాపైసా ఇవ్వవు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వాధినేతలు కూడా ఆయా సంస్థలు చెప్పే నియమ నిబంధనలు, షరతులకు తానా అంటే తందానా అంటున్నారు తప్పితే... ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులపై అసెంబ్లీ సాక్షిగా శ్వేతపత్రాలు విడుదల చేసి, వాటి కిస్తీలు, వడ్డీల కోసం నెలకు రూ.ఆరు వేల కోట్లు చెల్లిస్తున్నామంటూ లబోదిబోమంటున్న రేవంత్ సర్కారుకు ఈ వైఖరి అస్సలు మంచిది కాదు. ప్రజాపాలన అని చెప్పుకునే సర్కార్ ప్రజల చుట్టూనే ఆలోచించడమే ఉచితం.

తమ కోసం తాము మాట్లాడే హక్కు ముస్లింలకు ఉందా?


ప్రొ.అపూర్వానంద్


పౌర హక్కుల కోసం పనిచేస్తున్న ఒక సంఘం ఏర్పాటు చేసిన ఒక సమావేశానికి నేను హాజరయ్యాను. సమావేశానికి హాజరైన వారిలో ఎక్కువగా ముస్లింలే ఉన్నారన్న విషయాన్ని మొదట మాట్లాడిన వక్త నిర్వాహకుల దృష్టికి తెచ్చాడు. ఇలాంటి సమావేశంలో హిందు వుల్ని కూడా చేర్చేందుకు నిర్వాహకులు ప్రయత్నించాలి, లేకుంటే ఆ పోరాటం ముస్లింలు చేస్తున్న ముస్లింల పోరాటం మాత్రమే అవుతుందని, ఇది, సంకుచితంగా కనపడేలా చేస్తుందని అన్నాడు. ఆయన చెప్పిన మాట ప్రకారం, అది సంపూర్ణమైన లేదా మొత్తం సమాజానికి ప్రాతినిధ్యం వహించే సమావేశం కాకుండా కేవలం సమాజంలోని ముస్లింలకు చెందింది గానే ఉంటుంది. తర్వాత ఆయన, కేవలం ముస్లింల హక్కులు మాత్రమే ఉల్లంఘనకు గురికావడం లేదనీ, అనేక ప్రాంతాలకు చెందిన దళితులు, హిందువుల హక్కులు కూడా ఉల్లంఘనకు గురవుతున్నాయనీ, దానిపై కూడా దృష్టిని కేంద్రీకరించాలని అన్నాడు. ఆయన మాట్లాడిన విషయం గురించే ఆలోచించాను.

మొదటిది, సమావేశానికి హాజరైన వారు ముస్లింలే ఎక్కువగా ఉంటే ఆ సమావేశం ఎందుకు అసంపూర్ణమవుతుంది? 99 శాతం మంది హిందువులు హాజరైన ఏ సమావేశం గురించి కూడా మనం ఇలానే మాట్లాడగలమా? అలాంటి సమావేశంలో, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు ఎందుకు లేరని మనం అడగం. కానీ 99 శాతం ముస్లింలు ఉండే సమావేశంలో హిందువులు హాజరు కాలేదనే విషయం ప్రము ఖంగా కన్పిస్తుంది. ఒకవేళ ఆ సమావేశంలో ముస్లింలు ఏదైనా నిర్ణయం తీసుకుంటే, అప్పుడు హిందువులు ఆ నిర్ణయంలో భాగస్వాములు కాలేదు కాబట్టి దాన్ని అసంపూర్ణమైన నిర్ణయం గానే పరిగణిస్తారా? నేను ఒక విషయం ఒప్పుకోవాలి. కొన్ని సంవత్సరాల క్రితం ఒక ప్రసంగం చేయాలని కోరుతూ నన్ను పాట్నాకు ఆహ్వానించారు. నేను మీటింగ్ హాలుకు చేరుకునే సమయానికి, అక్కడ హాజరైన వారిలో 99 శాతం మంది ముస్లింలే అని తెలిసింది. అదే ప్రాంతంలో ఇంతకు ముందు నిర్వహించిన డజన్ల కొద్ది అలాంటి సమావేశాల్లో 99 శాతం మంది హిందువులే కాబట్టి హాజరు చాలా కొత్తగా ఉందని నేనెప్పుడూ అనుకోని విషయం గురించి ఆలోచించాను.

ఈ ఆలోచనా విధానం ఖచ్చితంగా మతవాదులుగా ముద్రాపడిన వారిది కాదు కాబట్టి నేను ఈ విషయాన్ని చెప్తున్నాను. తమను తాము తార్కిక, లౌకికవాదులని చెప్పుకునే వారిలో కూడా మతతత్వం సూక్ష్మంగా ఉంటుందని అస్గర్ అలీ ఇంజనీర్‌ను ఉదహరించాడు. ఒకరి మతం ఉనికిని 'సాధారణమైనదిగా' అంగీకరిస్తూ, మరొకరిది అలా కాకుండా ఉండడం అంటేనే మనలో మతపరమైన చీడ ఉందా ఏమిటనే విషయాన్ని తెలియజేస్తుంది.

> అసలు నేటి భారతదేశంలో అన్ని రంగాల్లో హక్కులు హరించబడుతున్నది ఏ మతంలో అని అడగాల్సిన అవసరం ఉందా? ఎవరి ఇండ్లు, ఎవరి దుకాణాలు నేలమట్టమవుతున్నాయి? ఎవరి ప్రార్థనా స్థలాలపై దాడులు జరుగుతున్నాయి? ఎవరు అరెస్ట్ అవుతున్నారు? ఎవరికి వ్యతిరేకంగా చట్టం తరువాత చట్టాన్ని ప్రయోగిస్తున్నారు? ఎవరికి వ్యతిరేకంగా ఈ దేశంలోని ప్రధాన మీడియా సంస్థలు నిరంతరం ద్వేషపూరిత ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయి? ఏ జాతి సంహారం కోసం బహిరంగంగా నినాదాలిస్తున్నారు? ప్రతీ రోజు వినాశన ముప్పును ఎదుర్కొంటున్న మతం ఏది? ఏ మతం నిరంతర ద్వేషపూరిత ప్రచారాలకు గురవుతుంది? అన్ని ప్రాంతాల్లో ఒక క్రమ పద్ధతిలో దాడులకు గురవుతున్నది ముస్లిం సమాజం మాత్రమే అనేది నిజాయితీతో కూడిన సమాధానం.

సమావేశంలో పౌర, మానవ హక్కులపై చర్చ నడిచింది. అసలు నేటి భారతదేశంలో అన్ని రంగాల్లో హక్కులు హరించబడుతున్నది ఏ మతంలో అని అడగాల్సిన అవసరం ఉందా? ఎవరి ఇండ్లు, ఎవరి దుకాణాలు నేలమట్టమవుతున్నాయి? ఎవరి ప్రార్థనా స్థలాలపై దాడులు జరుగుతున్నాయి? ఎవరు అరెస్ట్ అవుతున్నారు? ఎవరికి వ్యతిరేకంగా చట్టం తరువాత చట్టాన్ని ప్రయోగిస్తున్నారు? ఎవరికి వ్యతిరేకంగా ఈ దేశంలోని ప్రధాన మీడియా సంస్థలు నిరంతరం ద్వేషపూరిత ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయి? ఏ జాతి సంహారం కోసం బహిరంగంగా నినాదాలిస్తున్నారు? ప్రతీ రోజు వినాశన ముప్పును ఎదుర్కొంటున్న మతం ఏది? ఏ మతం నిరంతర ద్వేషపూరిత ప్రచారాలకు గురవుతుంది? అన్ని ప్రాంతాల్లో ఒక క్రమ పద్ధతిలో దాడులకు గురవుతున్నది ముస్లిం సమాజం మాత్రమే అనేది నిజాయితీతో కూడిన సమాధానం.



నేడు భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం, అనేక రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ముస్లిం వ్యతిరేక, క్రైస్తవ వ్యతిరేక భావజాలాన్ని విశ్వ సించి, ప్రకటించే భారతీయ జనతాపార్టీ చేతుల్లో ఉందనడంలో ఏమైనా సందేహం ఉందా? ఈ పార్టీకి చెందిన ఇతర నాయకులతో పాటు ప్రధానమంత్రి కూడా తన బహిరంగ సభల్లో ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టే విషయాన్ని గడిచిన పదేళ్ళుగా మనం చూడడం లేదా? ఇండ్లు ధ్వంసం చేసినప్పుడు, హత్యలకు, ద్వేషానికి గురైనపుడు, బాధితులు ఖచ్చితంగా ప్రతిస్పందిస్తారు. వారు కోర్టుకు వెళ్లి, న్యాయవాదులను నియమించుకొని, అరెస్టయిన వారి సంబంధీకుల బెయిల్ కోసం డబ్బు ఖర్చు చేస్తారు. ఇతరులు వారికి అండగా నిలబడాలి. కానీ ఇతరులు వారి బాధ్యతను నెరవేర్చేంత వరకు, బాధితులు అప్పటిదాకా ఎదురు చూడాలా?

కొత్త పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలు నిరసన తెలిపేందుకు ఏకమైనప్పుడు కూడా ఈ ప్రశ్న తలెత్తింది. పౌరసత్వ చట్టంలో సవరణ, జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్ఆర్సీ) ప్రకటనలు ముస్లింలలో భయాందోళనలు సృష్టించాయి. ఈ చట్టం భారతదేశ లౌకిక సూత్రానికి వ్యతిరేకం. ఈ కారణంగా ముస్లిమేతరులు కూడా దీనిని వ్యతిరేకించాల్సి వచ్చింది. అయితే ఈ చట్టం ముస్లింలలో భయం, ఆందోళనలు సృష్టించలేదనేది కూడా వాస్తవం. అందుకు కారణం లేకపోలేదు. ఈ చట్టాన్ని ఆమోదించి, అమలు చేసిన వారు ఎప్పటికీ తమ ముస్లిం వ్యతిరేకతను దాచుకోరు. జాతీయ పౌరసత్వ రిజిస్టర్ ప్రచురణ తరువాత అస్సాంలో ముస్లింల కంటే ఎక్కువగా హిందు వులే రిజిస్టర్ నుండి మినహాయించబడినట్టు కనుగొన్న విషయం కూడా వాస్తవమే. కానీ ప్రభుత్వం, నాయకులు మాత్రం తమకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్‌లో స్థానం లభిస్తుంది అనీ, ఆ జాబితాలో చేర్చిన వారిని బయటకు పంపిస్తారని అన్నారు. సందేశం మాత్రం చాలా స్పష్టంగా ఉంది. మరి ఎన్ఆర్సీ, పౌరసత్వ సవరణ చట్టాల సైద్ధాంతిక అర్థం, సంకేతాలు ఏమిటి?

భయపడిన వారంతా వీధుల్లోకి వచ్చారు. వారిలో చాలామంది ముస్లింలే. కొన్ని ప్రాంతాల్లో ముస్లిమేతరులు కూడా వారితో చేరారు. అయితే మనందరికీ తెలిసిన విధంగా, ఈ చట్టం ద్వారా భారతదేశంలో వారి ఉనికి, వారి స్థానం విషయంలో హిందువులు ఎలాంటి ముప్పును ఎదుర్కొనలేదు కాబట్టి ఆ నిరసనల్లో కలిసేందుకు హిందువులు ఎలాంటి ఆసక్తి చూపలేదు. షాహీన్ బాగ్ నిరసనల్లో ఎక్కువగా ముస్లిం మహిళలే భాగస్వాములయ్యారు. నేను పూణేలో అలాంటి ఒక నిరసన నుండి తిరిగొచ్చే క్రమంలో, అలాంటి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎప్పుడైనా ఆలోచించావా అని నేను ప్రయాణిస్తున్న కారు డ్రైవర్‌ను అడిగితే, అది 'వారి సమస్య' అని సమాధానం ఇచ్చాడు. నిరసనల్లో కూర్చున్న ప్రజల ఆందోళనను అతడు అర్థం చేసుకోలేక పోయాడు. సముచితం కాకపోయినా, ఇదొక సహజ ప్రతిస్పందన. కానీ ఈ సంఘటన నుండి మనం ఎలాంటి నిర్ధారణకు వచ్చాం? కారు డ్రైవర్ లాంటి వారు, వారితో కలిసేంత వరకు ముస్లింలు నిరసనలు చేపట్టాల్సిందేనా?

ఎస్సీ, ఎస్టీ (దారుణ కృత్యాల నిరోధక) చట్టం నిర్వీర్యమైనప్పుడు దళితులు నిరసిస్తూ వీధుల్లోకి వచ్చారు. ఆ నిరసన కార్యక్రమాల్లో దళితేతరులు లేరు. కానీ వారి నిరసన చర్యలు తప్పు అని ఏ ఒక్కరూ అనలేదు. ఎందుకు దళితులు మాత్రమే నిరసిస్తున్నారని అడగలేదు. అన్యాయం జరిగిందని వారు భావించారు కాబట్టి వారే వీధుల్లోకి వచ్చారు. 'బ్లాక్ లైవ్జ్ మ్యాటర్' ఉద్యమం వలె. దానిలో నల్ల జాతీయులు ఉన్నారు, వారే నాయకత్వం వహించారు.అక్కడ నల్ల జాతీయులే ఎందుకు ఉన్నారు, వారే ఎందుకు నాయకత్వం వహిస్తున్నారని ఎవరూ అడగలేదు. ఇతర జాతీయులు కూడా దానిలో చేరారు. ఉద్యమం యొక్క నలుపు ప్రముఖమైనది, సమస్య కాదు.

> దళితులకు, మహిళలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ముస్లింలు అంతే తీవ్రంగా మాట్లాడినప్పుడు, అప్పుడే వారి సొంత నిరసన కూడా చట్టబద్ధమైనదని చెప్పడం కూడా సరైనది కాదు. రైతులు ప్రతీసారి కార్మికుల హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తారా? కార్మికులు రైతుల కోసం నిరసన వ్యక్తం చేస్తారా? అప్పుడు తమ కోసం నిరసన వ్యక్తం చేసే హక్కును తాము కోల్పోవాలా? ప్రజా స్వామ్యంలో మనం ఇతరుల బాధను అర్థం చేసుకోవాలని ఆశిస్తారు. అది పౌరసభ్యత. కానీ ఒకవేళ నీకే అన్యాయం జరుగుతుంటే, నీకు అండగా నిలిచే వారి కోసం ఎదురుచూస్తూ, నీవు మౌనంగా ఉన్నావు, అంటే అప్పుడు నీవు నీపౌర కర్తవ్యాన్ని త్యజిస్తున్నావు. ఒకవేళ ముస్లింలు వారి కోసం మాట్లాడుతూ ఉంటే, అప్పుడు వారు సమాజంలో ఈ పౌర సభ్యతను చైతన్యవంతంగా నిర్వర్తిస్తున్నారు. వారితో చేరడం ద్వారా మనం మన పౌరసత్వాన్ని రుజువు చేసుకుందాం.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి జరిగినప్పుడు, వారు వీధుల్లోకి వచ్చి నిరసించారు. అది తప్పా? ముస్లింలు కూడా పెద్ద సంఖ్యలో వారితో చేరడం అనేది వేరే విషయం. పౌరసత్వ సవరణ చట్టం ఉద్య మం గురించి ఇలా చెప్పలేం. హిందువులు, ముస్లింల భయాన్ని గుర్తిం చడంలో వైఫల్యం చెందారు. ఈ వాస్తవం ముస్లింలకు వ్యతిరేకంగా ఉండాలా? భారతదేశంలో ముస్లింలకు వ్యతిరేకంగా జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా కోర్టుల్లో, ఇతర ప్రాంతాల్లో పోరాడుతున్నది ముస్లిమేతరులే అనేది నిజం. లాయర్లు, మానవ హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులు, మేధావులు, విద్యార్థులు లాంటి వారు ఈ సమూహాల్లో ముస్లిమేతరులని మనకు తెలుసు. ముస్లింలు ఒంట రిగా ఉంటే, వారికి వ్యతిరేకంగా జరిగే అన్యాయానికి వ్యతిరేకంగా, లేదా వారి హక్కుల కోసం వారు మాట్లాడకూడదని, దీని నుండి నిర్ధారణ చేయకూడదు. ఇతరులు కూడా వారితో కలిసి, వారి పౌర బాధ్యతను నెరవేర్చితే మంచిదే. తమ హక్కుల కోసం పోరాడుతున్న వారికి పౌరులుగా సంఘీభావాన్ని వ్యక్తం చేయడం మన కనీస కర్తవ్యం. అయితే ముస్లింల ఓట్లతో ఎన్నికల్లో గెలిచిన రాజకీయపార్టీలు కూడా వారితో కలిసి కనిపించేందుకు అయిష్టంగా ఉంటే, సాధారణ హిందు వుల నుండి మనం ఇంకేమి ఆశిస్తాం? లౌకిక రాజకీయ పార్టీలు 'ముస్లిం' అనే పదాన్ని కూడా ఉచ్చరించ లేవు. ముస్లింలు ఏమి చేస్తారని ఆశించాలి?

దళితులకు, మహిళలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ముస్లింలు అంతే తీవ్రంగా మాట్లాడినప్పుడు, అప్పుడే వారి సొంత నిరసన కూడా చట్టబద్ధమైనదని చెప్పడం కూడా సరైనది కాదు. రైతులు ప్రతీసారి కార్మికుల హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తారా? కార్మికులు రైతుల కోసం నిరసన వ్యక్తం చేస్తారా? అప్పుడు తమ కోసం నిరసన వ్యక్తం చేసే హక్కును తాము కోల్పోవాలా? ప్రజా స్వామ్యంలో మనం ఇతరుల బాధను అర్థం చేసుకోవాలని ఆశిస్తారు. అది పౌరసభ్యత. కానీ ఒకవేళ నీకే అన్యాయం జరుగుతుంటే, నీకు అండగా నిలిచే వారి కోసం ఎదురుచూస్తూ, నీవు మౌనంగా ఉన్నావు, అంటే అప్పుడు నీవు నీపౌర కర్తవ్యాన్ని త్యజిస్తున్నావు. ఒకవేళ ముస్లింలు వారి కోసం మాట్లాడుతూ ఉంటే, అప్పుడు వారు సమాజంలో ఈ పౌర సభ్యతను చైతన్యవంతంగా నిర్వర్తిస్తున్నారు. వారితో చేరడం ద్వారా మనం మన పౌరసత్వాన్ని రుజువు చేసుకుందాం.

("ది వైర్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

చరిత్రలో మనకో పేజీ

ఆకురాలు కాలంలో
ఏ చెట్టు వైభవాన్ని చాటుకోదు
కాల మహిమ ఎరిగినట్లు
వసంతాన్ని కలగంటుంది!

దు:ఖ రహస్యం ఒక్కటే
సహజ సిద్ధమని ఎవరు
విశ్వసిస్తారో
వారి కళ్లెప్పుడు చెమ్మగిల్లవు
పైగా కాంతివంతమవుతాయి!

మనిషి తొలిముచ్చట
ఏడుపుతోనే మొదలైతది
జీవితం ఎన్ని
ఇంద్రధనస్సులిచ్చినా
చివరకు సాగనంపేది
దు:ఖమొక్కటే!

దు్ఖం ఎప్పుడూ బాధ కారాదు
అదో 'మేలు'కొలుపు గీతం

బాధ తెలియని జీవితం
ఆగిపోయిన
ప్రయాణం వంటిదే!

కొత్త దారులు వేసిన
క్రాంతదర్శుల పాదాలను చూడు
ముళ్లని రాళ్లని జయించిన
ఆ పాదాలు చిరునవ్వుల్ని
చిందిస్తాయి!

అదును తొక్కిన పాదాలు
అపజయం చవిచూసిన చేతులు
కాలాన్ని ఎప్పుడూ నిందించవు
లో లోపలికి తొంగి
చూసుకుంటాయి!

మనకు ప్రయాణం
కొత్తగానప్పుడు
గమ్యం ఎప్పుడు భయపెట్టదు
ప్రతి అడుగూ ఒక పాఠం
అయినప్పుడు
ఎగతాళి వెక్కిరింత
దూదిపింజలే!

ఎప్పుడైనా పొద్దుపొడుపు కల
కఠిన పరీక్షలే పెడుతుంది
పోర నిల్వబడిన వారికే
చరిత్ర ఓ పేజీ కేటాయిస్తుంది!

- కోట్ల వెంకటేశ్వరరెడ్డి
9440233261

మహా కథకుడిని మదితలంచి...

ఒక వ్యక్తి వందేండ్ల పుట్టినరోజును వారి కుటుంబ సభ్యులు జరుపుకుంటే అది వారింటి కార్యక్రమం. అది వారికి, ఆ ఇంటికే పరిమితం. కానీ సమాజం ఆ వ్యక్తిని గుర్తుంచుకుని ఆయన నడిచొచ్చిన దారినీ ఆయన నిర్వర్తిం చిన సామాజిక బాధ్యతల్నీ, సాధించిన విజయాల్నీ, ఎక్కడోచోట పొందిన వైఫల్యాల్నీ తలుచుకుని, ఆయన సగంలో వొదిలెళ్ళిన పనుల్నీ పూర్తిచేయాలనే సంకల్పం తీసుకోవడం ఉందే అది ఆ వ్యక్తికి ఈ సమాజం ఇచ్చే గొప్ప నివాళి.

కా.రా మాష్టారుగా ప్రసిద్ధుడైన కాళీపట్నం రామారావు మాష్టారి జయంతి ఏడాది ఇది. వంద సంవత్సరాల క్రితం శ్రీకాకుళం జిల్లా 'పొందూరు' లో జన్మించి 'మురపాక'లో ఎదిగిన ఈ వ్యక్తి గురించి ఇప్పుడెందుకు మాట్లాడుకుంటుందీ సమాజం? ఆయన ఏంచేసేడని? ఏమి సాధించేడని? అని ఈతరం కుర్రాళు ప్రశ్నించొచ్చు. అది వారి తప్పు కాదని మనకి తెలుసు. వారికి ఆ స్ఫూర్తి అందజేయడంలో మా తరం వైఫల్యం ఉందని అనుకుంటాను.

తండ్రి ముందు తన ఖర్చుల కోసం చెయ్యిచాపక తన సంపాదనతోనే ఏదైనా చెయ్యాలనే పట్టుదలతో దాన్ని సాధించడానికి ఏయే ప్రయత్నాలు చేసేడో, ఎంతక్షోభకు గురయ్యేడో, తన మాట ఎలా నిలబెట్టుకున్నాడో ఆ కొడుకు గురించి తెలుసుకోవాల్సిందే.

వేదాంత గ్రంథాలు చదివి, సత్యమంటే ఏమిటి? జీవిత పరమార్థం ఏమిటి? అని సత్యాన్వేషణలో రెండుసార్లు ఇల్లొదిలి పెట్టి ఎక్కడెక్కడో తిరిగి ఆ ప్రయత్నాలు విరమించుకున్న ఆ యువకుడి గురించి తెలుసుకోవాలంటే మాష్టారి జీవితంలోకి తొంగిచూడాల్సిందే.

చాలా ఉద్యోగాలు చేసి ఒకానొక ఉద్యోగం తన స్వశక్తితో వచ్చింది కాదని భావించి ఆ ఉద్యోగాన్ని వదిలి తన తోటి ఉద్యోగిని పైఅధికారి అకారణంగా ఏదో అన్నందుకు ఎదురు తిరిగి ఆ ఉద్యోగాన్నీ వదిలేసిన ఆయన నిష్కర్షనీ, నిజాయితీనీ, ఆత్మాభిమానాన్నీ తెలుసుకోవాలంటే 'కారా' మాష్టారి గతాన్ని చదవాల్సిందే.

మూడోసారి ఇంట్లో తెలీకుండా ఉద్యోగం సంపాదించ డానికి మద్రాస్ వెళ్లినప్పుడు శ్రీశ్రీ గారిని కలిసేరు, ఏ ఉద్యోగమూ రాకపోగా ఆకలితో రోడ్లమీద తిరుగుతున్న, చేతిలో చిల్లిగవ్వలేని ఒకానొక క్లిష్ట పరిస్థితిలో పేరు తెలియని 'గుంటూరు సజ్జనుడు' చేసిన సహాయంతో తిరిగి ఇంటికి చేరిన ఆ యువకుడు తరువాతి కాలంలో తాను 'రాగ మయి' అనే పెద్ద కథ రాసి ఆ కథను తనను ఆదుకున్న ఆ 'గుంటూరు సజ్జనుడికి' అంకితమిస్తూ ఏమన్నారంటే 'ఒకప్పుడు నేను మద్రాసు వీధుల్లో దిక్కు తోచక అల్లాడుతూ ఉండగా తెలుగువాడినై ఉండటం తప్ప ఇంకే ఇతర యోగ్యతలు లేని నాకు అయాచితంగా ఎంతో సహాయం చేసిన ఒకానొక గుంటూరు సజ్జనునకు... ఆ తర్వాత అతని పేరైనా జ్ఞాపకం ఉంచుకోలేకపోయిన నా కృతజ్ఞతా హీనతకు శాశ్వత చిహ్నంగా ఇది అంకితం" అని ఏ అరమరికలు లేకండా చెప్పుకున్న ఒక మానవుడి జీవిత విశేషాల్ని తడమాల్సిందే.

సత్యాన్వేషణలోని వైఫల్యం మనసులో కల్లోలానికి కారణమై, సత్యం తెలుసుకోలేని జీవితం వ్యర్థమని అశాంతికి గురయి, ఆత్మహత్యా ప్రయత్నం చేసి, యాదృచ్ఛికంగా ఆ ప్రయత్నం విఫలమయ్యాక ఆత్మహత్య ఎంత భయంకరమైనదో గ్రహింపుకొచ్చిన ఆయన కథలలో పాత్రలకి ఆత్మహత్యా పరిష్కారాలు ఇవ్వరాదని, కథ కోసం ఆత్మహత్యను చిత్రించాల్సిన అవసరముందనుకుంటే పాఠకులకు భయమూ, అసహ్యమూ కలిగేలా రాయాలని చెప్పిన రచయిత గురించి తెలుసుకోవాలంటే కథాదీపధారి బతుకు పుస్తకంలోకి చూపు సారించాల్సిందే.



ఎనభై రూపాయలు జీతం వచ్చే స్టోర్స్ డిపో లోని ఉద్యోగానికి రాజీనామా చేసి తన సాహిత్యానికి అనువుగా ఉంటాదని ముప్పై రూపాయల జీతం మాత్రమే వచ్చే ఉపాధ్యాయ ఉద్యోగం కోసం భీమునిపట్నం సెకెండరీ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్‌లో చేరిన సాహితీ పిపాసి గురించి తెలుసుకోవాలంటే ఈ కథల మాష్టారి గతంలోకి వెళ్లాలి. మనకి కథల మాష్టారిగానే తెలిసిన కా.రా మాష్టారు పద్యాలు రాసేవారని, బొమ్మలేసేవారని, సరదాగా డోలక్ వాయించే వారని తెలిస్తే ఆశ్చర్యం కదా..ఇది నిజం. మనకు తెలీని కళలెన్నో నిక్షిప్తమై ఉన్న ఒకనాటి కవి, కళాకారుడి గురించి తెలుసుకోవాలని ఉన్నా ఒకసారి మాష్టారి తొలినాళ్లలోకి వెళ్ళి తచ్చాడి రావాల్సిందే.

ఎదురైన ఎన్నెన్నో ఒడిదొడుకుల్ని తట్టుకుని జీవితాన్ని ప్రణాళికాబద్ధంగా నడిపి, ముప్పై రూపాయల జీతంతో సంసార సాగరాన్ని ఈదలేక, కుటుంబ నిర్వహణ కోసం ప్రైవేట్లు చెప్పి, సామాజ మార్పు కోసం రచన ఒక మార్గంగా ఎంచి, తనదైన మార్గంలో ఉన్నత విలువలతో జీవితాన్ని నిర్వహించిన సర్వోన్నత మానవుడి గురించి ఎరుక కలగాలంటే మాష్టారిని, మాష్టారి సాహిత్యాన్ని అధ్యయనం చెయ్యాల్సిందే.

సాహిత్యకారులు చాలామంది..వారిలో నిబద్ధత, నిమగ్నత కలిగిన సాహిత్యకారులు అతి కొద్దిమందే. 'ప్లాటుఫారమో' అనే కార్డు కథ నుండి 'అన్నెమ్మనాయురాలు' కథ దాకా మాష్టారు చేసిన సాహిత్య ప్రయాణం ఎంత పకడ్బందీగా జరిగిందో ప్రత్యేక శ్రద్ధతో తప్పక గమనించాల్సిందే.

మాష్టారిలోని సత్య నిష్ఠ, మాష్టారి క్రమశిక్షణ వారి జీవితంలో అడుగడుగునా ప్రస్ఫుటమౌతాయి. ఆచి తూచి మాట్లాడే ఆయన, తన రాసిన కథల్లో కూడా అదే పాటించడం చూస్తాం. మాటల పొదుపు కథకెంత ముఖ్యమో అంతంత పెద్ద కథల్లో కూడా ఎలా నిర్వహించేరో తెలియడానికి ఆ కథల్ని సూక్ష్మ పరిశీలన చెయ్యాల్సిందే.

ఒక వ్యాసం (పెనుగొండ లక్ష్మీనారాయణ రాసినది) చదివి కథల లెక్క తేల్చాలని భుజానికి సంచీ దోపి ఊళ్లు తిరిగిన 'కథల దిమ్మరి' గురించి తెలుసుకుంటే ఆశ్చర్యమే. ఎక్కరాని ఇంటి మెట్లెక్కి, అడగరాని వారిని అడిగి లేదనిపించుకుని అయినా 'పట్టు వదలని విక్రమార్కుడు శవాన్ని భుజానికెత్తుకున్నట్టు పుస్తకాల సంచీ భుజాన దోపుకున్న కథక విక్రమార్కుడి గురించి, కథ కోసం నిరంతరం శ్రమించి, తనకొచ్చిన అవార్డుల సొమ్ము, సామాజికుల నుండి స్వీకరించిన విరాళాలతోను 'కథానిలయం' అనే కథల గూడును శ్రీకాకుళంలో నిర్మించి 'కథ కంచికి'అనే నానుడిని మార్చి "కథ 'శ్రీకాకుళ కథానిలయానికి'" అనే కొత్త నానుడి సృష్టికి కారణమైన కథా దీపధారి గురించి తెలియాలంటే శ్రీకాకుళం వైపు చూడాల్సిందే.

మాష్టారి కథలెంత గొప్పవో ఆయన సాహిత్యంపై వచ్చిన వేల పేజీల సమీక్షలు విమర్శలు ఉదాహరణగా నిలుస్తాయి. ఒక్క 'యజ్ఞం' కథ మీదనే వచ్చిన విమర్శ ప్రపంచంలో మరే భాషలోనూ కథ గురించి రాలేదని అంటారు. అందరూ కథలు రాస్తారు. గొప్పవాళ్లు మాత్రమే గొప్ప కథలు రాస్తారు.. భూగర్భ శాస్త్రజ్ఞులు చారిత్రక ఆధారాల కోసం భూమి పొరల్ని తవ్వినట్టు మాష్టారి కథల్ని కూడా అలా పొరలు పొరలుగా తవ్వుకోవాలంటారు విమర్శకులు. ఆ గొప్పతనం తెలుసుకోవాలంటే అలాంటి గొప్ప కథకుల్లో ఒకరైన కా.రా మాష్టారి సాహితీ సాగరంలో ఈదులాడాల్సిందే.

ప్రతి వ్యక్తీ తీర్చవలసిన రుణాలు నాలుగు. అవి తల్లి రుణం, తండ్రి రుణం, గురు రుణం, సమాజ రుణం అంటారు మాష్టారు. మన ఎదుగుదలలో సమాజం పాత్ర గొప్పది. ఆ సమాజ రుణం ఏదో రూపంలో తీర్చుకోవాలని ఆ ప్రయత్నంలో కథానిలయం నిర్మించి 'సమాజ రుణం' తీర్చుకున్న ఆ 'కథల రుషి' గురించి తెలుసుకోవాలంటే 'భక్తులు తిరుపతికి వెళ్ళినట్టు సాహిత్యాభిమానులు కథల పుణ్యక్షేత్రాన్ని కథానిలయాన్ని దర్శించాలి. అలా దర్శించడానికి శ్రీకాకుళం వెళ్లాల్సిందే.

9 నవంబర్1924న అరుదైన మానవుడు, గొప్ప కథకుడు అయిన కాళీపట్నం రామారావు శతజయంతి రోజు.ప్రస్తుత శ్రీకాకుళం జిల్లాలోని పొందూరు గ్రామంలో భ్రమరాంబ, పేర్రాజుల అయిదుగురి సంతానంలో పెద్దవారయిన కాళీపట్నం రామారావు అనే పేరుగల "కా.రా" అని పొట్టి పేరుతో సాహిత్యాభిమానులు పిలుచుకునే ఆయన గొప్ప కథకుడే కాదు, గొప్ప వ్యక్తి కూడా.

కా.రా మాష్టారు శ్రీ శ్రీ గురించి రాస్తూ "శ్రీశ్రీ కంటే శ్రీశ్రీ మార్గం గొప్పది" అన్నారు. కా.రా మాష్టారి గురించి చెప్పాలంటే "వ్యక్తిగా కా.రా మాష్టారూ, కా.రా సాహిత్యమూ రెండూ గొప్పవే. ఇటువంటి మహామానవుడు జీవించిన కాలంలోనే మనమూ జీవించి ఉన్నామని, ఉండటమే కాదు వారితో చాలా దగ్గరగా తిరిగేవాళ్లమని, ఆయనతో కలిసి నడిచేమని అనుకుంటే అదెంతో సంతోషంగానూ, గర్వంగానూ ఉంటుంది కదా.

(కా.రా మాష్టారి శత జయంతి సందర్భంగా)

- గంటేడ గౌరునాయుడు

ఆ కాలేజీల రద్దు సరైందే

- హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెం.3లోని 'సుల్తాన్ ఉల్ ఉలూమ్' కాలేజీలకు ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఏఐసీటీఈ) అనుమతులు రద్దు నిబంధనల మేరకే ఉందంటూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ కళాశాలల కోర్సులకు అనుమతిని కౌన్సిల్ పొడిగిం చకపో వడం సబబేనని పేర్కొంది. సుల్తాన్ ఉల్ ఉలూమ్ సొసైటీ ఆధ్వర్యంలోని కాలేజీకి చెందిన భూమి యాజమాన్య హక్కు పత్రాలు చూపనప్పుడు కౌన్సిల్ ఆ తరహా నిర్ణయం తీసుకోవడం చట్టబద్ధమేనని జస్టిస్ భాస్కర్‌రెడ్డి వెలువరించిన తీర్పులో పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లోని రోడ్ నెం.3లోగల (మౌంట్ ప్లెజెంట్ బిల్డింగ్ అని పిలుస్తారు) 24.10 ఎకరాల స్థలంపై వివాదాల కారణంగా ఏఐసీటీఈకి సుల్తాన్ ఉలూమ్ సొసైటీ మేనేజిమెంట్ భూమిపై హక్కులను సమర్పించలేకపోయింది. 24.10 ఎకరాల్లో సుమారు 6 ఎకరాల భూమిని పలు ప్రయివేటు వ్యక్తులు క్లెయిమ్ చేస్తున్నారు. ఇవన్నీ హైకోర్టు, సివిల్ కోర్టుల్లో ఉన్నాయి. ఏఐసీటీఈ అనుమతి ఇవ్వకపో వడాన్ని సవాల్ చేస్తూ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను న్యాయమూర్తి శుక్రవారం కొట్టివేశారు. సొసైటీకి చెందిన మూడు కాలేజీలు, ప్రయివేటు వ్యక్తులు పిటిషన్లు వేసి కోర్టు సమయాన్ని వృధా చేసినందుకు రూ.50 వేల జరిమానా విధిం చారు. శ్రీ విద్యాస్ పిల్లల ప్రత్యేక వికాస కేంద్రానికి ఆ మొత్తాన్ని జమ చేయాలని ఆదేశిం చారు. ఈ తీర్పు ప్రభావం కాలేజీలో చదివే విద్యార్థుల పై ఉండ బోదని ఈ సందర్భంగా న్యాయమూర్తి పేర్కొన్నారు. తీర్పును సవాల్ చేయటానికి వీలు కల్పిస్తూ తుది ఉత్తర్వుల అమలును రెండు వారాల పాటు నిలిపివేశారు.

ఏ శాఖ పరిధిలో ఆ భూములున్నాయి?

గ్రామ కంఠం భూములు ఏ శాఖ ఆధీనంలో ఉంటాయో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం బాబుపల్లిలో ఎంతో విలువగల 6.15 ఎకరాల గ్రామ కంఠం భూమి ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొంటూ కే.శ్రీనివాస్ అనే రైతు ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీన్ని చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించి ప్రతివాదులైన పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల ముఖ్య కార్యదర్శులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, కందుకూర్ ఆర్డీవో, ఎంపీడీవో, తహసీల్దార్ తదితరులకు నోటీసులు జారీ చేసింది. విచారణ జనవరికి వాయిదా వేసింది.

అలా చేస్తే తీవ్ర పరిణామాలు...

హైకోర్టులో జరిగే కేసుల విచారణకు సంబంధించిన లైవ్ ప్రొసీడింగ్స్‌ను కొందరు దుర్వినియోగం చేస్తున్నారనీ, అలా చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హైకోర్టు శుక్రవారం హెచ్చరించింది. న్యాయస్థానం రిజి స్ట్రార్‌కు చెందిన ఐటీ వింగ్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. కోర్టు ప్రొసీడింగ్స్‌ను ఇప్పటికే ఎవరైనా రికార్డింగ్ చేసుంటే వాటిని తొలగించాలని ఆ ప్రకటనలో ఆదేశించారు. అలాంటివి మీడియా, సోషల్ మీడియాల్లో ఉన్నా తక్షణమే తొలగించాలని సూచించారు. ఇకపై ఎవరూ రికార్డింగ్ చేయొద్దని హితవు పలికారు. చీఫ్ జస్టిస్ ఆదేశాల మేరకు ఈ ప్రకటన విడుదల చేసినట్టు తెలిపారు.

యూజీసీ నెట్ పరీక్షలో కొత్త సబ్జెక్ట్‌గా ఆయుర్వేద బయాలజీ

న్యూఢిల్లీ : ఈ ఏడాది డిసెంబరు సెషన్ నుండి ప్రారంభమయ్యే జాతీయ అర్హతా పరీక్ష (నెట్)లో ఆయుర్వేద బయాలజీని కొత్త సబ్జెక్టుగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ప్రవేశపెట్టింది. డిసెంబరు పరీక్షకు దరఖాస్తు చేసేటప్పుడు కొత్త సబ్జెక్టుకు రిజిస్టర్ చేసుకోవాల్సి వుంటుంది. ప్రాచీన శాస్త్రమైన ఆయుర్వేదం గురించి మరింత తెలుసుకునేందుకు వీలుగా ఆయుర్వేద బయాలజీని ప్రవేశపెట్టామని, అభ్యర్థులు ఈ సబ్జెక్ట్‌ను ఎంచుకోవచ్చునని పేర్కొంటూ యూజీసీ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. యూజీసీ అధికార వెబ్‌సైట్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన ఈ సబ్జెక్ట్ సిలబస్ వుంటుంది. నిపుణుల కమిటీ చేసిన సిఫారసుల ప్రాతిపదికన ఈ ఏడాది జూన్ 25న జరిగిన సమావేశంలో ఆయుర్వేద బయాలజీని అదనపు సబ్జెక్ట్‌గా చేర్చాలని నిర్ణయించినట్లు కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో విపత్తుల నిర్వహణను ఒక కొత్త అంశంగా చేర్చింది. ఏడాదికి రెండుసార్లు జూన్, డిసెంబరుల్లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ద్వారా యూజీసీ నెట్‌ను నిర్వహిస్తుంది.



విద్యా వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన : రెవెన్యూ, గృహ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ
- విద్యార్థినులతో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనం

నవతెలంగాణ నేలకొండపల్లి

విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ అన్ని రకాల మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని రెవెన్యూ, గృహ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సింగారెడ్డిపాలెంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతులను మంత్రి పరిశీలించారు. సౌకర్యాలు ఎలా ఉన్నాయి? భోజనం ఎలా ఉంది? వసతి, తాగునీరు, బోధన ఉపాధ్యాయులు సరిపోను ఉన్నారా అంటూ విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు, భోజనం, తాగునీరు బాగున్నట్టు విద్యార్థినులు తెలిపారు. మంత్రి పాఠశాల, కళాశాల కలియతిరిగి చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ వద్దకు వెళ్లి అన్నం, కూరలు పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేట్టు చర్యలు తీసుకుందని తెలిపారు. విద్యార్థులు కడుపునిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలని అన్నారు. పాఠశాలలో క్రీడలకు మైదానాన్ని చదును చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రహరీ గోడ ఎత్తు పెంచడంతో పాటు బోర్ వేయాలని అధికారులకు సూచించారు. పాఠశాల, కళాశాలలో కావాల్సిన ఏ సౌకర్యాలయిన తన దృష్టికి తీసుకొస్తే, వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. చదువు సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం పెట్టుకొని, దాని సాధనకు కృషి చేయాలని విద్యార్థినులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి వెంట ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

గాంధీభవన్‌లో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

- భారీ కేక్ కట్ చేసి సంబురాలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టినదినం సందర్భంగా శుక్రవారం గాంధీభవన్‌లో పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టుసాయికుమార్, పార్టీ నేత గజ్జలకాంతం ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచినందుకు విద్యార్థులు రేవంత్ మాస్క్ పెట్టుకుని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, టీజీటీఎస్ చైర్మెన్ మన్నె సతీష్, సీనియర్ నేత కుమార్‌రావు, యువజన కాంగ్రెస్ మాజీ జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 40 అడుగుల కటౌట్‌కు గ్రేటర్ హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోత రోహిత్ పాలాభిషేకం చేశారు.

మలేషియాకు మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, శాట్ చైర్మెన్ శివసేనారెడ్డి, పలువురు వైస్ చాన్సలర్స్ తదితరులు మలేసియాకు శుక్రవారం బయలుదేరారు. శనివారం ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి.

రేబిస్ వ్యాక్సిన్ వికటించి మహిళ మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రేబిస్ వ్యాక్సిన్ వికటించి మహిళ మృతిచెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆస్పత్రిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జిల్లాలోని మంజూర్‌నగర్‌కు చెందిన మహిళ రజిత(37)కు నెల రోజుల కిందట కుక్క కరవడంతో జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆస్పత్రికి వైద్యం కోసం వెళ్ళింది. నిబంధనలు పాటించాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో రజితకు ఫ్రిజ్‌లో పెట్టని రేబిస్ ఇంజక్షన్ వేయడంతో వికటించింది. ఆమె శరీర అవయవాలు పూర్తిగా దెబ్బతినడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందింది. ఆమె మృతితో రజిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఒకరి దానంతో ఆరుగురు రోగులకు సాయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన వెంకటేష్ నగేష్ కులకర్ణి అవయవాల దానంతో ఆరుగురు రోగులకు సాయపడ్డారు. 24 ఏండ్ల పూజారి అయిన వెంకటేష్ నగేష్ కులకర్ణి ఈ నెల 4న ఉదయం 3.23 గంటలకు రోడ్డు ప్రమాదం బారిన పడ్డారు. శుక్రవారం ఉదయం 3.23 గంటలకు ఆయన బ్రెయిన్‌డెడ్ అయినట్టు వైద్యులు నిర్ధారించారు. యవనస్థుడైన కుమారుడు మరణించిన విషాదంలోనూ ఆయన తండ్రి నగేష్ కులకర్ణి తన కుమారుని అవయవాలతో ఇతర అవసరంలో ఉన్న రోగుల ప్రాణాలను నిలపాలని నిర్ణయించారు. దీంతో ఆయన తన కుమారుని కాలేయం, మూత్రపిండాలు, గుండె, కార్నియాలు దానం చేసేందుకు సమ్మతి తెలిపారు. వెంకటేష్ నగేష్ కులకర్ణి కుటుంబం తీసుకున్న నిర్ణయం పట్ల జీవన్‌దాన్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీభూషణ్ రాజు ధన్యవాదాలు తెలిపారు. ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం పలువురికి స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు. అవయవదానాలను సులభతరం చేసేందుకు వీలుగా ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఈ ఏడాదిలో బ్రెయిన్‌డెడ్ అయిన 151 మంది అవయవదానం చేశారని వెల్లడించారు.

డీసీఎం ఢీకొని 'హైవే' కార్మికుడు మృతి

- రోడ్డుపై పిచ్చి మొక్కలు తొలగిస్తుండగా ప్రమాదం
- నాందేడ్-అకోలా నేషనల్ హైవేపై ఘటన

నవతెలంగాణ-జోగిపేట


(ఫైల్)

నాందేడ్ - అకోలా నేషనల్ హైవేపై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు మధ్యలో బారికెట్లు పెట్టుకొని పిచ్చి మొక్కలు తొలగిస్తుండగా ఒక్కసారిగా డీసీఎం వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం అల్మాయిపేట గ్రామ ప్రధాన రహదారిపై జరిగింది. జోగిపేట ఎస్ఐ పాండు తెలిపిన వివరాల ప్రకారం.. అందోల్ మండలం నాదులాపూర్ గ్రామానికి చెందిన తలారి కిష్టయ్య (52) రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తుండగా అతివేగంగా పిట్లం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

సాహిత్యం వైపు యువత ఆసక్తి చూపాలి

తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల్లో మహిళా విశ్వవిద్యాలయం వీసీ సూర్యధనంజయ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సాహిత్య ప్రపంచంలోకి యువ రచయితలు విరివిగా రావాల్సిన అవసరముందని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సూర్య ధనంజయ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏబూసి నరసింహ అధ్యక్షతన తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్తు యువతదేననీ, భవిష్యత్తును దిద్దు కోవడం కోసం యువ రచయితలు వారి కలాలను మళ్లించాలని కోరారు. విద్యార్థులు కొత్తగా రచనలు చేయాలనుకున్నప్పుడు అధ్యయనం తప్పనిసరి అని నొక్కిచెప్పారు.

అధ్యయనాన్ని, అనుభవానికి జోడించి కథలు, కవితలు నవలలు రాయటానికి ఉపక్రమించాలని కోరారు. సదస్సులో విద్యార్థినులు ఎక్కువగా కనిపించడాన్ని అభినందించారు. తెలంగాణ సాహితి అందుకోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి మాట్లాడుతూ ఆకలి, కన్నీళ్ళు, ఆనందాలు మనుషులందరికి ఒకటేనని చెప్పారు. వాటి పరిష్కారం దిశగా ఆలోచించే సందర్భంలో మనుషుల్ని విడదీసి చూడటం సరైంది కాదన్నారు. అన్ని వర్గాల వారిని కలిపి ఉంచే దిశగా రచయితలు తమ కలాలకు పదును పెట్టాలని కోరారు. నగర కమిటీ అత్యంత ఉత్సాహంగా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ సాహితీ ఏర్పడి పదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిం దన్నారు. సాహిత్యాభి లాషను విద్యార్థుల్లోకి తీసుకెళ్ళేందుకు ఈ సందర్భంగా వివిధ కాలేజీల్లో కవితా పోటీలు నిర్వంచారనీ, అందులో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం శుభ పరిణా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో కథా రచనపై అవగాహన కల్పిస్తూ ప్రముఖ కథా రచయిత చరణ్ పరిమి, కవితా రచన పట్ల ప్రముఖ కవి పి శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. కీలక ఉపన్యాసం చేసిన రచయిత్రి ఉషారాణి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ఘటనల్ని పరిశీలించడం ద్వారా ఊహను బలోపేతం చేసుకోవాలనీ, తద్వారా రచనా సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. డాక్టర్ బండారు సుజాత శేఖర్ మాట్లాడుతూ ఇంత మంది యువత సాహిత్య రంగంలోకి రావడం నూతన ఉత్తేజాన్నిచ్చిందని అంటూ నిర్వాహకులను అభినందించారు. బతుకమ్మ పాటలు పాడి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. తెలంగాణ సాహితీ సహాయ కార్యదర్శి శరత్ సుదర్శి అధ్యక్షతన జరిగిన రెండో సెషన్‌లో ప్రముఖ కవి తంగిరాల చక్రవర్తి, సహాయ కార్యదర్శి సలీమ పాల్గొని కవి సమ్మేళనాన్ని పరిశీలించారు. ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పాలపర్తి సంధ్యారాణి, చంద్ర శేఖర్, సుధా కొలచన దాతలుగా ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. అనం తరం కవులు, విద్యార్థులు తమ కవితల్ని చదివి వినిపించారు. తదనంతరం ప్రొఫెసర్ సూర్యధనంజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందించారు. అలాగే నగరంలోని ప్రముఖ సాహితీ కారులను సన్మానించారు. ఉదయం నుంచి ఉత్సాహభరితంగా జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ ఉపాధ్యక్షులు మే రెడ్డి రేఖ, కొండా రవీందర్, అజయ్, ప్రభాకరాచారి, ముజాహిద్ అలీ, వసీముద్దీన్ పాల్గొన్నారు.

ఆర్తులకు సేవలందించడం కన్నా మిన్న ఏదీ లేదు


పదవీ విరమణ సందర్భంగా సిజెఐ డివై చంద్రచూడ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న కపిల్ సిబాల్, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు



(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన బెంచ్ ఘనంగా వీడ్కోలు పలికింది. అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ) అధ్యక్షుడు కపిల్ సిబల్‌లతో సహ బార్ లీడర్లు అందరూ చంద్రచూడ్‌ను ప్రశంసిస్తూ ప్రసంగించారు. ఆయనతో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

నన్ను నేను మెరుగుపరుచుకున్నాను

"మిమ్మల్ని నడిపించేది ఏది అని నన్ను మీరు అడుగుతుంటారు. ఈ న్యాయస్థానమే నన్ను నడిపిస్తోంది. ఎందుకంటే ఇక్కడ నుండి ఏదో ఒక విషయం నేర్చుకోకుండా ఒక్క రోజు కూడా జరగలేదు. అలాగే సమాజానికి సేవ చేసే అవకాశం కూడా ఇక్కడే దక్కింది." అని చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. మనమెన్నడూ కలవని, మనకు తెలియని ప్రజలను ప్రభావితం చేయగలిగే అవకాశం, సామర్థ్యం ఈ న్యాయస్థానం వల్లనే దక్కిందని ఆయన చాలా భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా యువకుడైన లా విద్యార్థిగా కోర్టులో చివరి బెంచ్‌లో కూర్చోవడం నుండి ఈ అత్యున్నత న్యాయస్థానం కారిడార్ వరకు సుదీర్ఘంగా సాగిన ప్రయాణాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. దేశానికి సేవలందించే గొప్ప అవకాశం తనక దక్కిందన్నారు. న్యాయస్థానంలో గడిపిన ప్రతి రోజూ న్యాయపరమైన విజ్ఞానాన్ని తెలుసుకోవడంతో పాటూ వ్యక్తిగత దృక్పథాన్ని మెరుగుపరచుకోవడానికి గొప్ప అవకాశం లభించిందన్నారు. నా కన్నా ముందు గొప్ప మహానుభావులు ఈ కుర్చీలో కూర్చున్నారన్న విషయం తెలుసునని, అలాగే ఈ స్థానాన్ని అధిష్టించడం వల్ల వచ్చిన గురుతర బాధ్యతను కూడా ఎన్నడూ విస్మరించలేదన్నారు. అంతిమంగా వ్యక్తి కన్నా వ్యవస్థను, న్యాయాన్ని పరిరక్షించడం కీలకమని అన్నారు. తన సహచరుల గురించి ముఖ్యంగా బెంచ్‌లో తనతో పనిచేసే పార్దివాలా, మిశ్రాల గురించి కూడా ఆయన మాట్లాడారు. వారితో గల సోదరభావం, అలాగే భిన్న దృక్పథాలు తమ సమిష్టి పనిని మరింత సుసంపన్నం చేసిందని వ్యాఖ్యానించారు. తన ఈ ప్రయాణంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. అనుకోకుండా జరిగిన పొరపాట్లు లేదా అపోహలు వున్నట్లైతే వాటికి క్షంతవ్యుడినని చంద్రచూడ్ పేర్కొన్నారు. ఎవరి మనోభావాలనైనా గాయపరిచి వుంటే వారికి క్షమాపణలని అన్నారు.

తదుపరి సీజెఐ సంజీవ్ ఖన్నా ఉద్వేగం

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వీడ్కోలు సభలో తదుపరి సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన్ను ఆత్మీయ ఆలింగనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ఖన్నా మాట్లాడుతూ.. సుప్రీంకోర్టును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఆయన నిరంతరాయంగా చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో సుప్రీంకోర్టులో ఒక శూన్యత ఆవరిస్తుందంటూ ఎమోషనల్ అయ్యారు. "న్యాయం అనే పెద్ద అరణ్యంలో ఒక ఎత్తైన వృక్షం వెనక్కి అడుగు వేస్తే.. పక్షులు తమ కిలకిలరావాలను ఆపేస్తాయి. గాలి దిశ మారుతుంది. మిగతా చెట్లు మారుతూ.. ఆ శూన్యత ను భర్తీ చేస్తాయి. కానీ, ఆ అరణ్యం మాత్రం మళ్లీ ఎప్పటికీ ఒకేలా ఉండదు. సోమవారం నుంచి మేం మార్పును ఫీల్ అవ్వాల్సి వస్తుంది. ఈ న్యాయ స్థానం స్తంభాల ద్వారా శూన్యత ప్రతిధ్వనిస్తుంది. బార్ అసోసియే షన్ సభ్యులు, బెంచ్ సభ్యుల గుండెల్లో నిశ్శబ్దత నెలకొంటుంది" అని వ్యాఖ్యానించారు.

అనుమతి లేకుండానే నార్కోటిక్ డ్రగ్స్

- ప్రయివేటు ఆస్పత్రులపై డీసీఏ దాడులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అవసరమైన అనుమతి లేకుండానే నార్కొటిక్ డ్రగ్స్ కలిగి హైదరాబాద్‌లోని రెండు ప్రయివేటు ఆస్పత్రులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహిం చారు. చాంద్రాయణగుట్టలోని బకొబన్ హాస్పిటల్, బౌద్ధనగర్, వారాసీగూడలోని బీవీకే రెడ్డి హాస్పిటల్‌పై చేసిన దాడుల్లో నార్కొటిక్ డ్రగ్స్‌ను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం కేసు నమోదు చేసి విచారిస్తు న్నారు. దోషులకు చట్టపరంగా చర్యలు తప్పవని డ్రగ్ కంట్రోల్ అధికారులు హెచ్చరించారు. మరొక దాడిలో, తప్పుడు ప్రచారంతో అమ్ముతున్న మెన్‌సెట్ ఫోర్ట్ సిరప్ (ఆయుర్వేదిక్ మెడిసిన్)ను పెద్దపల్లిలో సీజ్ చేశారు. దీన్ని రుతుక్రమ రుగ్మతలకు ఉపయోగపడుతుందని ప్రచారం చేసి అమ్ముతున్నట్టు గుర్తించారు.

మీ నాయకత్వంలో మరింత బలంగా ఇరు దేశాల సంబంధాలు

- ట్రంప్, కమలాహారిస్‌కు రాహుల్ గాంధీ లేఖ

న్యూఢిల్లీ : ట్రంప్ నాయకత్వంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని విశ్వసిస్తున్నట్టు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ట్రంప్, కమలా హారిస్‌కు లేఖ రాశారు. "అమెరికాకు 47వ అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌నకు అభినందనలు. భవిష్యత్తు కోసం ప్రజలు మీ విజన్‌పై విశ్వాసం ఉంచారు. ప్రజాస్వామ్య విలువలపై మన దేశాలు చూపుతున్న నిబద్ధత ఇరుదేశాల మధ్య చారిత్రాత్మకమైన స్నేహాన్ని పంచుకుంటున్నాయి. మీ నాయ కత్వంలో పరస్పర ప్రయోజనాల కోసం ఇరుదేశాల సంబంధాలు మరింత బలపడతాయని విశ్వసిస్తున్నాం' అని రాహుల్ రాసుకొచ్చారు.అలాగే ఉపాధ్యక్షు రాలు కమలా హారిస్ అధ్యక్ష ఎన్నికలకు చేసిన కృషిని అభినందిస్తూ రాహుల్ గాంధీ లేఖ రాశారు. 'అధ్యక్ష ఎన్నికల్లో మీ ఉత్సాహవంతమైన ప్రచారా నికి నా అభినం దనలు. అందరినీ ఏకం చేయాలనే మీ సందేశం అందరికీ స్ఫూర్తిని స్తుంది. బైడెన్ పరిపాలనలో ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాల్లో భారత్ - అమెరికా సహకారాన్ని మరింత పెంచాయి. ప్రజాస్వామ్య విలువలపై మన భాగస్వామ్య నిబద్ధత ఇరుదేశాలకు మార్గదర్శకంగా కొనసాగుతుంది' అని పేర్కొన్నారు.

మోడీ వర్సెస్ ట్రంప్



(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి, అయితే 'అమెరికా ఫస్ట్' .. 'మేక్ ఇన్ ఇండియా'ల కలయిక కొంత వివాదాన్ని తీసుకురావచ్చు. ఇద్దరూ తమ తమ దేశాలలో తయారీ , ఉపాధిని పెంచాలని కోరుకుంటారు. ఇది ఒక విధంగా పోటీని సృష్టించగలదు.

భారత్-అమెరికా రక్షణ , సాంకేతిక సంబంధాలు

భారతదేశం , అమెరికా మధ్య ఇటీవలి ముఖ్యమైన సాంకేతిక సహకారాన్ని జో బైడెన్‌లా ట్రంప్ ప్రోత్సహిస్తారా? ఈ భాగస్వామ్యం స్పేస్, సెమీకండక్టర్, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలను కవర్ చేస్తుంది. అయితే భారత్‌కు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి లేదా భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికన్ కంపెనీలను ప్రోత్సహించడానికి ట్రంప్ అంత సుముఖంగా లేకపోవచ్చు.

రక్షణ విషయాలలో, భారతదేశం , అమెరికా మధ్య సంబంధాలు బలంగా ఉండవచ్చు. భారత్‌కు అవసరమైన ఆయుధాలు విక్రయించేందుకు ట్రంప్ ఎప్పుడూ ఆసక్తి చూపుతున్నారు. డ్రోన్‌లను భారత్‌కు విక్రయించేందుకు తొలిసారిగా అనుమతి ఇచ్చింది కూడా ఆయన ప్రభుత్వమే. ఇటీవల భారత్ 31 ఎంక్యూ -9బీ రకం డ్రోన్‌లను కొనుగోలు చేసింది.

వాణిజ్యం, సుంకాలు

చైనాపై 60 శాతం నుంచి 100 వందశాతం , ఇతర దేశాలపై 10-20 శాతం వరకు దిగుమతి సుంకాలు విధించాలని ట్రంప్ యోచిస్తున్నారు. అందుకే భారతదేశాన్ని 'టారిఫ్ కింగ్' అని ట్రంప్ పిలిచాడు. ఇది భారత దేశంతో తన వాణిజ్య ఒప్పందంలో ఇబ్బందులను సృష్టించవచ్చు. గతంలో కూడా ఆయన భారత పర్యటనకు ముందు వాణిజ్య ఒప్పందం కుదరలేదు.

మత స్వేచ్ఛ

భారతదేశంలోని క్రైస్తవ మైనారిటీల పరిస్థితి కూడా ట్రంప్ పరిపాలన దృష్టిని ఆకర్షించవచ్చు. ఎందుకంటే అతని రాజకీయ మిత్రులలో క్రిస్టియన్ల ప్రభావం ఉంది. ఈ మిషనరీలు భారతదేశంలో స్వతంత్రంగా పని చేయాలనుకుంటున్నారు. ఇది బీజేపీ ఎజెండాతో సరిపోలటం లేదు. కాంగ్రెస్‌లోని కొంతమంది రిపబ్లికన్ సభ్యులు కూడా ఈ అంశాన్ని లేవనెత్తవచ్చు. ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టే దశ, ఆయన క్యాబినెట్, దేశ ప్రాధాన్యతల దిశ వెల్లడికానున్న తరుణంలో స్పష్టత రానుంది. అప్పటి వరకు ఉత్కంఠతో ఎదురుచూడక తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



ప్రక్షాళన చేసి తీరుతాం

(మొదటిపేజీ తరువాయి)

అడిగి తెలుసుకున్నారు. కుండలు ఇచ్చుకుపోతున్నాయని కుమ్మరి వెంకటేష్, కాలుష్యం వల్ల తాటి కల్లు కూడా ఎవరూ తాగడం లేదని గౌడ వృత్తిదారుడు నాగరాజు సీఎంకు చెప్పారు. అనంతరం పరివాహక ప్రాంత బ్రిడ్జిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనం నుంచి సీఎం మాట్లాడుతూ.. గతంలో మూసీలో రూపాయి నాణెం వేస్తే అద్దంలా కనిపించేదని, అలాంటిది ఇప్పుడు కాలుష్యం పెరిగిపోయి విషంగా మారిందని, అన్ని వృత్తుల వారు, రైతులు, ప్రజలు ఎన్నో బాధలను అనుభవిస్తున్నారని అన్నారు. జపాన్ దేశంలోని హిరోషిమా, నాగసాకిపై వేసిన అణు బాంబుల తర్వాత అక్కడి పరిస్థితి కన్నా అత్యంత ప్రమాదకరంగా మూసీ నది తయారైందని అన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ అతిపెద్ద విస్ఫోటనాన్ని మూసీ రూపంలో ఎదుర్కోబోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ నది కాలుష్యం వల్ల ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటలు పండే పరిస్థితి లేదన్నారు. ఈ దుస్థితి నుంచి పరివాహక ప్రజలను బయట పడేసేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని సంకల్పించి పాదయాత్ర ప్రారంభించానని చెప్పారు. భీమలింగం శివయ్య దర్శనానికి అన్ని వసతులూ కల్పించాలని, రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్న వాళ్ల పేర్లు ఇవ్వండి



బుల్డోజర్లను అడ్డుకుంటామంటున్న వాళ్లకు సీఎం గట్టి వార్నింగ్ ఇచ్చారు. "మా నల్లగొండ ప్రజలతో వచ్చి మీపై బుల్డోజర్లు తీసుకెళ్లకపోతే నేను పేరు మార్చుకుంటా.. బుల్డోజర్లకు అడ్డుపడతామంటున్న బిల్లా రంగాలు.. ధైర్యం ఉంటే తారీకు చెప్పండి.. మా వెంకన్నను బుల్డోజర్‌పై ఎక్కిస్తా.. మా ఎమ్మెల్యే సామెల్‌తో జెండా ఊపిస్తా.. మూసీ పరివాహక బిడ్డల జీవితాలు పోతుంటే నీకు పట్టదా? నల్లగొండ ప్రజలు నీకు ఓట్లు వేయలేదనా కేసీఆర్ ? నల్లగొండ జిల్లా పౌరుషాల గడ్డ.. మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే మూసీలోనే పాతరేస్తారు.." అని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు వాళ్ల అవినీతి, దోపిడీ కోసం మూసీ ప్రక్షాళనను అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎమ్మెల్యే కుంభంపాటి అనిల్ కుమార్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనపై సురకంటి రాజేందర్ రాసిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అలాగే, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రూపొందించిన పాటను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పలువురి అరెస్ట్

సీఎం పర్యటన నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ, బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. ఆలేరు మండల కేంద్రంలో అఖిలపక్ష కమిటీ, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులను అరెస్టు చేశారు. చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మికసంఘం, రైతు సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నకిరేకల్‌లో బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లో హౌస్ అరెస్టు చేశారు.

సీఎంకు ప్రధాని జన్మదిన శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులు రేవంత్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు.



మిల్లర్ల సమస్యతోనే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం

- కొనుగోళ్లు వేగవంతం చేస్తాం
- ప్రభుత్వ, ప్రయివేటు గోదాములకు ధాన్యం తరలిస్తాం : రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-రామాయంపేట

మిల్లర్ల సమస్యతోనే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం అయ్యాయని రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, వారికి తగు సూచనలు చేశారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. మిల్లర్ల సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ గోదాములతో పాటు అవసరమైతే ప్రయివేటు గోదాములకు ధాన్యం తరలిస్తామని తెలిపారు. ఏఎంసీ కార్యాలయ ఆవరణలో ఉన్న కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సరిగ్గా పని చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో భాగంగా రామాయంపేట మార్కెట్ కమిటీని తనిఖీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు హరికృష్ణ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మళ్లీ మంటలు

- కుకీ మహిళపై కాల్పులు, సజీవ దహనం
- పలు ఇండ్లు దగ్ధం



ఇంఫాల్ : బీజేపీ పాలనలో మణిపూర్ జాతి ఘర్షణలతో రావణకాష్టంలా రగులుతోంది. అక్కడి పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. అస్సాంను ఆనుకుని వున్న సరిహద్దు జిల్లా జిరిబామ్‌లోని హమార్ గ్రామంపై సాయుధ మూకలు దాడి చేసి ఓ 31 ఏళ్ల కుకీ మహిళపై- కాల్పులు జరిపి, ఆ తర్వాత సజీవ దహనం చేసిన కిరాతక ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. కుకీలు నివసించే ఈ గ్రామంపై కొందరు సాయుధ దుండగులు గురువారం రాత్రి 9 గంటల సమయంలో దాడి చేసి బీభత్సం సృష్టించారు. గంట సేపు విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. పలు ఇండ్లను తగలబెట్టారు. భయభ్రాంతులైన స్థానికులు ప్రాణాలు అరచేత పెట్టుకుని సమీపంలోని అడవుల్లోకి పరుగులు తీశారు. స్థానిక హెర్మోన్ ఢ్యూ ఇంగ్లీష్ జూనియర్ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న జో సాంగ్కిమ్‌ను సాయుధులు తుపాకీతో కాల్చివేశారని, అనంతరం సజీవ దహనం చేశారని ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటీఎల్ఎఫ్) తెలిపింది. కాల్పుల్లో జో సాంగ్కిమ్ తొడకు గాయమైందని, ఆమెను సజీవంగా ఇంటిలో వేసి తగలబెట్టారని ఆమె భర్త ఎన్‌గర్థన్‌సాంగ్ ఆవేదనతో చెప్పారు. దాడి, విధ్వంసం జరిగిన మాట నిజమేనని , అయితే ఎవరూ చనిపోయినట్టు సమాచారం లేదని, అయినా దీనిపై దర్యాప్తు జరుపుతామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. సజీవ దహనానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో రోజంతా వైరల్ అయింది. కాలిబూడిదైన మహిళ మృతదేహాన్ని పట్టుకుని కొందరు మహిళలు ప్రదర్శన చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహిళ మృతి చెందిందా అనేది నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ నిపుణుల బృందాన్ని గ్రామానికి పంపినట్లు అధికారులు తెలిపారు.

ఆ మహిళను సజీవ దహనం చేయడానికి ముందే నాలుగు నుంచి ఎనిమిదేండ్ల వయసున్న తమ ముగ్గురు పిల్లలను, తల్లి దండ్రులు అక్కడి నుంచి తప్పించుకున్నారు. శుక్రవారం సొంత ఇంటిలో కాలిపోయి వున్న ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఐటీఎల్ఎఫ్ తెలిపింది. ఈ దాడిలో 17 ఇళ్ల, మూడు దుకాణాలకు దుండుగులు నిప్పుపెట్టారని పేర్కొంది.. 'కాలిపోయిన అవశేషాలను' కొందరు మహిళలు మోస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 2023 మే నుంచి మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరంలో ఇప్పటివరకూ 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 60 వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ ప్రధాని ఆ రాష్ట్రాన్ని సందర్శించనేలేదు. అల్లర్లను నివారించకుండా ఆజ్యం పోస్తున్న సిఎం బీరేన్‌సింగ్‌ను మార్చే ప్రయత్నం కూడా చేయలేదు.

జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో ఆగని బీజేపీ రచ్చ



శ్రీనగర్ : ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోరుతూ చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో శుక్రవారం కూడా బీజేపీ ఎమ్మెల్యేలు తమ ఆందోళన కొనసాగించారు. 12 మంది బిజెపి ఎమ్మెల్యేలు నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకురావడంతో స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ ఆదేశాల మేరకు వారిని మార్షల్స్ బయటకు పంపారు. దీనికి నిరసనగా సభలో ఉన్న మరో 11 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆర్టికల్ 370పై తీర్మానాన్ని ఉపసంహరించుకునే వరకూ అసెంబ్లీని సాగనివ్వబోమని చెప్పారు.

టెన్త్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు 18

- ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు అవకాశం :

ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదోతరగతి వార్షిక పరీక్షల హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు గడువు ఈనెల 18 వరకు ఉన్నది. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం రూ.50తో వచ్చేనెల రెండు వరకు, రూ.200తో అదేనెల 12 వరకు, రూ.500తో 21 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని తెలిపారు. ఆయా తేదీల్లో సాధారణ సెలవులుంటే మరుసటి రోజు ఫీజు చెల్లించొచ్చని సూచించారు. విద్యార్థులు ఇతర సమాచారం కోసం www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. వచ్చేఏడాది మార్చిలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులంతా సకాలంలో ఫీజు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకూ రూ.125 ఫీజు చెల్లించాలని సూచించారు. ఫెయిలైన విద్యార్థులు మూడు సబ్జెక్టుల కంటే తక్కువుంటే రూ.110, ఎక్కువుంటే రూ.125 కట్టాలని తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు రూ.125తోపాటు రూ.60 అదనంగా చెల్లించాలని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం పట్టణాల్లో రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల కంటే తక్కువుంటే వారికి ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తరి పొలం 2.5 ఎకరాల కంటే తక్కువ, మెట్ట పొలం ఐదెకరాల్లోపు ఉంటే ఆ విద్యార్థులకు కూడా ఫీజు మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు. అయితే నిబంధనల ప్రకారం ఎంఆర్‌వో (తహశీల్దార్) ఇచ్చే ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ నిర్మాణానికి భూమిపూజ

- పాల్గొన్న ఎంఇఐఎల్ ప్రతినిధులు




నవ తెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి ఎంఇఐఎల్ శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీరాన్ పేట నెట్ జీరో వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ యూనివర్శిటీకి శుక్రవారం ఎంఇఐఎల్ డైరెక్టర్ రవి పి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జి శివ కుమార్ భూమి పూజ చేశారు. ఈ యూనివర్సిటీ భవన నిర్మాణానికి అక్టోబర్ 26న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. దీనిపై ఎంఇఐఎల్ ఎండి పివి కృష్ణా రెడ్డి, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ విఎల్‌విఎస్ఎస్ సుబ్బారావు సంతకాలు చేశారు.. ఈ భవనాలా నిర్మాణానికి ఎంఇఐఎల్ రూ.200 ఖర్చు చేయనుంది. స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణంలో భాగంగా, ప్రపంచ స్థాయి అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్స్, లైబ్రరీ, ఆడిటోరియం, అత్యాధునిక క్లాస్ రూములు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలను ఎంఇఐఎల్ ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ విద్యార్థులు, యువతకు నైపుణ్యాలని అందివ్వాలనే సంకల్పంతో ఈ బృహత్ కార్యక్రమంలో పాలు పంచుకోవడం మేఘా సంస్థకి ఎంతో గర్వ కారణంమని రవి పి రెడ్డి అన్నారు.3

13 జోన్లుగా అమరావతి

తొలిదశలో ఆరుజోన్లలో 12894 ఎకరాల అభివృద్ధి

- సీడ్ ఏరియాకు ప్రాధాన్యత
- రెండుజోన్లలో ప్రభుత్వ భవనాలు





ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారు.

అమరావతి : ఏపీ రాష్ట్ర రాజధాని నగరం అమరావతి అభివృద్ధిలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం నవ నగరాలుగా ఉన్న అమరావతి నగరాన్ని 13 జోన్లుగా ప్రభుత్వం విభజించింది. దీనిలో ఆరు జోన్లను ప్రాధాన్యత జోన్లుగా గుర్తించింది. అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్ ఏరియాను రెండు జోన్లుగా విభజించారు. మొత్తం ఆరు జోన్లలో 12,894 ఎకరాలను తొలిదశలో అభివృద్ధి చేయనున్నారు. దీనిలో అమరావతి గవర్నమెంటు కాంప్లెక్స్(ఎజిసి)కి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. . తాజాగా నిర్ణయించిన జోన్ల విధానంలో ఒకటి నుండి 12 జోన్లు ఏర్పాటు చేసి మరొక జోన్‌ను 12ఏగా పేర్కొన్నారు. నెదర్లాండ్స్ సహకారంతో కాలువలు, రిజర్వాయర్లు నిర్మించాలనుకున్న ప్రాంతమంతా ప్రాధాన్యత జోన్లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధి చేయానుకున్న జోన్లలో 1,2,3,6,7,10జోన్లు ఉన్నాయి. వీటిల్లో ఒకటీ రెండు జోన్లు అనంతవరం, శాఖమూరు పరిధిలో ఉండగా అక్కడ క్రీడా పాలసీని అమలు చేయనున్నారు. ఈ రెండు జోన్లలో కలిపి 4237.34 ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది. అలాగే మూడు, ఆరు జోన్లు శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి, లింగాయపాలెం పరిధిలో ఉన్నాయి. ఇది వాటిల్లో ప్రతిపాదిత ఎజిసి నిర్మించనున్నారు. 4241.57 ఎకరాల పరిధిలో ఈ జోన్లు విస్తరించి ఉన్నాయి. ఏడో జోన్లో లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మందడం, తాళ్లాయపాలెం, వెంకటపాలెం ఉన్నాయి. ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఇది 2060.13 ఎకరాల్లో ఉంది. పదోజోన్ పరిధిలో నీరుకొండ, ఐనవోలు, కురగల్లు ప్రాంతాలున్నాయి. ఇక్కడ రిజరాయర్లు, విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. పదో జోన్ మొత్తం 2355.52 ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది.

వీటిల్లో ఆరోజోన్ పరిధిలో పాలవాగు రిజర్వాయర్, పదోజోన్ పరిధిలో కొండవీటివాగు రిజర్వాయర్ నిర్మించనున్నారు. వీటికితోడు అమరావతి సీడ్ డెవలప్‌మెంట్ ఏరియాను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించారు. త్వరలోనే వీటికి సంబంధించి టెండర్లు పిలవనున్నారు. వీటిల్లోనే శాకమూరు చెరువును కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే నీరుకొండకు ఆనుకుని ఉన్న ప్రాంతంలో గతంలో మాస్టర్‌ప్లానులో పేర్కొన్న విధంగా పార్కులు అభివృద్ధి చేస్తామని, ఎజిసికి సమాంతరంగా రెండువైపులా పార్కులు వస్తాయని అధికారులు చెబుతున్నారు. అలాగే వాటర్‌బాడీస్ కూడా ఈ జోన్లోనే ఉన్నాయని, వాటిని వీలైనంత త్వరగా అభివృద్ధి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. వీటిల్లో ముఖ్యంగా రిజర్వాయర్ల నిర్మాణాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని, అలాగే గ్రావిటీ కెనాల్స్‌నూ పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

కుల గణనతోనే అందరికీ న్యాయం

- వైఎస్ షర్మిల

విజయవాడ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకుంటోందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. మోడీకి తోడుదొంగలుగా ఉన్న సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిల పట్ల కపట ప్రేమ చూపుతున్నారని పేర్కొన్నారు. ఎపిసిసి ఒబిసి చైర్మన్‌గా నియమితులైన శాంతి నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని జి కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగింది. డిసిసి అధ్యక్షులు గొల్లు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కుల గణన జరిపి బిసిలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కుల గణనతోనే అన్ని తరగతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పదేళ్లుగా అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్లకు మేలు చేకూర్చుతోందని, బిసిలకు మాత్రం ఏమీ చేయడంలేదని విమర్శించారు. చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరూ రాష్ట్రంలో కులగణన జరుపుతామని హామీ ఇచ్చి విస్మరించారని గుర్తు చేశారు.

జెలెన్స్కీ శాంతిని అంగీకరించాల్సి వస్తుంది

ఉక్రేనియన్ మీడియా



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ రష్యాతో పోరాటం మానేసి రష్యాతో శాంతిని కొనసాగించాలని నిర్ణయించుకుంటే ఉక్రెయిన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ కీ ప్రతిఘటించే శక్తి ఉండదని జెలెన్స్కీ కార్యాలయానికి చెందిన ఒక అధికారి ఉక్రెయిన్‌కు చెందిన స్ట్రానా వార్తా సంస్థకు తెలిపారు. వివాదాన్ని త్వరగా ముగించాలని ట్రంప్ తన ప్రచారం అంతటా వాగ్దానం చేశారు. మంగళవారంనాడు జరిగిన ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ ఓడిపోయిన తర్వాత, జనవరిలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని అమెరికాలోని పండితులు ఊహించడం ప్రారంభించారు. ట్రంప్ పరిపాలనలో ఎవరు సీనియర్ పాత్రలు పోషిస్తారనే దానిపై చాలా ఆధారపడి ఉంటుందని స్ట్రానా గురువారంనాడు రాసింది. 'రిపబ్లికన్ పార్టీలో చాలా మంది యుద్ధానికి మద్దతు ఇచ్చేవారు, అధ్యక్షుడు జో బైడెన్ కంటే కఠినమైన వాళ్ళు కూడా ఉన్నారు' అని స్ట్రానా పేర్కొంది. అమెరికా విదేశాంగ శాఖలో యుద్ధ అనుకూల రిపబ్లికన్లను, డెమోక్రాట్ అవశేషాలను ప్రక్షాళన చేయడంలో ట్రంప్ విఫలమైతే 'చిన్న వివరాలు తప్ప దాదాపు ఏమీ మారవు' అని స్ట్రానా అభిప్రాయపడింది. మాజీ సిఐఏ డైరెక్టర్ మైక్ పాంపియో వంటి హాకిష్ వ్యక్తిని విదేశాంగ కార్యదర్శిగా నియమించడం ట్రంప్ ఈ విధానాన్ని అనుసరించాలని భావిస్తున్నట్లు సూచిస్తుంది. అయినప్పటికీ, ట్రంప్ విదేశాంగ శాఖలో విధేయులను నియమించి, ఉక్రెయిన్ నాటో సభ్యత్వాన్ని నిరాకరిస్తూ సంఘర్షణను స్తంభింపజేయడానికి ప్రణాళికను ఆమోదించినట్లయితే, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ప్రణాళికను అంగీకరిస్తే, 'జెలెన్స్కీ తిరస్కరించే అవకాశం సున్నాకి దగ్గరగా ఉంటుంది' అని జెలెన్స్కీ కార్యాలయానికి చెందిన అధికారులు అనుకుంటున్నట్లు స్ట్రానా చెప్పింది. ఉక్రెయిన్ తన ప్రధాన భాగస్వామిని తిరస్కరించే స్థితిలో లేదు. ఎవరి మద్దతు లేకుండా యుద్ధాన్ని కొనసాగించడం దాదాపు అసాధ్యం అని స్ట్రానా పేర్కొంది.

జర్మన్ ప్రభుత్వ పతనం



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌ను తిరిగి కైవసం చేసుకున్న రోజునే జర్మనీలో కలహాల పాలనా కూటమి ఒక్కసారిగా విచ్ఛిన్నమైంది. భవిష్యత్ ఆర్థిక విధానాలపై బహిరంగ వివాదం సంకీర్ణ భాగస్వాముల మధ్య సంబంధాలను ఎంతగానో దెబ్బ తీశాయి. సెంటర్-లెఫ్ట్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ (ఎస్‌పిడి)కి చెందిన ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ ఎఫ్‌డిపి నాయకుడు క్రిస్టియన్ లిండ్నర్‌ను బుధవారం అర్ధరాత్రి ఆర్థిక మంత్రి పదవి నుండి తొలగించారు. ఇది ప్రభుత్వంలో సంక్షోభం ఏర్పడటానికి దారి తీసింది. జనవరిలో అవిశ్వాస తీర్మానం పెట్టాలని ప్రతిపాదించారు. ఫెడరల్ ప్రభుత్వంలో మిగిలిన ముగ్గురు ఎఫ్‌డిపి మంత్రుల్లో ఇద్దరు తమ పార్టీ నాయకుడిని అనుసరించాలని నిర్ణయించుకుని తమ రాజీనామాలను అందజేశారు. రవాణా మంత్రి వోల్కర్ విస్సింగ్ ఎఫ్ డిపి నుండి నిష్క్రమించి తాను పదవిలో కొనసాగుతానని చెప్పారు. దాంతో సోషల్ డెమోక్రాట్లు, గ్రీన్స్, లిబరల్స్ మధ్య సంకీర్ణ ఒప్పందం అధికారికంగా చరిత్రకెక్కింది. ఒక కొత్త రోడ్ మ్యాప్ ఇప్పుడు రూపుదిద్దుకుంటోంది. ఇది జర్మనీ స్థిరమైన ప్రభుత్వాన్ని ఎలా తిరిగి పొందగలదో సూచిస్తుంది.

రాబోయే వారాల్లో, మిగిలిన రెండు సంకీర్ణ భాగస్వాములు, స్కోల్జ్ ఎస్ పిడి, గ్రీన్ పార్టీ మైనారిటీ ప్రభుత్వాన్ని కొనసాగించాలని, అసంపూర్తిగా ఉన్న పనులను ముగించాలని ప్లాన్ చేస్తున్నాయి. స్కోల్జ్ పించన్ల ప్యాకేజీని ఆమోదించడం, కొత్త యూరోపియన్ యూనియన్ ఆశ్రయ చట్టాల చట్రంలో

చట్టం చేయటం, తడబడుతున్న జర్మన్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి అత్యుత్తమ సహాయ ప్యాకేజీని ఆమోదించడం గురించి మాట్లాడారు. ప్రస్తుత

సంవత్సరానికి సంబంధించిన సప్లిమెంటరీ బడ్జెట్ గురించి ఆయన ప్రస్తావించలేదు. అది లేకుండా, మైనారిటీ ప్రభుత్వానికి పనిచేసే అవకాశం తక్కువగా ఉంటుంది. స్కోల్జ్ తన బడ్జెట్‌ను ఆమోదించడానికి బుండెస్టాగ్‌లో మెజారిటీని ఎలా పొందవచ్చో అస్పష్టంగా ఉంది. ఛాన్సలర్ ఇప్పటికే సెంటర్-రైట్ క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ (సిడియు) అధినేత ఫ్రెడరిక్ మెర్జ్‌తో ప్రణాళికాబద్ధమైన చర్చలను ప్రకటించాడు. మెర్జ్ బుండెస్టాగ్‌లో అతిపెద్ద ప్రతిపక్ష సమూహానికి నాయకత్వం వహిస్తాడు. ఇందులో సిడియు, దాని బవేరియన్ సోదర పార్టీ క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సిఎస్ యు) ఉన్నాయి.

అయినప్పటికీ, కొంతమంది ప్రతిపక్ష చట్టసభ సభ్యులు త్వరగా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారు. స్కోల్జ్ తక్షణమే అవిశ్వాస తీర్మానం పెట్టాలని మెర్జ్ డిమాండ్ చేశాడు. అత్యవసరంగా ఉన్న సమస్యలను పార్లమెంటు ద్వారా ముందుకు తీసుకురావడంలో అతని సహకారం షరతుగా ఉంది.

దశ 1: అవిశ్వాస తీర్మానం అవిశ్వాస ఓటును నిర్వహించే ముందు కొత్త

సంవత్సరంలో బుండెస్టాగ్ తిరిగి సమావేశమయ్యే వరకు వేచి ఉండాలని స్కోల్జ్ ఆశిస్తున్నాడు. జర్మనీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 68 తదుపరి ఏమి జరుగుతుందో వివరిస్తుంది: బుండెస్టాగ్ సభ్యులు తనకు లేదా ఆమెకు తమ మద్దతును ప్రకటించాలని అభ్యర్థిస్తూ ఛాన్సలర్ తప్పనిసరిగా ఒక మోషన్‌ను ప్రవేశపెట్టాలి. జర్మనీ రాజ్యాంగం పార్లమెంటు ఒక నిర్ణయానికి రావడానికి ముందు 48 గంటల సంప్రదింపులను అనుమతిస్తుంది. స్కోల్జ్ లెక్క ప్రకారం జనవరి 15న ఓటింగ్ నిర్వహించబడుతుందని దీని అర్థం. స్కోల్జ్ విషయంలో చాలా మంది ఆశించినట్లుగా బుండెస్టాగ్‌లోని మెజారిటీ ఛాన్సలర్‌కు మద్దతును ఉపసంహరించుకుంటే ఇది ముందస్తు ఎన్నికలకు మార్గం సుగమం చేస్తుంది. జర్మనీ చరిత్రలో ఒక ఛాన్సలర్ బుండెస్టాగ్‌కు మద్దతు తెలపాలని పిలుపునివ్వడం ఇది ఆరవసారి. గతంలో రెండు సందర్భాల్లో మాత్రమే ఛాన్సలర్ ఓటు తర్వాత అధికారంలో కొనసాగగలిగాడు.

దశ 2: పార్లమెంటు రద్దు

బుండెస్టాగ్‌లోని మైనారిటీ మాత్రమే ఛాన్సలర్‌కు మద్దతు తెలిపిన సందర్భాల్లో, అతను లేదా ఆమె ఫెడరల్ ప్రెసిడెంట్, ప్రస్తుతం ఫ్రాంక్- వాల్టర్ స్టెయిన్‌మీర్ పార్లమెంటును రద్దు చేయాలని ప్రతిపాదించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో సుస్థిర ప్రభుత్వానికి ఎలాంటి సాధ్యావకాశాలు లేవని దేశాధినేత కూడా చూసినట్లయితే, అతను లేదా ఆమెకు పార్లమెంటును రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు మార్గం సుగమం చేయడానికి 21 రోజుల సమయం ఉంది. ఈ సమయంలో, జర్మనీ యొక్క ప్రాథమిక చట్టంలోని ఆర్టికల్ 39 అమలులోకి వస్తుంది. ఇది పార్లమెంటును రద్దు చేసిన 60 రోజులలోపు కొత్త ఎన్నికలను నిర్వహించాలని పేర్కొంది.

దశ 3: ముందస్తు ఎన్నికలు

స్కోల్జ్ అనుకుంటున్నట్టుగా ఈ ఘటనలు జరిగితే జర్మన్‌లు మార్చిలో కొత్త పార్లమెంటును ఎన్నుకుంటారు. అవిశ్వాస తీర్మానం జరిగిన రోజునే ఫెడరల్ ప్రెసిడెంట్, స్టెయిన్‌మీర్ బుండెస్టాగ్‌ను రద్దు చేస్తే ఎన్నికలకు తాజా తేదీ మార్చి 16 అవుతుంది.

చాలా రోజులుగా బెర్లిన్‌లోని రాజకీయ ప్రతినిధులు మార్చి 1 లేదా మార్చి 9 నాటికి ఎన్నికలు నిర్వహించవచ్చా అని ఊహాగానాలు చేస్తున్నారు. ప్రతిపక్షనేత మెర్జ్‌కు తనదైన మార్గం ఉంటే, జర్మన్‌లు ఇప్పటికే జనవరిలో ఎన్నికలకు వెళ్లవచ్చు.

ఇటీవలి ఎన్నికల చట్టానికి చేసిన సంస్కరణలను అనుసరించి జరిగే మొదటి ఎన్నికలు ఇవే అవుతాయి. ఇది రాబోయే బుండెస్టాగ్‌ను 733 నుండి 630 మంది సభ్యులకు పరిమితం చేస్తుంది.

దశ 4: కొత్త ప్రభుత్వం

జర్మనీ తదుపరి పార్లమెంట్ చాలా భిన్నమైన కూర్పును కలిగి ఉంటుందని తాజా సర్వేలు సూచిస్తున్నాయి. ఇటీవల తొలగించబడిన ఎఫ్‌డిపి పార్లమెంటులో కొనసాగడానికి అవసరమైన 5 శాతం ఓట్లను పొందగలదని అంచనా. చాలా మంది పోల్‌స్టర్‌లు ప్రస్తుతం సిడియు-సిఎస్‌యు, ఎస్‌పిడి ల మధ్య మహాకూటమికి అవకాశం ఉందని భావిస్తున్నారు. 2021 ఎన్నికల తరువాత, ఎన్నికైన పార్టీలకు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 71 రోజులు పట్టింది. తదుపరి ప్రభుత్వం కూడా ఒక ఒప్పందానికి రావడానికి వారాలు పట్టినా ఆశ్చర్యం లేదు.

బిజినెస్

ఎస్‌బీఐ ఫలితాలు ఆకర్షణీయం

- క్యూ2లో నికర లాభాల్లో 28 శాతం వృద్ధి
- నికర వడ్డీ ఆదాయం రూ.41,620 కోట్లు
- తగ్గిన మొండి బాకీలు



ముంబయి : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28 శాతం వృద్ధితో రూ.18,331 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ.15,500 కోట్ల లాభాలు ప్రకటించే అవకాశం ఉందని వచ్చిన అంచనాలకు.. మించి మెరుగైన ఫలితాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14,330 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ2లో రూ.39,500 కోట్ల ఎస్‌బిఐ ప్రకటించింది.

గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ స్థూల రుణాలు 15 శాతం పెరిగి రూ.39.2 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ.51.17 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ2లో వ్యక్తిగత రుణాలు 13.66 శాతం పెరిగి రూ.7,64,141 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ డిపాజిట్లు 4.24 శాతం వృద్ధితో రూ.19,65,899 కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.13 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికం ముగింపు నాటికి 2.55 శాతం ఎన్‌పీఏలు నమోదయ్యాయి. ఇదే సమయంలో 0.57 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతానికి తగ్గాయి. పారు బకాయిల కోసం రూ.4,506 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రుణాల్లో 14-16 శాతం వృద్ధి ఉండొచ్చని ఎస్‌బిఐ చైర్మెన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. అయితే డిపాజిట్లలో మాత్రం 10-11 శాతం పెరుగుదల ఉండొచ్చని.. ఇంతక్రితం ఈ అంచనా 12-13 శాతంగా ఉందన్నారు. కార్పొరేట్ల రుణాల్లో తగ్గుదల ఉండొచ్చని శెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌సెక్యూర్డ్ రుణాల్లోనూ మందగింపు చోటు చేసుకోవచ్చన్నారు.

ఎల్ఐసీకి రూ.7621 లాభాలు



- రూ.55.39 లక్షల కోట్లకు ఆస్తులు

న్యూఢిల్లీ : దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.7,621 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.7,925 కోట్ల లాభాలు నమోదు చేసింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ2 లాభాల్లో 4 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర ప్రీమియం ఆదాయం మాత్రం 11 శాతం పెరిగి రూ.1.19 లక్షల కోట్లకు ఎగిసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1.07 లక్షల కోట్ల ప్రీమియం ఆదాయం చోటు చేసుకుంది.

గడిచిన క్యూ2లో పెట్టుబడులపై ఆదాయం 16 శాతం పెరిగి రూ.1.08 లక్షల కోట్లుగా ఉంది. ఇది గతేడాది క్యూ2లో రూ.93,942 కోట్లుగా నమోదయ్యింది. క్రితం సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ తొలి ఏడాది ప్రీమియం ఆదాయం 12 శాతం పెరిగి రూ.11,201 కోట్లకు చేరగా.. గతేడాది ఇదే కాలంలో రూ.9,988 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మొత్తంగా 91.70 లక్షల వ్యక్తిగత పాలసీలను విక్రయించింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ఎల్ఐసీ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) ఆస్తులు 17 శాతం వృద్ధితో రూ.55.39 లక్షల కోట్లకు చేరింది.

హల్దీరామ్ భుజియావాలాలో పాంటోమత్ పెట్టుబడులు

హైదరాబాద్ : కోల్‌కతాకు చెందిన హల్దీరామ్ భుజివాలా లిమిటెడ్ రూ.235 కోట్ల నిధులు సమీకరించినట్లు వెల్లడించింది. పాంటోమత్ భారత్ వాల్యూ ఫండ్ (బివిఎఫ్) మైనారిటీ వాటా కోసం కంపెనీలో పెట్టుబడి పెట్టినట్లు పేర్కొంది. హల్దీరామ్ భుజివాలా లిమిటెడ్ తన ఉత్పత్తులను ప్రభుజీ బ్రాండ్ క్రింద విక్రయిస్తోంది.

సెల్లెకార్ గాడ్జెట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా కరీనా కపూర్




హైదరాబాద్ : కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థ సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ తన స్మార్ట్ టీవీకి బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటీ కరీనా కపూర్ ఖాన్‌ను నియమించుకుంది. ఈ ఒప్పందం సంస్థ విస్తరణ వ్యూహంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుందని పేర్కొంది. కరీనాకు దేశవ్యాప్తంగా ఉన్న గుర్తింపు వినియోగదారులతో బ్రాండ్ అనుబంధాన్ని మరింతగా పెంచుకోడానికి దోహదం చేయనుందని.. దీంతో స్మార్ట్ టీవీ మార్కెట్లో తమ ఉనికిని బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ కంపెనీ పేర్కొంది.

ఎన్‌సీడీలతో రూ.70 కోట్ల సమీకరణ : స్టాండర్డ్ క్యాపిటల్

హైదరాబాద్ : బ్యాంకింగేతర విత్త సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) అయినా స్టాండర్డ్ కాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ నాన్ కన్వర్టేబుల్ డిబెంచర్లు (ఎన్‌సీడీ)లను జారీ చేయడం ద్వారా రూ.70 కోట్ల నిధులు సమీకరించినట్టు తెలిపింది. ఇందుకోసం రూ.1 లక్ష ముఖ విలువ కలిగిన 7000 ఎన్‌సీడీలను జారీ చేసినట్లు వెల్లడించింది. ప్రయివేటు ప్లేస్‌మెంట్ ద్వారా రూ.500 కోట్ల నిధుల సమీకరణకు ఇటీవల ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

అల్లు అర్జున్‌తో థమ్స్ అప్ భాగస్వామ్యం



న్యూఢిల్లీ : శీతల పానియాల బ్రాండ్ థమ్స్‌అప్ హీరో అల్లు అర్జున్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఆయనతో కలిసి ప్రత్యేక టీజర్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. అల్లు అర్జున్ అపారమైన అభిమానుల ఫాలోయింగ్‌ను ఆకర్షించడంతో పాటు, సాహసం వినియోగదారులతో థమ్స్ అప్ కనెక్ట్ అవ్వడానికి టీజర్ సహాయపడుతుందని కోకా కోలా ఇండియా ప్రతినిధి సుమేలీ ఛటర్జీ పేర్కొన్నారు.

తగ్గిన టాటా మోటార్స్ లాభాలు

ముంబయి : దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 11.18 శాతం తగ్గుదలతో రూ.3,343 కోట్ల లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.3,764 కోట్ల నికర లాభాలు సాధించింది. గడిచిన క్యూ2లో కంపెనీ రెవెన్యూ 3.5 శాతం తగ్గి రూ.1,01,450 కోట్లుగా చోటు చేసుకుంది. వాణిజ్య వాహన అమ్మకాల రెవెన్యూలో 13.9 శాతం తగ్గుదల చోటు చేసుకుంది.

దేశంలోని పవిత్ర ఆలయాలను ప్రత్యేక రాష్ట్రాలుగా చేయమంటారా?

- కెఎ పాల్ పిటీషన్‌పై సుప్రీం కీలక వ్యాఖ్యలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని పవిత్ర ఆలయాలైన కేదార్‌నాథ్, పూరి, రామేశ్వరం, ఇతర పుణ్యక్షేత్రాలను ప్రత్యేక రాష్ట్రాలుగా చేయమంటారా? అని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అలా చూస్తే నాలుగు పవిత్ర ఆలయాలున్న మహారాష్ట్రను నాలుగు రాష్ట్రాలుగా చేయాల్సి వస్తుందని అభిప్రాయపడింది. హిందువులు పవిత్ర పుణ్యక్షేత్రంగా భావించే తిరుమల తిరుపతిని కేంద్ర పాలిత ప్రాంతం, టీటీడీకి స్వయం ప్రతిపత్తి హోదా కల్పించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

మీసేవా ఉద్యోగులకు కనీస వేతనాలివ్వాలి

- వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి : మంత్రి శ్రీధర్‌బాబుకు మీసేవా ఎంప్లాయిస్ యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మీసేవా ఉద్యోగులకు కనీస వేతనాలివ్వాలని తెలంగాణ మీ-సేవ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఐటీ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఆయన వినతిపత్రం అందజేశారు. ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన అనేక సేవల వల్ల మీసేవా ఉద్యోగులపై పనిభారం పెరుగుతున్నదని చెప్పారు. అయినా, ఉద్యోగులు పట్టుదలతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు. అలాంటి ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం సరిగాదన్నారు. వారికి వెంటనే కనీస వేతనాలు ఇవ్వడంతో పాటు 2024 బోనస్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. సెప్టెంబర్ నెలలో మీసేవా ఉద్యోగులకు ఇచ్చిన పేస్లిప్‌లో పీఎఫ్ నెంబర్ వివరాలను పేర్కొనలేదనీ, పూర్తి వివరాలతో కూడిన పేస్లిప్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మీసేవా ఉద్యోగులకు రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 19న డ్యూటీలో ఉంటూ ప్రమాదానికి గురైన సంతోష్‌నగర్ మీసేవా సెంటర్ మేనేజర్ స్వరూపకు ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు.

నా అరెస్ట్ కోసం రేవంత్ రెడ్డి ఉవ్విళ్లూరుతున్నారు

- సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవి?
- మేఘా కృష్ణారెడ్డిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టే దమ్ముందా : కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన అరెస్ట్ కోసం ఉవ్విళ్లూరుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకిశాల ఘటనలో తనను టార్గెట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవి..?' అంటూ ఒక పత్రికలో వచ్చిన వార్తను ఆయన శుక్రవారం తన ట్వీట్‌లో జత చేశారు. తన అరెస్ట్ కోసం చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, సుంకిశాల ఘటనలో మేఘా కృష్ణారెడ్డిని బ్లాక్‌లిస్ట్ చేయడానికి దమ్ముందా..? అని ప్రశ్నించారు. ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌నీ, తన ఈస్ట్ ఇండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసేయడానికి దమ్ముందా..? చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యమంత్రి 'మేఘా'కు గులాంగిరీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అరెస్టులను ఖండిస్తున్నా: కేటీఆర్

సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పాదయాత్ర నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఈ అరెస్ట్‌ల ను ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతిసారి తమ పార్టీ నేతలను ముందస్తు అరెస్ట్‌లు, హౌస్ అరెస్ట్‌ల పేరుతో నిర్బంధానికి గురి చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే తమ నేతల హక్కుని ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. ఎన్ని నిర్బంధాలకు గురి చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై, హామీల అమలు వైఫల్యంపై నిరంతరం ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిర్బంధంలోకి తీసుకున్న తమ పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

అమోయ్‌కుమార్ కేసులో డీజీపీని కలిసిన ఈడీ అధికారులు

నవతెలంగాణ -ప్రత్యేక ప్రతినిధి

సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై విచారణ జరుపుతున్న ఈడీ అధికారులు శుక్రవారం రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కలిశారు. జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలో డీజీపీని కలిసిన వారు... అమోయ్ కుమార్ రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్‌గా ఉన్న సమయంలో భూదాన యజ్ఞ బోర్డుకు సంబంధించిన భూముల్లో కొన్నింటికి అక్రమంగా బదలాయించి, అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై తాము ఇప్పటి వరకూ జరిపిన విచారణ గురించి డీజీపీకి వివరించారు. అదే సమయంలో ఈ కుంభకోణంలో మరో నలుగురు నుంచి ఐదుగురి వరకు సీనియర్ అధికారుల భాగస్వామ్యం కూడా బయటపడిందనే విషయాన్ని వారు డీజీపీకి తెలిపారు. అయితే ఆయా అధికారులకు నోటీసులు పంపినా స్పందించకపోవటం వల్ల తాము తదుపరి జరిపే దర్యాప్తునకు పోలీసు సహకారాన్ని అందించాల్సిందిగా కోరారు. అందుకు జితేందర్ తన సమ్మతిని తెలిపినట్టు సమాచారం. కాగా అమోయ్ కుమార్ కేసులో మరికొందరు సీనియర్ అధికారుల పాత్ర ఉందంటూ ఈడీ అధికారులు తేల్చటంతో రాష్ట్రంలోని సీనియర్ ఆఫీసర్లలో కలకలం రేగుతోంది. ఈడీ పంజా తదుపరి ఎవరిమీద పడనుందోనన్న ఆందోళనలో అప్పటి అధికార వర్గాలు ఉన్నాయి.

ఇంటర్ బోర్డు ప్రభుత్వ పరిధిలో ఉందా...

- ప్రయివేటు వ్యక్తుల కనుసన్నల్లో పనిచేస్తోందా?
- క్వశ్చన్ బ్యాంకు లేకుండా ప్రశ్నాపత్రాలతో తప్పులు దొర్లే ప్రమాదం : ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్వశ్చన్ బ్యాంకు ప్రమేయం లేకుండానే ఇంటర్ వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలను రూపకల్పన చేస్తున్నారని ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్ పి మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాలతో10 మార్కులు, ఐదు మార్కులు, రెండు మార్కుల ప్రశ్నలు ఇలా అన్నింటికీ సంబంధించి రూ.కోట్ల ఖర్చుతో నిపుణుల ద్వారా క్వశ్చన్ బ్యాంక్ తయారు చేయించారని పేర్కొన్నారు. ఐదేండ్ల నుంచి దీని ద్వారానే ప్రశ్నాపత్రాలు తయారు చేయిస్తున్నారని వివరించారు. తద్వారా ప్రశ్నాపత్రాలు పారదర్శకంగా ఉండటమే కాకుండా జవాబులు రాసే విద్యార్థులకు మూల్యాంకనం చేసే అధ్యాపకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా సక్రమంగా కొనసాగుతున్నదని తెలిపారు. ఇంటర్ బోర్డు రెండురోజుల క్రితం ప్రారంభించిన పరీక్షా పత్రాల రూపకల్పనలో క్వశ్చన్ బ్యాంక్ కనిపించడం లేదని వివరించారు. అది మాయమైందా? లేక దానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ సమస్యలైమైనా వచ్చాయా?అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని గుట్టుగా ఉంచి మ్యానువల్‌గా ప్రశ్నాపత్రాలను తయారు చేయాలంటూ బోర్డు అధికారుల నుంచి ఆదేశాలు రావడం వల్ల రెండు రోజులుగా తయారవుతున్న ప్రశ్నా పత్రాలు మ్యానువల్‌గా రూపొందించారనే విషయం బయటకొచ్చిందని తెలిపారు. క్వశ్చన్ బ్యాంక్ లేకుండా ప్రశ్నాపత్రాలు తయారు చేస్తే అక్షరదోషాలు ప్రశ్నల నెంబర్లు తారుమారవ్వడమే కాకుండా రెండు మార్కుల ప్రశ్న బదులు పది మార్కుల ప్రశ్నలు ఇచ్చే అవకాశముందని పేర్కొన్నారు. అనేక రకాల తప్పులు దొర్లే ప్రమాదముందని తెలిపారు. ఇంటర్ బోర్డు ప్రభుత్వ పరిధిలో పనిచేస్తోందా లేక ప్రయివేట్ వ్యక్తుల కనుసన్నల్లో పనిచేస్తోందా.?అనే అనుమానం కలుగుతోందని తెలిపారు. ప్రశ్నాపత్రాల రూపకల్పన ప్రక్రియ ఇంటర్ బోర్డు కార్యదర్శి స్వీయ పర్యవేక్షణలో జరగాలని వివరించారు. కానీ రెగ్యులర్ కార్యదర్శి లేరనీ, ఇన్‌చార్జీ కార్యదర్శి ఎన్నికల విధుల్లో ఉన్నారనీ, సీవోఈ లేరనీ, జాయింట్ సెక్రెటరీ (ఎగ్జామ్స్) పోస్టును నామమాత్రంగా ఒక వ్యక్తికి ఇచ్చారని తెలిపారు.

కార్యదర్శి లేని సమయంలో హడావుడిగా ప్రశ్నాపత్రాలు రూపొందించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. దీని వెనకాల ఎవరి స్వార్థ ప్రయోజనాలున్నాయనే విషయం తెలియాలని పేర్కొన్నారు. ఇంటర్ బోర్డుకు కొత్త కార్యదర్శి వస్తే తమ ఆటలు సాగబోవని తెలిసి హడావుడిగా నిర్ణయాలు తీసుకుని ప్రయివేట్ కళాశాలల ప్రయోజనాలకు పట్టం కట్టాలని కొందరు స్వార్థపూరిత అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇంటర్ విద్య పరిణామాలపై ప్రభుత్వం దృష్టి సారించి తగు చర్యలు వెంటనే చేపట్టకపోతే రాబోయే కాలంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రజారోగ్యంపై అశ్రద్ధ

వైద్యారోగ్య మంత్రుల ఇలాకాలో నిర్లక్ష్యం

- నిధుల్లేక నిలిచిన భవనాల నిర్మాణం
- గతంలో రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు
- వ్యయం పెరగడంతో అదనంగా రూ.7 లక్షలకు ప్రతిపాదనలు
- ఏడాది కావస్తున్నా నిధులివ్వని సర్కార్
- 124 ఆరోగ్య ఉప కేంద్ర భవనాలు మంజూరు
- జాతీయ ఆరోగ్య మిషన్ అభాసుపాలు
- 44 చోట్ల పనులు ప్రారంభించలే.. 22 చోట్ల స్థలం సమస్య

ప్రజారోగ్యం పట్ల పాలకులు అశ్రద్ధ చూపుతున్నారు. ఆరోగ్య సంరక్షణా రంగాన్ని బలోపేతం చేయాలనే జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) లక్ష్యాన్ని పాలకులు నీరుగారుస్తున్నారు. తీవ్రమైన వైద్య సమస్య తలెత్తితే ఎదుర్కొనేంత బలంగా మన ఆరోగ్య సంరక్షణ రంగం లేదనేది కరోనా తరుణంలో తేలింది. ప్రాథమిక దశలోనే వ్యాధుల్ని గుర్తించడం, సరైన వైద్య సేవలందించడం కోసం జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం)ను ప్రారంభించారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలకు స్వంత భవనాల్ని నిర్మించేందుకు గత ప్రభుత్వంలో నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులు పెరిగిన నిర్మాణ వ్యయానికి సరిపోకపోవడంతో పనులు టెండర్ల దశలోనే ఆగిపోయాయి. కొన్ని చోట్ల పనులు షురూ చేసినా పైసలు చాలక కాంట్రాక్టర్లు వదిలేశారు. దాంతో సవరించిన అంచనాలతో ఒక్కో భవనానికి అదనంగా రూ.7 లక్షల ఇవ్వాలని ప్రతిపాదనలు పంపి ఏడాది కావస్తున్నా సర్కార్ పైసలియ్యకపోవడంతో ఉప కేంద్రాల భవనాల నిర్మాణం ఎక్కడేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలకు స్వంత భవనాల్లేక అద్దె కొంపల్లో నిర్వహిస్తున్నారు. వీటికి సొంత భవనాలు నిర్మించాలని ప్రజలు పదే పదే ఆందోళనలు చేశారు. దాంతో గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాలకు భవనాల్ని మంజూరు చేశారు. అందోల్ నియోజకవర్గంలో 29, పటాన్‌చెరు పరిధిలో 26, జహీరాబాద్‌లో 25, నారాయణఖేడ్‌లో 13, సంగారెడ్డిలో 22, హత్నూర మండలంలో 9 ఆరోగ్య ఉప కేంద్రాలకు భవనాలు మంజూరు చేశారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున రూ.24.80 కోట్ల నిధుల్ని మంజూరు చేశారు. ఇందులో 85 ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల్ని పంచాయతీరాజ్ శాఖకు అప్పజెప్పారు. తెలంగాణ ప్రభుత్వ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ (టీజీఎంఎస్ఐడీసీ)కు 9 భవనాలు అప్పజెప్పారు.

అదే విధంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య సభ్యులకు 30 భవనాల పనుల్ని కేటాయించారు. మూడు ప్రభుత్వ శాఖల పరిధిలో భవనాల నిర్మాణం చేయాల్సి ఉండగా ఏ శాఖ పరిధిలోనూ భవనాలు పూర్తికాలేదు.

రెండేండ్లుగా నిధుల్లేక నిలిచిన పనులు

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం)లో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల నిర్మాణానికి సరిపడా నిధుల్లేక పనులు నిలిచిపోయాయి. సంగారెడ్డి జిల్లాలో 124 భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేశారు. రెండేండ్ల క్రితం ఉన్న నిర్మాణ వ్యయాన్ని బట్టి నిధులిచ్చారు. అంచనాల తయారీ, ప్రభుత్వం మంజూరు చేసే ప్రక్రియ, టెండర్ల దశ ఆలస్యం కావడంతో నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. ముఖ్యంగా సిమెంట్, ఐరన్, ఇసుక, కలప, కలర్స్, లేబర్ పేమెంట్స్ విపరీతంగా పెరిగాయి. దాంతో మొదట్లో మంజూరైన రూ.20 లక్షలకు టెండర్లు వేసి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనుల్ని చేయడం మానేశారు. కొందరు పనులు చేసినా పూర్తి కాలేదు. అందోల్ నియోజకవర్గంలో 29 భవనాలకు 11 చోట్ల మాత్రమే పనులు ప్రారంభించారు. 14 చోట్ల పనులు షురూ కాలేదు. నాలుగు చోట్ల స్థల సేకరణ కాలేదు. జహీరాబాద్ నియోజకవర్గంలో 25 భవనాలకు కేవలం 6 చోట్లనే పనులు ప్రారం భించగా 14 చోట్ల తట్టెడు మట్టితీయలేదు. 5 చోట్ల స్థలం దొరక లేదు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 13 భవనాలకు 8 చోట్ల పనులు ప్రారంభిం చినా ఎక్కడా పూర్తవ్వలేదు. 4 చోట్ల పనులు మొదలు కాలేదు. ఒక చోట స్థలమే దొరకలేదు. పటాన్‌చెరు నియో జకవర్గంలో 26 భవనాలు మంజూరవ్వగా 12 చోట్ల పనులు వివిధ దశల్లో నిలిచాయి. ఒక్కటి మాత్రమే పూర్తయింది. 9 చోట్ల స్థల సేకరణ కాకపోగా 5 చోట్ల పనులు ప్రారంభించలేదు. సంగారెడ్డి నియోజకవర్గంలో 22 మంజూ రవ్వగా 16 చోట్ల పనులు ప్రారంభించగా ఒక్కటి మాత్రమే పూర్తయింది. మరో మూడు చోట్ల స్థల సమస్య ఉండగా రెండు చోట్ల పనులు ప్రారంభిం చలేదు. హత్నూర మండలంలో 9 భవనాలకు రెండు పూర్తవ్వగా ఏడు చోట్ల జాడలేవు. జిల్లా వ్యాప్తంగా 124 భవనాలకు 54 చోట్ల పనులు వివిధ దశల్లో ఉండగా 44 చోట్ల పనులు ప్రారంభించలేదు. 22 చోట్ల భూమి లభ్యతలేక స్థల సేకరణ ఆగింది. నాలుగు మాత్రమే భవనాలు పూర్తయ్యాయి. గతంలో ఇదే జిల్లా నుంచి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిం చారు. ప్రస్తుత ప్రభుత్వంలోనూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా సంగారెడ్డి జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మంత్రి దామోదర్ నియో జకవర్గంలోని ఆందోల్ మండలంలో 9 భవనాలు మంజూరవ్వగా మూడు చోట్ల భూమి పూజ చేసి వదిలేశారు. జహీరాబాద్ మండలంలోని మల్‌చెల్మ, బూచిపల్లి, కోహీర్ మండలం కవేలి, దిగ్వాల్, ఖానాపూర్, మనూరు, పటాన్‌చెరు ప్రాంతాల్లో స్థలాల్లేని పరిస్థితి ఉంది.

అదనపు నిధులు ప్రతిపాదనలకే పరిమితం

ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల నిర్మాణం కోసం అదనంగా నిధులు మంజూరు చేయాలని జెడ్పీలో చేసిన తీర్మానం ప్రతిపా దనలకే పరిమితమైంది. ఆరోగ్య ఉప కేంద్రం ఒక్కో భవనానికి మంజూరైన రూ.20 లక్షలు సరిపోవట్లేదని జెడ్పీటీసీ, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల, జిల్లా పరిషత్ సమావేశాల్లో వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు విన్నవిం చారు. చివరి జెడ్పీ సమావేశంలో ఈ సమస్యపై చర్చ జరిగిన సందర్భంగా ప్రతి పాదన మేరకు ఒక్కో భవనానికి అదనంగా రూ.7 లక్షలు మంజూరు చేయాలని పంచా యతీరాజ్ శాఖ అంచనాలు తయారు చేసి నివేదిక సమర్పిం చాలని మంత్రి ఆదేశించారు. 124 భవనా లకు రూ.7 లక్షల చొప్పున రూ.8.68 కోట్ల నిధులు మంజూరు కావాలి. ఈ అంచ నాల నివేదికను డీఎంహెచ్ఓకు అక్కడి నుంచి.. కలెక్టర్ అప్రూవల్‌తో ఫైనల్ చేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. అయినా ఇంత వరకు నిధులు మంజూరు కాలేదు. అదనపు నిధులు మంజూరైతే తప్ప భవనాల నిర్మాణ పనులు కొనసాగని పరిస్థితి ఉంది. కొందరు కాంట్రాక్టర్లు బిల్లులు వస్తాయన్న ఆశలో పనులు చేస్తున్నా అవి పూర్తయ్యే పరిస్థితి లేదు.

20 చోట్ల పనులు జరుగుతున్నవి

ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల పనులు 20 చోట్ల వివిధ దశల్లో ఉన్నాయి. అదనపు నిధుల కోసం అంచనాలు వేసి కలెక్టర్‌కు నివేదిక పంపాం. కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించాం. నిధులు రాగానే మిగతా పనులు వేగంగా పూర్తవుతాయి.

-జగదీశ్, పంచాయతీరాజ్ ఈఈ

భద్రకాళి పూడికతీత పనులను

మత్స్యకారులు అడ్డగింత

- ప్రత్యామ్నాయ మార్గాలు చూపుతామన్న అధికారుల హామీతో ఆందోళన విరమణ
- ఆరునెలల్లో పూర్తిచేస్తాం : అధికారులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని కాకతీయుల కాలం నాటి భద్రకాళి చెరువులో పూడికతీత పనులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం చెరువు మత్తడిని తొలగించేందుకు వెళ్లిన మత్స్య, ఇరిగేషన్ శాఖ అధికారులను మత్స్యకారులు అడ్డుకున్నారు. సుమారుగా రెండు గంటలపాటు వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పులి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుస మల్లేశం మాట్లాడుతూ.. భద్రకాళి చెరువులో చేపల పెంపకాన్ని ఆధారం చేసుకుని 450 మత్స్యకారుల కుటుంబాలు బతుకుతున్నారని అన్నారు. చెరువులో నీళ్లు తొలగిస్తే మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి లేకపోవడంతో రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపిన తర్వాతనే భద్రకాళి చెరువులో నీళ్లను తొలగించాలని అధికారులకు విన్నవించారు. ఈ క్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, ఇరిగేషన్ ఏఈఈ రాధిక ఆందోళన తెలుపుతున్న వారితో చర్చలు జరిపారు. ఆరు నెలల్లో పూడికతీత పనులు పూర్తిచేసి చెరువులో చేపలను పెంచుకోవడానికి అవకాశం కల్పిస్తామని, ప్రత్యామ్నాయ మార్గాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వారు తెలపడంతో ఎట్టకేలకు మత్స్యకారులు భద్రకాళి చెరువు నీళ్లను తొలగించడానికి ఒప్పుకున్నారు. కాగా, ఆరు నెలల్లో పుడిక పనులను పూర్తి చేయకుంటే 450 మత్స్యకారుల కుటుంబాలతో మత్స్యశాఖ అధికారి కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.



ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తాం : జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి

భద్రకాళి చెరువును ఆధారం చేసుకుని మత్స్యకారులు బతుకుతున్నారని, ఈ విషయాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భద్రకాళి చెరువు నీళ్లను తొలగించే విషయం గురించి ఎప్పటికప్పుడు సంఘం నాయకులకు తెలియజేస్తున్నామని చెప్పారు. వారికి ఎలాంటి నష్టం జరగకుండా చూసుకుంటామని అన్నారు. చెరువుల నుంచి నీళ్లను తొలగిస్తున్న క్రమంలో చేపలు బయటికి పోకుండా అడ్డుగా ఇనుప జాలీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

క్రమానుసారంగా నీళ్ల తొలగింపు

ఎన్నో ఏండ్ల నుంచి పేరుకుపోయిన మట్టి సుమారు రెండు మీటర్ల లోతు ఉందని ఇరిగేషన్ ఏఈఈ రాధిక అన్నారు. ఒకేసారి తొలగించడం వల్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలనీలకు నీళ్లు చేరి ఇబ్బందులు పడతారని, అందుకే క్రమానుసారంగా నీళ్లను తొలగిస్తామని చెప్పారు. నీళ్లు పూర్తిగా తొలగించిన 15 రోజులకు పూడికతీత మట్టిని తొలగిస్తామని అన్నారు. ఆరు నెలల్లోపు పూడికతీత పనులను పూర్తి చేస్తామని అన్నారు.

-ఇరిగేషన్ ఏఈఈ రాధిక

ఏసీబీ వలలో ఎస్ఐ

- స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు రూ.20 వేలు లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధిత రైతు



నవతెలంగాణ-వర్ని

ఓ వ్యక్తితో జరిగిన గొడవలో రైతుపై కేసు నమోదు కాగా.. స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్ఐ ఆ రైతు వద్ద రూ.20వేలు లంచం డిమాండ్ చేశాడు. దాంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. రైతు నుంచి ఎస్ఐ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోటయ్య క్యాంప్ కాలనీకి చెందిన నాగరాజు అనే రైతుకు ఈ నెల 4న ఓ వ్యక్తితో గొడవ జరిగింది. అదే రోజు నాగరాజుపై వర్ని పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. దాంతో స్టేషన్ బెయిల్ కావాలంటే రూ.50 వేలు చెల్లించాలని వర్ని ఎస్ఐ కృష్ణ కుమార్ డిమాండ్ చేశారు. అంత డబ్బులు ఇవ్వడం తనకు సాధ్యం కాదని ఆ రైతు చెప్పడంతో రూ.20 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ విషయమై బాధిత రైతు నాగరాజు ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. కాగా శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణకుమార్ నాగరాజు వద్ద రూ.20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు ఎస్ఐని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు. రైతు నుంచి లంచం తీసుకుంటూ ఎస్ఐ పట్టుపడటంతో జిల్లా పోలీస్ శాఖలో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.

కేసులకు బీఆర్ఎస్ భయపడదు

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం బనాయించే కేసులకు బీఆర్ఎస్ పార్టీ భయపడబోదని ఆ పార్టీ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు డా.ఎర్రోళ్ల శ్రీనివాస్, మేడె రాజీవ్‌సాగర్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బిల్డర్లను, వ్యాపారులను బ్లాక్‌మెయిల్ చేసి సంపాదించిన డబ్బును రేవంత్ సర్కారు ఏఐసీసీకి పంపిస్తున్నదని ఆరోపించారు. మెఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. కులగణన సర్వేలో అవసరం లేని సమాచారం అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సీఎం రేవంత్‌రెడ్డికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు.

ప్రజావాణికి 471 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 471 దరఖాస్తులు అందాయి. బీసీ సంక్షేమ శాఖకు 156, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు87, విద్యుత్ శాఖకు 75, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50, ప్రవాసీ ప్రజావాణికి 04, ఇతర శాఖలకు 99 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మానసిక వికలాంగురాలిపై అఘాయిత్యం

- ముగ్గురు అరెస్టు
- ఢిల్లీలో గత నెలలోనే దారుణం
- తాజాగా వెల్లడించిన పోలీసులు



న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో గత నెలలో ఒక మానసిక వికలాంగురాలిపై సామూహిక అత్యాచారం జరగ్గా, ఈ కేసు వివరాలను పోలీసులు తాజాగా వెల్లడించడం వివాదాస్పదంగా మారింది. డిసిపి (సౌత్‌ఈస్ట్) రవికుమార్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 11 తెల్లవారు జామున సరాయ్ కాలే ఖాన్ గ్రామంలో స్పృహలేని స్థితిలో, అర్ధనగ్నంగా పడిఉన్న మహిళను పోలీసులు గుర్తించారు. వెంటనే ఆమెను ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి ఆమెపై ముగ్గురు వ్యక్తులు గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డరని తెలిపారు. అదే రోజున బిఎన్ఎస్ సెక్షన్ 70(1), 115 కింద కేసు నమోదు చేశారు. అయితే ఆమె మానసిక పరిస్థితి కారణంగా కేసు విచారణ పోలీసులకు కష్టంగా మారింది. దీంతో 'అదృశ్యమైన వ్యక్తుల జాబితా' ఆధారంగా విచారణ ప్రారంభించారు. ఈ జాబితా ఆధారంగా బాధిత మహిళను ఒడిషాలోని పూరీకి చెందిన వ్యక్తిగా, . జూన్ 9 నుంచి ఆమె ఇంటి నుంచి అదృశ్యమైనట్లు గుర్తించారు. అలాగే మరోవైపు ఎయిమ్స్ అధికారుల అనుమతితో ఒక మహిళా పోలీసు అధికారి బాధిత మహిళకు కేర్ టేకర్‌గా, ఒడిషాకే చెందిన మరో మహిళ నర్స్‌గానూ చేరారు. వీరు బాధిత మహిళ నుంచి కొన్ని వివరాలు సేకరించారు. తనపై ఒక ఆటోడ్రైవర్, నడవలేని ఒక వ్యక్తి తనపై అత్యాచారం చేశారని బాధిత మహిళ వీరికి తెలిపింది. ఈ వివరాల ఆధారంగానూ పోలీసులు విచారణ కొనసాగించారు. మే 9న ఢిల్లీకి వచ్చిన బాధిత మహిళ, మానసిక పరిస్థితి కారణంగా వీధుల్లో తిరిగేది. ఇలాంటి స్థితిలో అక్టోబర్ 10 రాత్రి ఆమెపై ప్రమోద్‌కుమార్ అలియాస్ బాబు (32 ఏళ్లు, స్క్రాప్ కార్మికుడు), బిక్షగాడు, పోలియో కారణంగా వికలాంగుడైన 29 ఏళ్ల మహ్మద్ శామ్యూల్ అలియాస్ రాజు అత్యాచారానికి పాల్పడ్డారు. దీన్ని చూసిన ఆటో డ్రైవర్, 28 ఏళ్ల ప్రభు మహతో కూడా వారితో కలిసి ఆమెపై అత్యాచారానికి తెగించాడు. తరువాత ప్రభు ఆటోలోనే మరో ప్రాంతానికి తరలించి అక్కడ మరోసారి అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితులు ముగ్గురికి ఒకరితో ఒకరికి పరిచయం లేదని, అలాగే బాధిత మహిళ మానసిక వికలాంగురాలని గుర్తించిన తరువాతే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. నిందితుల్ని గుర్తించడంలో ఆటో కీలకంగా మారిందని, దాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

తీవ్రంగా ఖండించిన ఎన్‌పిఆర్‌డి

మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న మహిళపై దారుణ గ్యాంగ్ రేప్ ఘటనను వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) తీవ్రంగా ఖండించింది. అలాగే ఈ కేసు వివరాలను నెల రోజుల తరువాత పోలీసులు వెల్లడించడం దురదృష్టకరమని తెలిపింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో బాధితురాలి వ్యక్తిగత వివరాలను పోలీసులు బహిరంగ పర్చడాన్ని వ్యతిరేకించింది. బాధితురాలి విద్యార్హతలు, పనిచేస్తున్న ప్రదేశాన్ని వెల్లడించడాన్ని తప్పుపట్టింది. అదృశ్యమైన నాలుగు నెలల తరువాత, అది కూడా ఒక ఘోర ఘటన తరువాత బాధిత మహిళ ఉనికిని గుర్తించడం విచారకరమని పేర్కొంది. అలాగే, దేశంలో వికలాం గులతో సహా మహిళలపై తీవ్రంగా పెరుగుతున్న అత్యాచార ఘటనలపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోందని ఎన్‌పిఆర్‌డి తెలిపింది.

ఇంటర్ హిందీ, మరాఠీ ప్రశ్నాపత్రాల ముద్రణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో హిందీ, మరాఠీ ప్రశ్నాపత్రాలు చేతిరాతతో ఇచ్చే పద్ధతికి ఇంటర్ బోర్డు స్వస్తి పలకనుంది. వచ్చే ఏడాది మార్చిలో జరిగే వార్షిక పరీక్షల నుంచి ఆ ప్రశ్నాపత్రాలను కూడా ముద్రించాలని నిర్ణయించినట్టు తెలిసింది. దీంతో విద్యార్థులకు చేతిరాత ప్రశ్నాపత్రం వల్ల కలిగే ఇబ్బందులు తప్పనున్నాయి. ఇంటర్ హిందీ, మరాఠీ సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులు తక్కువగా ఉంటారన్న అభిప్రాయంతో ప్రశ్నాపత్రాలను ముద్రించడం లేదు.

పరీక్ష జరిగేరోజు చేతిరాతతో ఉన్న ప్రశ్నాపత్రాలను జిరాక్స్ తీసి విద్యార్థులకు ఇస్తున్నారు. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ఇంటర్ హిందీ, మరాఠీ ప్రశ్నాపత్రాలను కూడా ముద్రించి విద్యార్థులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

బీసీలను ప్రలోభపెట్టేందుకే కులగణన

- ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీలను రాజకీయంగా ప్రలోభపెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనను తెరమీదకు తెచ్చిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. నెహ్రూ నుంచి మొదలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీల విషయంలో అనే తప్పిదాలు చేశారని తెలిపారు. నెహ్రూ విధానాలతోనే ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడిన సామాజిక తరగతులకు తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. ఈ విషయంలో బీసీలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల పట్ల రేవంత్ ప్రభుత్వం కపట ప్రేమ ఒలకబోస్తున్నదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల హామీ ఏమైందని ప్రశ్నించారు. మంత్రివర్గంలోనూ, కార్పొరేషన్ల నియామకాల్లోనూ బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. రాహుల్ గాంధీ అమెరికా వెళ్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భారత్‌లో రిజర్వేషన్లను ఎత్తేస్తామంటూ ప్రకటించారని విమర్శించారు. బ్రిటీష్ కాలం నుంచి దేశంలో కులగణన జరగకపోవడానికి కాంగ్రెస్సే కారణమని చెప్పారు. కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. బీహార్‌లో బీజేపీ-జేడీయూ ప్రభుత్వంలోనే కులగణన చేపట్టి ఎస్సీ,ఎస్టీ, బీసీ సామాజిక తరగతుల వారీగా వివరాలను బహిర్గతం చేశామని తెలిపారు. అక్కడ వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్ కోటాను పెంచేలా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. తొలిసారిగా కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లు, పాఠశాలలు, నీట్ పరీక్షల్లో ఓబీసీలకు మోడీ 27 శాతం రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు.



రోడ్డుపై వృధాగా తాగు నీరు

నవతెలంగాణ-హయత్ నగర్

నగరంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోజు విడిచి రోజు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గత ప్రభుత్వం నుండి ఉచితంగా తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. కానీ దానిని పొదుపుగా వాడాల్సిన ప్రజలు.. నీరు వచ్చినప్పుడల్లా రోడ్లు, వాహనాలు కడగడంతో వృధాగా నీరు పోతుంది. దీంతో మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి చాలా సార్లు హెచ్చరించినా మహిళలు మాత్రం పట్టించుకోవడం లేదు.



అరణ్యభవన్‌లో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్‌గా కల్వ సుజాత ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు సుజాతను శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నవతెలంగాణ- బడంగ్‌పేట్

పేదలకు ఇండ్లు ఇవ్వాలి : జంగయ్య



నవతెలంగాణ-ఎల్బీనగర్

పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను తక్షణమే మంజూరు చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ సరూర్‌నగర్ మండల సమితి కౌన్సిల్ సమావేశాన్ని ఎస్‌ఏ డాంగే భవన్ న్యూ నాగోల్ ఆఫీసులో శుక్రవారం సీపీఐ సరూర్‌నగర్ మండల్ సహాయ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జంగయ్య మాట్లాడుతూ సరూర్‌నగర్ మండలంలో భూ పోరాటాలలో సీపీఐ పార్టీ ఎంతో చరిత్ర కలిగి ఉన్నదని అన్నారు. పార్టీ తరపున అనేక బస్తీలు ఏర్పాటు చేసిన ఘనత సీపీఐది అని కొనియాడారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను తక్షణమే మంజూరు చేసి అర్హులైన వారికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందున సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వాటిని అదుపు చేయాలని కోరారు. పార్టీ నాయకులు మండలంలో స్థానిక సమస్యల పైన దృష్టి సారించి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న జరిగే పార్టీ 100వార్షికోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నటువంటి కార్యకర్తలకు భారత కమ్యూనిస్టు పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసే పార్టీ సీపీఐ అని కొనియాడారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి మాట్లాడుతూ మండలంలో పార్టీ సభ్యత్వాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసుకుని జిల్లా కేంద్రానికి పంపించాలని కోరారు. మండలంలో శాఖ సమావేశాలు తరచూ ఏర్పాటు చేసుకొని.. పోరాటాలకు నాంది పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ, ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, సీపీఐ సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి కమలమ్మ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి శివ, సీపీఐ నాయకులు క్రాంతి, వినోద్, ఏం మదిలేటి, ఇదిరీస్ బాయ్, యాదగిరి, స్వామి, మీసాల స్వామి, ఎల్లమ్మ రమణ, చంద్రశేఖర్, పి లక్ష్మి సుమలత, డి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కర్మన్‌ఘాట్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మెన్ నల్ల రఘుమారెడ్డి, చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు పన్యాల జైపాల్ రెడ్డి, మంజుల రెడ్డి, బండ సురేందర్ రెడ్డి, ఎన్‌కే సింగ్, దుర్గారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, గణేష్ నాయక్, కిరణ్, యాదమ్మ, బద్రి, శివ, ఇరిగి రమేష్, శరత్ రెడ్డి, సుజాత, సరిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్



యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆర్కేపురం డివిజన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తర్వాత ఖిల్లా మైసమ్మ ఆలయంలో చిలుక ఉపేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.



రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్, మాజీ కౌన్సిలర్ డక్కియార్ నాయక్, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మెన్ కె. సురేష్, గట్ల రవీందర్, తలాటి రమేష్ నేత, ఎం. కిరణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నేతలు జ్ఞానేశ్వర్ యాదవ్, పెద్దవూర సైదులు, శివ, యాదవ్ రెడ్డి, రేణుకా, కళ్యాణ్ యాదవ్, భూపాల్ రెడ్డి, లింగుస్వామి గౌడ్, డైరెక్టర్స్ రాజు నాయక్, శ్రీశైలం, శిరీష్, మహ్మద్, మహేందర్, బాబీ, ఎల్లన్న, రామకృష్ణ గౌడ్, ప్రేమ్ నాయక్, పటేల్, హరిబాబు, పింటూ, కవిత, భాస్కర్ నాయక్, అశోక్, సంతోష్, నాని నాయక్, పాండు, శ్యాంసుందర్, శశి, సాయి, లావణ్య అనిల్, శంకర్, శేఖర్, రాజు, సాయి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తిరుపతిలో హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకువెళుందని శశిధర్ రెడ్డి కొనియాడారు. ఆయన వెంట రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మెన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెరుగు రమేష్ రెడ్డి,



రాజేంద్ర నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జైపాల్ రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా నిర్మించిన డైనమిక్ లీడర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేవావత్ బాలు నాయక్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, చప్పిడి సంతోష్ రెడ్డి, బాలింగని జంగయ్య గట్టు బాలక్రిష్ణ, బంగారి అశోక్, సుభాన్ యాదవ్, నవారు మల్లారెడ్డి, కుంచె నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరహరి గౌడ్, నయన చారి, టేకుల సుధాకర్ రెడ్డి, మనోహర్, విజయ్, కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నాగోల్



సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాగోల్ డివిజన్‌లోని పలువురు కాంగ్రెస్ నాయకులు డివిజన్‌లోని ఆయా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెట్టు రవీందర్ గౌడ్, సిహెచ్.భవాని శంకర్, ఎన్.సహదేవ్ గౌడ్, పంగా గౌతమ్, కె.రాఘవేందర్ గౌడ్, ఎన్.రాఘవేందర్,ఎం.శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకులను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలో మైనార్టీ చైర్మెన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో



కేఎల్ఆర్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో ఫోర్త్ సిటీలో యువత కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పేదరికం పోవాలంటే మంచి విద్య, వైద్యం, ఉద్యోగం ఉండాలని సూచించారు. జల్‌పల్లి మున్సిపాలిటీ హైదరాబాద్‌లో విలీనమైతే రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ అంతా బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు యూసుఫ్ పటేల్, కౌన్సిలర్ బుడమల యాదగిరి, నవీన్ గౌడ్, షేక్ ఫజల్, మహమ్మద్ వసీం, మతీన్, ఇస్మాయిల్, సల్మాన్, అర్బల్ బీన్ ఖలీఫా, మహమ్మద్ అక్రమ, రవి, బొక్క భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -అబ్దుల్లాపూర్ మెట్



తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బాటసింగారంలోని పండ్ల మార్కెట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ పాలకవర్గం సభ్యులు, రైతులు మార్కెట్ ఆవరణలో కేక్ కట్ చేసి మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం యాదాద్రి లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానంలో సీఎం రేవంత్ రెడ్డికి... ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి పూల బోకే అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్



చైర్మెన్ సీహెచ్. భాస్కరా చారి, మార్కెట్ డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్ గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చవాన్ ఆస్పత్రిలో మెమోగ్రాం, కిమో థెరపీ బ్లెడ్ క్యాన్సర్ బ్లాక్ ప్రారంభం





నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ సాయినగర్ కాలనీ ఆర్‌సీఐ రోడ్డుకు అనుకొని ఉన్న చౌహన్ ఆస్పత్రిలో శుక్రవారం మెమోగ్రాం, కిమో థెరపీ బ్లెడ్ క్యాన్సర్ బ్లాక్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని యాజమాన్యాన్ని కోరారు. మెమోగ్రాం, కిమో థెరపీలు క్యాన్సర్ నివారణకు కోసం ఎంతో పనిచేస్తాయని చెప్పారు. ముఖ్యంగా 40సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని, క్యాన్సర్ నివారణకు మెమోగ్రాం, కీమోథెరపీ పరీక్షలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మనోహర్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలు నాయక్, ఎర్ర మహేశ్వరి జైహింద్, నాదర్‌గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ చిగిరింత పెద్ద నర్సింహారెడ్డి, నాయకులు వంగేటి గడ్డం లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, అత్తపురం శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, హరిగౌడ్, ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ ఉదయ్ చవాన్, భాగ్యలక్ష్మి చవాన్, వినయ్ చవాన్, గాయిత్రి చవాన్, వైద్యులు అజీమ్, రోహిత్ రెడ్డి, వైద్య సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి రికార్డు సృష్టించిన శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా కొంపల్లి 5వ బ్రాంచ్‌కు చెందిన శ్రీచైతన్య పాఠశాల ప్రాథమిక విభాగం విద్యార్థులు ప్రపంచ రికార్డు సృష్టించి విజయకేతనం ఎగురవేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 600 గణిత సూత్రాలను అవలీలగా చెప్పి సూపర్ హ్యాట్రిక్ కొట్టి ప్రపంచ రికార్డు సృష్టించి విజయ కేతనం ఎగురవేశారని పేర్కొన్నారు. అనంతరం బడంగ్‌పేట్ శ్రీచైతన్య పాఠశాల కో ఆర్డినేటర్ రమేష్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, డీన్ మల్లికార్జున్, సి బ్యాచ్ ఇంచార్జి శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జి మయూరి, స్వేతలు.. శ్రీచైతన్య యాజమాన్యానికి, విద్యార్థుల తల్లీదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

పలు రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ- నాగోల్

నాగోల్, ఎల్బీనగర్, ఉప్పల్‌లోని పలు రెస్టారెంట్లు, హోటళ్లలో శుక్రవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రెస్టారెంట్లలో ఫుడ్‌ను తయారు చేస్తున్న విధానం, వాళ్లు ఉపయోగిస్తున్న ఆహార పదార్థాలను చూసి అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు వాపోయారు. నాగోల్ లక్కీ రెస్టారెంట్‌లో పాడైపోయిన ఫుడ్ సర్వ్ చేస్తున్నారని కస్టమర్ ఫిర్యాదు మేరకు రెస్టారెంట్‌లో తనిఖీలు చేపట్టినట్టు పేర్కొన్నారు. దాడుల్లో భాగంగా కిచెన్ అపరిశుభ్రంగా ఉందని గుర్తించారు. అంతేకాకుండా పాడైన పన్నీర్, క్యాబేజీ, చికెన్‌ను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో రెస్టారెంట్ యజమానికి అధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. అలాగే ఎల్బీనగర్ మధురం రెస్టారెంట్‌లో చికెన్‌లో వెంట్రుక వచ్చిందని కస్టమర్ ఫిర్యాదు చేయడంతో అధికారులు..రెస్టారెంట్ కిచెన్‌ను తనిఖీ చేశారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు.

వెంటనే రెస్టారెంట్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. దీంతో పాటు ఉప్పల్ సురభి రెస్టారెంట్‌లోనూ అధికారులు దాడులు చేశారు. ఫుడ్‌లో బొద్దింక వచ్చిందనే కంప్లైంట్‌తో తనిఖీలు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఫుడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అనంతరం రెస్టారెంట్‌కు ఫుడ్ సేఫ్టీ అధికారులు నోటీసులు ఇచ్చారు. రెస్టారెంట్లలో ఉపయోగించే ఆహార పదార్థాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, కిచెన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని.. లేని పక్షంలో చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.

సాంస్కృతిక సంబరాల్లో లార్డ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ

చైర్మెన్ సిద్దాల బీరప్ప



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నాంపల్లిలోని వనిత మహా విద్యాలయం ఆవరణలో హిందూ సంస్కృతి సంప్రదాయం విలువలపై జరిగిన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ లో ఉన్న లార్డ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి కోలాహలం చేశారని లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప అన్నారు. శుక్రవారం నాంపల్లిలోని వనిత మహా విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన 'కన్యావందనం'లో లార్డ్స్ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తర్వాత లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మెన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ.. భారతీయ సనాతన ధర్మాలను నేటి విద్యార్థులకు తెలియజేసి, వారికి భారతీయ విలువలను నేర్పడం తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, అందుకోసం ప్రతి విద్యార్థికీ క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించడంలో తమ పాఠశాల ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య




నవతెలంగాణ- నాగోల్

అనారోగ్యంతో బాధపడుతూ ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం..తట్టి అన్నారంలో నివాసం ఉంటున్న దిడిగాం రమేష్ (64) అనే వ్యక్తి గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. నొప్పిని భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు. మృతుడు 10 సంవత్సరాల కిందట భార్యని కోల్పోయాడు. అతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంత కాలం మృతుడి ఆదిభట్లలోని తన తమ్ముడి వద్ద.. మరికొంత కాలం పాటు తట్టి అన్నారంలో ఉండే కుమారుని వద్ద ఉంటుండేవారు. ఈ నెల 1న తమ్ముడి ఇంటి నుండి కుమారుని దగ్గరికి వచ్చాడు. అప్పటినుండి కడుపునొప్పి బారిన పడి అనారోగ్యానికి గురి కావడంతో కుమారుడు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించాడు. తన కోడలు 9 నెలల గర్భవతి కావడంతో కుమారుడు, కోడలు శుక్రవారం ఆస్పత్రికి వెళ్లగా..మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన కుమారుడు ఇంటికి వచ్చి చూసేసరికి మృతిచెంది ఉన్నాడు. తన తండ్రి మరణంపై ఎటువంటి అనుమానాలు లేవని ఫిర్యాదు పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఇరవై ఏడు టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

- పోలీసుల అదుపులో ఒకరు.. పరారీలో మరొకరు





నవతెలంగాణ -అబ్దుల్లాపూర్ మెట్

ఇరవై ఏడు టన్నుల రేషన్ బియ్యం పట్టుబడ్డ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, లస్కర్‌గూడ గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఓ లారీలో అక్రమంగా పీడీఎస్ బియ్యం లోడ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు...ఓ లారీలో పీడీఎస్ బియ్యం ప్లాస్టిక్ బస్తాల్లో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే లారీ డ్రైవర్ బాలాజీ దూల్బాజీ సొంటెక్కే అదుపులోకి తీసుకొని విచారించగా.. అతను మహారాష్ట్ర వాసిగా తెలిసింది. మరో వ్యక్తి సయ్యద్ ఫియాజ్ ఎల్బీనగర్ వాసి. అతడు పరారీలో ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డికి పితృవియోగం

నవతెలంగాణ-చంపాపేట్

యకూత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి తండ్రి, భాగ్యనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి మామ బద్దం సుధాకర్ రెడ్డి మృతిచెందారు. విషయం తెలుసుకున్న సెంట్రల్ హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్, భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సుందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సీఐలను కలిసిన ఆటో యూనియన్ నాయకులు



నవ తెలంగాణ- మేడ్చల్

ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ మేడ్చల్ మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా ఎర్ర విజయ్ రావు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ, ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్లను మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు తమ సహకారం ఎల్లప్పుడు అందిస్తామని ఎర్ర విజయ్ రావ్ తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ సూచించినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగులూరి సుధాకర్, ఉపాధ్యక్షులు నాగేందర్,కార్యదర్శి ఇస్లాంల్ తదితరులు పాల్గొన్నారు.

ఛట్ పూజలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-శామీర్ పేట

శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో స్థిరపడ్డ బిహారీలు, ఉత్తరప్రదేశ్ వాసులు శామీర్ పేట పెద్ద చెరువులో నిర్వహించిన ఛట్ పూజలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ పూజ దీపావళి పండుగ తరువాత వారం రోజులకు అత్యంత పవిత్రంగా సూర్యోదయానికి ముందు నదిలోకి దిగి పుణ్య స్నానాలు ఆచరించి సూర్యభగవానుడికి నిష్ఠతో పూజలు చేస్తారు.

సదర్ సమ్మేళనంను విజయవంతం చేయండి



- **కార్పొరేటర్ మేక లలిత యాదవ్**

నవతెలంగాణ-జవహర్ నగర్

యాదవులు ప్రతిష్టాత్మకంగా ఏంతో ఘనంగా జరుపుకునే సదర్ సమ్మేళనం జవహర్ నగర్‌లో ఆదివారం (10)వ తేదీన నిర్వహించబోతున్నట్లు కార్పొరేటర్, ఉద్యమ ఫౌండర్ మేక లలిత యాదవ్ తెలిపారు. ఈ సదర్ సమ్మేళనంలో పాల్గొనాలని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబీపూర్ రాజులను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లలిత యాదవ్ మాట్లాడుతూ.. దీపావళి తరువాత కార్తీక మాసంలో యాదవులు ఘనంగా సదర్ వేడుకలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. జవహర్‌నగర్ ప్రజలు, యాదవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదర్ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన నర్సింహా యాదవ్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి డివిజన్ సర్దార్ పటేల్ నగర్‌లో దాదాపు 60 లక్షల వ్యయంతో చేపట్టిన నాలా కలవర్ట్ పనులను శుక్రవారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పనులు చేసేటప్పుడు జాగ్రత్త చర్యలు తప్పకుండ తీసుకోవాలని కాంట్రాక్టర్ కు సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షం పడినప్పుడు ఇళ్లలోకి నీళ్లు వస్తున్న సమస్య ఈ పనుల వల్ల తీరుతాయని అన్నారు. ప్రజల సహకారంతో మరిన్ని పనులు చేయడానికి సిద్ధమని, మల్కాజ్గిరి ప్రజల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్, శ్రీకాంత్, సుబ్బారావు, శంకర్, సులోచన, మధు, తదితరులు పాల్గొన్నారు.

లోపాల్లేకుండా సర్వే నిర్వహించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా**
- **ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన**

నవతెలంగాణ-సిటీబ్యూరో

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టకర్ రాధికాగుప్తా సూచించారు. శుక్రవారం నిజాంపేట, దుండిగల్ మున్సిపాల్టీల్లో కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబ యజమానులు వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమ రేటర్లకు చూపించేలా ముందుగానే తెలియజేయాలన్నారు. ఇంటింటికీ అతికించిన స్టిక్కర్లు, సర్వే ప్రొఫార్మలను పరిశీలించి, ఎలా నమోదు చేస్తున్నారనీ, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారనీ, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఇండ్లు ఉండి, ఇతర జిల్లాల్లో నివాసముంటున్న వారు స్వచ్ఛందగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వే ప్రొఫార్మలను భద్రపర్చేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమ రేటర్లకు అందించాలని సూచించారు. అనంతరం దూలపల్లి, బాచుపల్లిలో గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు.





పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం వ్యవహరించాలి

- **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**
- **కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే**



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వక్ఫ్ భూముల సంరక్షణకు తాను వ్యతిరేకం కాదని, అయితే అక్కడే ఎన్నో ఏండ్లుగా జీవిస్తున్న పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం వ్యవహరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రిజిస్ట్రేషన్ల నిలిపివేత కోరుతూ వక్ఫ్ బోర్డు సిఈఓ ప్రకటన నేపథ్యంలో పేద ప్రజలకు అన్యాయం జరగకుండా సవరణలు కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాత్రోకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దాదాపు 750 ఎకరాల విస్తీర్ణంలో 70 కాలనీలు, బస్తీలు ఏర్పడ్డాయని ఇందులో స్థిరనివాసం ఏర్పరచుకొని దశాబ్దాలుగా ప్రభుత్వాలకు పన్నులు కడుతున్నారని, అలాంటి పేద మధ్య తరగతి ప్రజలు ఇప్పుడు ఆడపిల్లల పెళ్ళిళ్ళకో, చదువులకో, అనారోగ్య భారిన పడ్డ సమయంలోనో వారి ఆస్తులను అమ్ముకోవడానికి వీలులేని విధంగా వక్ఫ్ బోర్డు సిఈఓ ప్రకటనుందని, దశాబ్దాలుగా సదరు సర్వే నెంబర్లలో ప్రజలకు అన్ని వసతులు కల్పించి సిసిరోడ్లు, కరెంట్ మీటర్లు, వీధి దీపాలు డ్రైయినేజీ వ్యవస్థ వంటి సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పిస్తూ వస్తున్నాయి. 1954లో వక్ఫ్ చట్టం ఏర్పడినప్పటి నుంచి ఎన్ని అధికారిక సర్వేలు నిర్వహించారో, ఎన్ని సర్వే నంబర్లు వక్ఫ్ భూములుగా నిర్ధారించారో, కబ్జాలు అవుతున్న సమయంలో వక్ఫ్ అధికారులు ఎంతమందికి నోటీసులు జారీ చేశారు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీని సీజ్ చేసిన ఎండోమెంట్



- **ఆగ్రహం వ్యక్తం చేసిన ఆలయ భక్తులు**
- **హుండీ సీజును తీసివేయాలని ఆందోళన**

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లో ప్రసిద్ధిగాంచిన మహంకాళి ఆలయ హుండిని ఎండోమెంట్ అధికారులు సీజ్ చేయడాన్ని నిరసిస్తూ.. శుక్రవారం ఆలయ భక్తులు కాలనీ ప్రజలు ఆలయ ప్రాంగణంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నాయకులు మహంకాళి నరసింహ, లక్ష్మణ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా మహంకాళి ఆలయం తమ సొంత నిధులతో ఆలయం ఎంతో అభివృద్ధి చేశామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించలేదని ఎండోమెంట్ అధికారులతో ఆలయ హుండీని సీజ్ చేయడాన్ని తప్పు పట్టారు. ఎలాంటి సమాచారం లేకుండా ముందస్తు నోటీసు జారీ చేయకుండా ఆలయ హుండీని ఎలా సీజ్ చేస్తారంటూ అడిగారు. మహంకాళి ఆలయంలో ఎండోమెంట్ అధికారుల పెత్తనం ఏంటి అని ప్రశ్నించారు. ఎండోమెంట్ అధికారులు అతి ఉత్సహన్ని విరమించుకోని ఆలయ ఉండి సీజ్‌ను తీయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవం



శామీర్ పేట



చర్లపల్లి



ఆల్వాల్



మేడ్చల్

నవతెలంగాణ-శామీర్ పేట

మూడుచింతలపల్లి మండల కేంద్రం, లక్ష్మాపూర్ ప్రధాన కూడలిలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, సీనియర్ నాయకులు రవిందర్ రెడ్డి, సింగం క్రీష్ణ, వెంకట్ రెడ్డి, ప్రభకర్ రెడ్డి, శశిదర్ రెడ్డి, కిసరి నర్సింహులు, జెర్రి పోతుల నర్సింహులు, తాండురి నర్సింహులు, బాల్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

- **కార్పోరేటర్ శ్రీదేవి యాదవ్**

నవతెలంగాణ-చర్లపల్లి

ప్రజల సంక్షేమమే తమ సంక్షేమమని భావించి నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవితంలో అనేక పుట్టిన రోజు వేడుకలను జరుపుతోవాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా చర్లపల్లి లో బూడిద ప్రేమ్ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంనిర్వహించారు. జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు బూడిద శ్రవణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో భాగంగా స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. అన్ని దానాలా కన్నా రక్త దానం గొప్పది, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ సందర్భం రక్తదాన శిబిరం నిర్వాహకులు ప్రేమ్ గౌడ్‌ను అభినందించారు. అనంతరం సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఆరోగ్యాంగా ఉండి, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపాలని పార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, రెడ్డి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, నాగిళ్ళ బాలిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వెంకట్ దినేష్, గోపాల్ యాదవ్, పొలాగోని శ్రవణ్ గౌడ్, బత్తుల శ్రీకాంత్, గణేష్, వెంకన్న గౌడ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు క్రాంతి, శివ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఆల్వాల్

శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద రాజ్ జితేంద్రనాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మైనంపల్లి హనుమంతరావు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ నిమ్మ అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సిఎల్ యాదగిరి, కొండల్ రెడ్డి, సూర్య కిరణ్, రాజసింహారెడ్డి, కృష్ణ గౌడ్, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, భాస్కర్, శివ, శకుంతల నాయుడు, బబిత, జ్యోతి, పద్మ, కవిత, నిర్మల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మేడ్చల్

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మేడ్చల్, గుడ్లపోచంపల్లి మున్సిపాలిటీల్లో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అదేవిధంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి కృషి హెూమ్స్ అనాథాశ్రమంలోని చిన్నారులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి కృషి, పట్టుదలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాడన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలనను అందిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు, కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కావేరి శేఖర్, మాజీ సర్పంచులు బేరి ఈశ్వర్, బండారి నరేందర్ ముదిరాజ్, మర్రి నర్సింహ రెడ్డి, వైస్ చైర్మన్ చీర్ల రమేష్,కౌన్సిలర్లు మర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **56 కిలోల భారీ కేక్**
- **పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ**

నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 56 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, హాజరై 56 కిలోల భారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బల్లి రోజా శ్రీనివాస్, చింతల ప్రేమల శ్రీనివాస్, జమాల్పూర్ నవీన్, పల్లపు రవి, కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఫారూఖ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

యువజన కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగ స్వామి అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎఎస్ రావునగర్ డివిజన్ యువకులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీజ్, ప్రవీణ్ కుమార్ హజరైయారు.

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణరాష్ట్ర అభివృద్ధిపై విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీల కమిటీలు, ఆర్వి ఫౌండేషన్ సౌజన్యంలో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిధులు మాట్లాడుతూ.. తుంగతుర్తి రవి ఆర్వి ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అందులో జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రేవంతన్న జన్మదిన సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమణి, రవి ఆర్వి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామజిక కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలను పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సుమారు 200 మందికి పైగా దాతలు రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, నాయకులకు మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, రక్త దాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేషన్ ప్రజలకు, ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, డిప్యూటీ మేయర్లు కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కుర్ర శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్



జవహర్‌నగర్



కాప్రా

నవతెలంగాణ-ఘట్కేసర్



ఘట్కేసర్

సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరదిలోని అవుషాపూర్‌లో మాజి గ్రామ శాఖ అధ్యక్షులు మెడబోయిన జంగయ్య ముదిరాజ్ మాజి యూత్ అధ్యక్షులు గోరుకంటి కృష్ణ అదర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా కవాడి మాధవరెడ్డి కందకట్ల సందీప్ రెడ్డి పాల్గొని. కేక్ కట్ చేయడం సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కొత్త జగదీష్ గుప్త ,డొంకని శంకర్ ,కాసుల నరేష్ గౌడ్, పెదోళ శ్యామ్ రావు,మల్లేష్ యాదవ్ ,సాయి చందు ,బాలకృష్ణ యాదవ్ ,భాస్కర్ గౌడ్ ,ప్రభాకర్ ,నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధి 3వ ఫేస్‌లోని ధోబిఘాట్ వద్ద నిర్మాణంలో ఉన్న కాంపౌండ్ వాల్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ సాయి ప్రసాద్ ,దోబిగాట్ సభ్యులు, మహిళా నాయకులు, నాయకులు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని శివ శక్తి నగర్‌లో వరద నీటి కాలువను వేయాలని.. బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శివ శక్తి నగర్‌లో స్ట్రాం వాటర్ డ్రైన్ కుంగిపోయిన స్థితిలో ఉండడంతో కాలనీ లోకి వచ్చే వరద నీటి స్తబ్దతను నివారించేందుకు తక్షణమే వరద నీటి కాలువను వేయాలని కోరారు. మున్సిపాలిటీ ఆఫీసు ఈస్ట్ గేట్ నుంచి శ్రీహరి నగర్ వసుంధర హాస్పిటల్ వరకు దెబ్బతిన్న సీసీ రోడ్డు వేయుటకు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, భాస్కర్ రావు, సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ టి. లక్ష్మారెడ్డి, ఓరుగంటి కృష్ణ గౌడ్, మోతె శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, గుమస్తా మధుసూదన్, తోకల శ్రీను పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ/బాలానగర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా.. బాలాజీ నగర్ డివిజన్‌లోని విజయ దుర్గ టిఫిన్ సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్ ఆధ్వర్యంలో..ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణులు హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి జీహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మెన్ ప్రకాష్ ముదిరాజ్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మారుతీ, స్వరూప గౌడ్, జహంగీర్, కలికోట శంకర్, బాలరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీర్ఘాయుష్షుతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి విజయ వాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శ్రీకాంత్, రామకృష్ణ, శేషగిరి నాయుడు, కొమ్ము బాబు, సత్యమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ నాయకులు..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా.. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ ఆధ్వర్యంలో... ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి డైరెక్టర్ జమీర్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, విట్టల్ రెడ్డి, సుంకన్న, మస్తాన్ రెడ్డి, కనకయ్య, భారతమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు వేణు తదితరులు పాల్గొన్నారు.

కలికోట శంకర్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు...

కూకట్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా.. శ్రీ హరి నగర్‌లో కలికోట శంకర్ కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో.. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణులు హాజరై కేక్ కట్ చేసి చిన్న పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు, కలికోట మహేష్, శ్రవణ్, బాల్‌రాజ్, సాధు ప్రతాప్ రెడ్డి,తుము వినయ్, ఏఎంసి వైస్ చైర్మెన్ ప్రకాష్ ముదిరాజ్, సంతు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భూకబ్జాలను అరికట్టండి..



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్
- తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సీపీఐ నేతలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కబ్జాకు కాదేది అనర్హం అన్న చందంగా.. జగద్గిరి గుట్టలో భూకదారులు బరితెగించి పోతున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీలో బ్లాక్ నంబర్ 12,24,32 ల వద్ద గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని వెంటనే ప్రభుత్వ భూములను కాపాడాలని.. శుక్రవారం సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏ సురత్నం, సీపీఐ బృందంతో కలిసి గాజులరామారం దేవేందర్ నగర్‌లోని ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ రెహమాన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప పక్కన ప్రభుత్వ భూమి ఉందని దానిపై నేడు కబ్జాదరుల కన్నుపడిందని, బ్లాక్ నంబర్ 24,32,12 ల పక్కన ఉన్న ప్రభుత్వభూమిలో గతంలో నిర్మాణాలు చేపడితే అధికారులు కూల్చివేశారన్నారు. నేడు మళ్ళీ తిరిగి కబ్జాలకు గురయిందని.. తప్పుడు పత్రాలు సృష్టించి సుమారు 30 లక్షలకు అమ్మినట్టు ప్రచారం జరిగుతుందని వినతిలో పేర్కొన్నారు. ఈ కబ్జాల పర్వం పై వెంటనే విచారణ జరిపి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ విషయం పై అనేక పత్రికలో కూడా కథనాలు వచ్చాయన్నారు. అదే విధంగా ప్రభుత్వ హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. లేకపోతే ప్రజలకు ఉపయోగపడే విధంగా అంగన్వాడీ కేంద్రం, వ్యాయమ శాల, గ్రంథాలయం లాంటి వాటి కోసం కేటాయించాలని కోరారు. లేని పక్షంలో హైడ్రాకు కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్ రావు, సీపీఐ నాయకులు సామెల్, రవి, రాములు, యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-దుండిగల్

ముఖ్య మంత్రి సహాయనిధి పేదలకు వరం అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ.. వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహానిధి ద్వారా మంజురైన చెక్కులను పంపిణీ చేశారు. బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా.. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000లు కొలన్ హన్మంత్ రెడ్డి మల్లంపేట్ దుండిగల్ మున్సిపాలిటీ 125,129 డివిజన్‌కి చెందిన కాలనీ వాసులు యేసు దాస్ డేవిడ్, నర్సింహా ప్రసాద్, పద్మినిలకు రూ 60,000 (ఆరవై వేల రూపాయలు) మంజూరి పత్రాలను చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, గడ్డం రాజేం దర్ రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, పందరి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రీఎం కార్ కేర్ స్టూడియో ప్రారంభం..



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపల్ పరిధిలోని రష్ హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటైన త్రీఎం కార్ కేర్ స్టూడియోను శుక్రవారం ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మొదట జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రీఎం కార్ కేర్ నిర్వాహకులు వెంకటరామప్రసాద్ రావు, హర్షవర్ధన్ రావు, లలిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో వినియోగదారుల మన్నలను పొంది రాణించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబసభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. శుక్రవారం డివిజన్ కైలాస్ హిల్స్ పరిధిలో డ్రయినేజీ పనులు జలమండలి మేనేజర్ రోహిణి తోపాటు కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బస్తీలో కాలనీలో పార్టీలకతీతంగా ప్రజల సహాయ సహకారాలతో మౌలిక వసతులు కల్పిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా మోర్చా ఓబీసీ ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, కాలనీ అధ్యక్షులు యాదయ్య, నాయకులు అశోక్, మధుకర్ చారి, సుబ్బారావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కులగణన పేరిట.. ప్రజలను మోసం చేస్తే.. ఊరుకునేది లేదు



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీసీ కులగణన పేరిట ప్రజలను మోసం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఇంటి వద్ద, జీహెచ్ఎంసీ అధికారులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిసి కులగణన సర్వేను స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కానీ ఎమ్మెల్యేలకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా.. అసెంబ్లీ పెట్టకుండా, సొంత నిర్ణయాలతో ప్రభుత్వం సర్వేను చేపట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు ఉన్న అనుమానాలను అడుగు తుంటే, ఎమ్మెల్యే ఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్నార న్నారు. బిసి సర్వేలో కులం వివరాలు కాకుండా ఆస్తుల వివరాలు, అకౌంట్ వివరాలు తెలుసుకొనడం, 56 పేజీల పుస్తకం సర్వే కొరకు నా ప్రజలను మోసం చేయుడానికి సర్వే చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజలు భయ భ్రాంతులకు గురౌతున్నార న్నారు. కానీ బిసిలకు అన్యాయం జరిగితే మాత్రం బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు బిసి కుల గణనతో పాటుగా, ఎస్సి వర్గీకరణ చేపట్టాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీ కృష్ణయ్య, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంతోష్ జీహెచ్ఎంసీ అధికారులున్నారు.

ఐక్యతకు నిదర్శనం ఛట్ పూజలు

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పవిత్ర కార్తీక మాసం దీపావళి పండగ అనంతరం ప్రవాస ఉత్తరాంధ్ర ప్రజలు(బీహార్,యూపీ)గొప్పగా జరుపుకునే ఛాట్ పూజలు ఐక్యతకు నిదర్శనమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్.పి.ఆర్ ట్రస్టు చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం గాజులరామారం డివిజన్ పరిధి లెనిన్ నగర్ ప్రాంతంలోని ఛాట్ ఘాట్ వద్ద బీహారిలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్సేనని తెలిపారు.ఈ ప్రాంత ఉత్తరాంధ్ర ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఆయనను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు తారాసింగ్ కార్యదర్శి రాజారెడ్డి, స్థానిక నాయకులు రామ్ రెడ్డి, శ్యామ్, కాంగ్రెస్ నాయకులు లాల్ మొహమ్మద్, శ్రీనివాస్ గౌడ్, దండే రాజు, మరలింగ, బిహారి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దీక్ష పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యార్థులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోనూ రాణించాలని దీక్ష పాఠశాల చైర్మెన్ పి.శివయ్య సూచించారు. సూరారంలోని దీక్ష పాఠశాలలో 'అన్యువల్ స్పోర్ట్స్ మీట్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ క్రీడలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ క్రీడలలో తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శరీరక దారుఢ్యం కూడా అవసరమని క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు ఆటలు కూడా పిల్లల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. దీక్ష పాఠశాల చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యతను ఇస్తూ గ్రౌండ్‌ను విద్యార్థులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ వీరేశలింగం మాట్లాడుతూ... స్పోర్ట్స్ మీట్‌తో పాటు వివిధ సంస్కృతిక, సహపాఠ్య కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తామని తెలిపారు. పాఠశాలలో వ్యక్తిగత ప్రతిభను గుర్తించి విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వంశీకృష్ణకు శుభాకాంక్షల వెల్లువ





నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా నూతనం గా నియమితులైన, వంశీకృష్ణని సర్కిల్ కార్పోరేటర్లు, మాజీ కార్పొరేటర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, బాబు రావు కార్పొరేటర్లు సతీష్ గౌడ్, సబిహా గౌసుద్దీన్, మైనారిటీ అధ్యక్షులు గౌసుద్దీన్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ: కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ సర్కిల్ 23లో నూతనంగా ఛార్జ్ తీసుకున్న ఉప కమిషనర్ వంశీ కృష్ణను కలసి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి.నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ లక్మయ్య, సెనియర్ కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస గౌడ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు...

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రాగా 11/33.కేవి.విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో (రంగారెడ్డినగర్ సెక్షన్)విద్యుత్ ఫీదర్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు వైఎంఎస్ కాలనీ,స్టార్ లైట్ అపార్ట్మెంట్స్, నిట్కో ట్రాన్స్ పోర్ట్ రోడ్ వేస్ వీధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సిహెచ్.రాములు శుక్రవారం నాడు సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఇబ్బందులు పడకుండా తమకు సహకరించాలని కోరారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

వెస్ట్ జోన్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ రాహుల్ హెగ్డే ఐపీఎస్



నవతెలంగాణ - బంజారాహిల్స్

ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెస్ట్ జోన్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ రాహుల్ హెగ్డే ఐపీఎస్ హెచ్చరించారు. బంజారా హిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ జామ్‌తో ప్రజలకు ఇక్కట్లు కలిగిస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లు డీసీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్రమణ తొలగింపు, వివిధ షాపులవారు ఏర్పాటు చేసిన ఐరెన్ గ్రిల్స్‌నూ తొలగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

వీసీకి శుభాకాంక్షలు



నవతెలంగాణ- ఓయూ

వీరనారి చిట్యాల ఐలమ్మ మహిళా యూనివర్సిటీ నూతన వీసీగా నియమితులైన ప్రొ. సూర్య ధనంజయకి తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మెన్, బీసీ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి వెంకట్ పూల బొకే అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు శాఖ అధ్యక్షులుగా రెండుసార్లు నియమితులై తెలుగు శాఖకు గణనీయమైన పేరు తెచ్చి పెట్టిన ఘనత ఆమెకే దక్కుతుందని అన్నారు. ఎంతోమంది పీహెచ్డీ పూర్తి చేసే విధంగా స్కాలర్స్‌కు డాక్టరేట్ అవార్డు ఇచ్చినటువంటి వారు వీసీ కావడం హర్షణీయం అన్నారు.

డిజిటల్ రంగంలో దూసుకుపోతున్న దేశం



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ - బంజారాహిల్స్

డిజిటల్ రంగంలో దేశం దూసుకుపోతున్నదని, ఇతర దేశాలకి మించి మేక్ ఇన్ ఇండియాలో భాగంగా డిజిటల్ ఉత్పత్తులు మన దేశంలో తయారవుతున్నాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమీర్‌పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కేతినేని డిజిటల్స్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గతంలో చిన్న చిన్న సమావేశాలతో పాటు భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసినప్పుడు సాధారణ స్క్రీన్స్ మాత్రమే ఉండేవని గుర్తుచేశారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నేడు ఎల్‌ఈడీ స్క్రీన్స్ వినియోగం పెరిగిందన్నారు. నగరంలో ఇంత పెద్ద ఎత్తున స్క్రీన్స్‌కు సంబంధించిన స్టోర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, కేతినేని డిజిటల్స్ అధినేత, అమీర్‌పేట్ కార్పొరేటర్ కేతినేని సరళను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, దర్శకుడు వైవీఎఎస్. చౌదరి, కళామందిర్ కళ్యాణ్, మా ఆర్ట్స్ అధినేత చింతల రామారావు, చింతల రవికుమార్, చెన్నుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య కోసం పోరాడాలి

- ప్రొఫెసర్ చింతకింది ఖాసిం, ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర రావు





నవతెలంగాణ- ఓయూ

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) తెలంగాణ రాష్ట్ర స్థాయి నిర్మాణ జనరల్ బాడి సమావేశాన్ని శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ రూం. నెంబర్ 121 (జార్జి రెడ్డి హాల్)లో నిర్వహించారు. ఈ జనరల్ బాడి ఇనాగరల్ శేషన్‌లో ప్రొఫెసర్ చింతకింది ఖాసిం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు నాణ్యమైన విద్య చదవాలని, నాణ్యమైన విద్య కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని, కేవలం విద్యా రంగ సమస్యల పరిష్కారానికి మాత్రమే కాకుండా సమాజ మార్పు కోసం పోరాడిందని గుర్తు చేశారు.

జార్జి రెడ్డి లాంటి వారు శాస్త్రవేత్త స్థాయిలో అధ్యయ నం, రీసెర్చ్ చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో అధ్యయనం, పోరాటం ఇరుసుగా నేటి విద్యార్థులు ఉండాలని సూచించారు. ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర రావు మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ నిరుద్యోగ సమస్యను మరింత జటిలం చేస్తుందని అన్నారు. కోర్సులలో, కరికులంలో అంతర్గతంగా స్కిల్ ఉండాలి కానీ, ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు అనడం అంటే పరోక్షంగా విద్యను ప్రైవేటైజేషన్ చేయడమే అవుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు.

జార్జి రెడ్డి పీడీఎస్‌యూ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సుమంత్, స్టేట్ గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి, రుక్మత్ పాష, రాష్ట్ర సహాయ కార్యదర్శులు మందా సురేష్, వెంకటేష్, అంజి, రాష్ట్ర కోశాధికారి కోటేశ్వర్‌లతో పాటు 15 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

స్టేట్ గర్ల్స్ కమిటీ ఎన్నిక

స్టేట్ గర్ల్స్ కన్వీనర్‌గా కె.స్వాతితో పాటు 10 మందితో స్టేట్ గర్ల్స్ కమిటీని ఎన్నుకున్నారు.

గ్రేటర్ హైద్రాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక ..

జిల్లా అధ్యక్షులుగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గా అంజి తో పాటు 17 మందితో కమిటీ ఎన్నుకున్నారు.

ఓయూ నూతన కమిటీ ఎన్నిక

ఓయూ అధ్యక్షులు కె.స్వాతి, ప్రధాన కార్యదర్శి గా రుక్మత్ పాషా తో పాటు 13 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడి సమావేశంలో హాజరైన ప్రతినిధులు ఏకగ్రీవంగా అన్ని కమిటీలను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులతోటి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ విద్యార్థి నేతలు అజయ్, రాచకొండ ఉదయ్, శివకుమార్, సతీష్, క్రాంతి, తిరుపతి, మహేష్, మేఘన, శిరీష, సమ్రిన్, రవళి , మమత, విరేశ్వరి, పవన్ కళ్యాణ్, పర్వేజ్ కమల్, రాము, ప్రేమ్, రాహుల్, మధు, శ్రీకాంత్, విజయ్, సమీర్ పాల్గొన్నారు.

విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్లో స్పోర్ట్స్ డే



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, మధుర నగర్‌లో ఉన్న ప్రముఖ విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో 2024 వార్షిక స్పోర్ట్స్ డే ను శుక్రవారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఐపీఎస్ అధికారి రాజీవ్ త్రివేది, అధ్యక్షులుగా ఫిలిం ప్రొడ్యూసర్ దగ్గుపాటి సురేష్ బాబు హాజరై మాట్లాడారు. విజ్ఞాన జ్యోతి స్కూల్ విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లో కూడా ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని నిరూపించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జె. అరుణకుమారి మాట్లాడుతూ 2024 సీబీఎస్ సి పదవ తరగతిలో 135 విద్యార్థులు పాల్గొని అందులో 100% పాస్ అవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ముఖ్యంగా ఎల్కేజీ, యూకేజీ చిన్నారులు చేసిన నృత్యాలు అందర్నీ అబ్బురపరిచాయి. అలాగే విజ్ఞాన జ్యోతి స్కూల్‌కి స్వామి వివేకానంద నేషనల్ ప్రిన్సిపాల్ అవార్డు దక్కడం ఎంతో ఆనందంగా భావిస్తున్నామని తన ఉపన్యాసంలో ప్రిన్సిపాల్ జే. అరుణ కుమారి తెలియజేశారు. అన్నిటికీ మించి అంబ్రెల్లా డాన్స్ అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం విజ్ఞాన్ జ్యోతి స్కూల్ జనరల్ సెక్రటరీ మాజీ ఐపీఎస్ ఆఫీసర్ కే దుర్గాప్రసాద్, చైర్మెన్ జి.కృష్ణ ప్రసాద్ మొదలైన వారు పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లో చదువుతున్న 2363 విద్యార్థులతోపాటు 98 మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని స్పోర్ట్స్ డే ని విజయవంతం చేశారు.







ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఓయూలో రేణుక ఎల్లమ్మ మాత ఆలయంలో పూజలు చేశారు. తర్వాత కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ రామలింగయ్య, డాక్టర్ ఉదయ్, డాక్టర్ వాణి, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ కిరణ్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ అశోక్,డాక్టర్ అజయ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - బంజారాహిల్స్



సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను బంజారాహిల్స్ రోడ్ నెం11లో శుక్రవారం సికింద్రాబాద్ డీసీసీ ఉపాధ్యక్షుడు కొప్పిసెట్టి గోవింద్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి, భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శులు ముంజగళ్ళ విజయ్‌కుమార్, మచ్చ విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాలు, రైతులకు రుణమాఫీ దిగ్విజయంగా జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు భీమ్‌రావు, నజీర్, రమణ, అప్పారావు, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బంజారా హిల్స్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి దేవిని సతీష్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదిగల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదిగ సంఘాల ప్రతినిధులు రక్తదానం చేసి రేవంత్ రెడ్డిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ. మురళీ ధరన్, అడ్వైసర్ చింత స్వామి, కన్వీనర్ కుసపటి శ్రీనివాస్, ఉప అధ్యక్షులు వెంకట్ నర్సయ్య, రాజమౌళి, మహిళా నాయకురాలు పాలడుగు మేరీ, రాజమహేంద్ర మాదిగలు,రెండ్ క్రాస్ సొసైటీ వారు, వైద్య నిపుణులు, రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గ కంటెస్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి అదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పలు డివిజన్ల పరిధిలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఓయూ

సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోత శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను తార్నాక



డిప్యూటీ మేయర్ కార్యాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ లాల్, ప్రవీణ్ లాల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, శ్యామల రమని, నరసింహ, ఖుదుస్, జల్ల బాబు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఓయూ



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా అర్ధరాత్రి నుంచి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కోటూరి మానవత రాయ్ ఆధ్వర్యంలో ఓయూ నుండి పలువురు విద్యార్థి నిరుద్యోగులు బయలుదేరి.. తార్నాక మెట్టుగూడ గాంధీ హాస్పిటల్ వద్ద చలిలో నిద్రిస్తున్న 200 మంది అభాగ్యులకు గురువారం అర్ధరాత్రి రగ్గులు పంపిణీ చేశారు.

నవతెలంగాణ- ఓయూ



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఓయూ రీసెర్చ్ స్కాలర్ యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి శ్రీను ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు శేష్ యాదవ్, వలిగొండ నర్సింహ, బోనాల నగేష్, మెడ శ్రీను, వెంకటేష్ ముదిరాజ్, కొమ్మనిబోయిన సైదులు, కృష్ణ, జగదీశ్, అనంతయ్య, రమేష్ ముదిరాజ్, వెంకట్ గౌడ్, నెహ్రూ నాయక్, అరుణ్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓయూ



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఓయూలో కార్మికులకు ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ, కాంగ్రెస్ సేవాదళ్ నాయకుడు సయ్యద్ రజాక్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ ఖైరతాబాద్ డిస్టిక్ అధ్యక్షుడు సయ్యద్ రజాక్, ఓయూ విద్యార్థి నాయకులు శంకర్ యాదవ్, అభిలాష్, వేముల సురేష్, ప్రవీణ్, అనిల్, నందు, వెంకట్ ముదిరాజ్ , సల్మాన్, సలీం, షోయబ్, జావేద్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పేర్ల బాలు, కొమ్మనబోయిన సైదులు యాదవ్, రెడ్డి శీను ముదిరాజ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఓయూ



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట కొప్పుల ప్రతాప్ రెడ్డి, రాజేష్, మేడ శ్రీను, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు దాకా పరిపాలించి.. ఇదే స్వర్ణ యుగాన్ని అందించాలన్నారు.

నవతెలంగాణ-ఓయూ



ఓయూ జేఏసీ చైర్మెన్, నిరుద్యోగ జేఏసీ ఫౌండర్, తెలంగాణ డాక్టరేట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ.. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా 3 ట్యూబ్స్ రక్తదానం చేశారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్



సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పరిష్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. న్యూ బోయిన్పల్లి సాయి గ్రామర్ హై స్కూల్ 550 మంది విద్యార్థులకు బిస్కెట్స్ పంపిణీ చేశారు. కంటోన్మెంట్ బోర్డు డిస్పెన్సరీలో విధులు నిర్వహిస్తున్న వారికి దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శారదా దే, ఉపాధ్యాయులు రాధ, రజిత, స్థానిక నాయకులు వరప్రసాద్, శ్రీకాంత్, క్రాంతి, ముకేశ్, పవన్, కొమరయ్య జంపన రవి, పవన్, వరప్రసాద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - కంటోన్మెంట్



సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ 100 మంది పురోహితులతో కార్ఖానా లోని శ్రీమహంకాళి దేవాలయ ప్రాంగణంలో లక్ష్మి గణపతి యాగం, మృత్యుంజయ యాగం, నవ చండి శత రుద్ర యాగాలు చేయించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట్



సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సనత్ నగర్ కాంగ్రెస్ యూనిట్, సనత్ నగర్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమీరుపేట్ డివిజన్‌లోని జీహెచ్‌ఎంసీ మైదానంలో పిల్లల కోసం ఉత్తేజకరమైన ఆటలు మరియు పజిల్స్ నిర్వహించారు. పజిల్స్‌లో భాగంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి వంటి ప్రముఖ నాయకుల చిత్రాలను వేరు చేయడానికి, సరిగ్గా సమీకరించడానికి పిల్లలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అమీరుపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట్



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను గ్రేటర్ హైదరాబాద్ వైఎంసీఏ అధ్యక్షులు జయకర్ డేనియల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తర్వాత కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఎల్, ప్రతినిధులు ఆడం రాజ్, జార్జ్, ప్రేమ కుమార్, లేనార్డ్ మెరెన్ తదితరులు పాల్గొన్నారు

వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం

మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. శుక్రవారం మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో అమీర్ పేట మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ ఆవేదన విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌత్ ఇండియా షాపింగ్ మాల్, హనుమాన్ టెంపుల్, కనకదుర్గమ్మ టెంపుల్ తదితర ప్రాంతాల్లో అనేకమంది పేదలు ఎన్నో సంవత్సరాల నుండి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అదేవిధంగా షాపుల ముందు ఫుట్ పాత్ లను ఎత్తుగా నిర్మిస్తున్నారని, దీనిద్వారా దుకాణదారులు, కస్టమర్ లు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చేపడుతున్న పనుల గురించి అధికారులు కూడా స్పష్టంగా చెప్పకపోవడం వలన, వ్యాపారులు, ప్రజలు తీవ్ర గందరగోళానికి గురి కావాల్సి వస్తుందని చెప్పారు. అధికారుల తీరుతో చిరు వ్యాపారులు ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందని, తమ కుటుంబాలు వీధిన పడే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఎవరు ఆందోళన చెందవద్దని, సంబంధిత అధికారులతో కలిసి శనివారం అమీర్ పేటలో పర్యటిస్తామని చెప్పారు. వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్మిత్ సింగ్, వైస్ చైర్మన్ ఉత్తమ్ రాజ్ పురోహిత్, అడ్వైజర్ అశోక్ పురోహిత్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులపై సమావేశం : ఈటల



నవతెలంగాణ - కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు పరిధిలో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించేందుకు గాను శుక్రవారం సర్వసాధారణ సమావేశాన్ని బోర్డు అధికారుల నిర్వహించారు. బ్రిగేడియర్ బోర్డు అధ్యక్షుడు నంజుండేశ్వర సీఈఓ మధుకర్ నాయకుల అధ్యక్షతన జరిగిన సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తదితరులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఎక్స్ అఫీషియో హెూదాలో హాజరైన కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలోని పలు సమస్యలపై సుదీర్ఘ చర్చ చేశారు .ముఖ్యంగా క్యారిడార్ల విషయంపై మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... జూబ్లీ బస్ స్టేషన్ నుండి శామీర్ పెట్ వరకు కారిడార్ ఫ్లై ఓవర్ ను తక్షణమే చేపట్టాలని అన్నారు. ఫ్లైఓవర్ 60 మీటర్లు కాకుండా కొంచెం తగ్గించి, ఫ్లై ఓవర్ పైన కొంచెం పెంచుకోవచ్చు అని చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా ఇండ్లు షాపులు కోల్పోయే వారికి భూమి బదలాయింపు చేస్తామని, TDR ఇస్తామని అనడం కరెక్ట్ కాదు అని, ఎంత ఆస్తి కోల్పోతున్నారో అంతా విలువ గల తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నీటి సమస్య రోడ్ల ఏర్పాటు ఇతర విషయాలపై కూడా అధికారులు చర్చించారు. కాగా కంటోన్మెంట్లో నీటి నిధులు మురుగు కాలువల సమస్య విపరీతంగా ఉందని, ఈ సందర్భంగా ఈటల గుర్తు చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మైతా దశాబ్ది వేడుకలకు ఆహ్వానం

నవతెలంగాణ - బంజారా హిల్స్

మలేషియా తెలంగాణ అసోషియేషన్ గ్లోబల్ ఆర్గనైజేషన్ అఫ్ పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు (మైతా) నవంబర్ 9 తేదీన మలేషియా కౌలాలంపూర్లోని మా ట్రేడ్ ఎగ్జిబిషన్ సెంటర్ సెంటర్లో జరగనున్నాయి. ఈ మహాసభలకు రావాల్సిందిగా పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త సుంకర నరేష్ను దశాబ్ది ఉత్సవాలకు రావాల్సిందిగా మైతా కార్యనిర్వాహక సభ్యులు జూబ్లీహిల్స్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. సదస్సుకు ఆహ్వానించిన సభ్యులకు సంస్థ అధ్యక్షులు సైదం తిరుపతికి సుంకర నరేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసు రమేష్, అగ్ని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ వెహికిల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- శామిర్ పేట ఎస్ హెచ్ ఓ శ్రీనాథ్
- శామిర్ పేట పీఎస్ పరిధిలో నాకాబంధి



నవతెలంగాణ-శామిర్ పేట

మోటార్ వెహికిల్ నిబంధనలు ప్రతిఒక్కరు తప్పనిసరిగా పాటించాలని శామిర్ పేట ఎస్ హెచ్ ఓఎస్ శ్రీనాథ్ వాహనాల యజమానులకు సూచించారు. శుక్రవారం శామిర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్ చౌరస్తా, బిట్స్ పిలాని చౌరస్తాలో ఎస్‌హెచ్‌ఓ శ్రీనాథ్ ఆధ్వర్యంలో.. నాకాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ... సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు వాహనాలను తనిఖీ చేశామని 49 ద్విచక్ర వాహనాలు , 11మూడు చక్రాల వాహనాలు, 9 నాలుగు చక్రాల వాహనాలు సరైన పత్రాలు లేని మొత్తం 69 వాహనాలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలాన్లు విధించామని ఎస్‌హెచ్‌ఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పరశు రాము, హరిక, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు కలిగించొద్దు



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్
- ఉపకార వేతనాల ఆన్‌లైన్ నమోదుపై అవగాహన, శిక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫీజు బకాయిలు ఉన్నాయని డిగ్రీ, ఇంజినీరింగ్ చదివే ఫైనల్ ఇయర్ ఎస్సీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారికి ఇబ్బందులు కలిగించొద్దని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. ఇబ్బదులు పెడితే ప్లేస్‌మెంట్ల విషయంలో చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందనీ, కొంత ఆలస్యమైనా స్కాలర్ షిప్స్ ఆయా కాలేజీల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాలతో 2024-25 విద్యా సంవత్సరానిక గాను ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాల ఆన్‌లైన్ నమోదుపై కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు అవగాహన, శిక్షణా కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ విద్యార్థులకు అందించే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం భారత ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను సవరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానంపై ప్రిన్సిపాల్స్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీజీజీ ప్రతినిధి వినయ్ కృష్ణ అవగాహన కల్పించారు. ఈ ఉపకార వేతనాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 వాటా శాతం ఉంటుంది. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి కాలేజీలో ఈ ఆన్‌లైన్ ప్రక్రియను నిర్వహించేందుకు బాధ్యత గల సిబ్బందిని నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని సూచించారు. ఎలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తగా విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలనీ, ఏదైనా పొరపాట్లు జరిగితే నోడల్ ఆఫీసర్లదే బాధ్యత అన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో జిల్లా వివరాలను నమోదు చేసినట్టు తెలిపారు. కొత్తగా నమోదు చేసుకునే విద్యార్థులు, రెన్యువల్ దరఖాస్తులను కూడా ఈ ఏడాదికి ఆన్‌లైన్ ద్వారానే పంపాలన్నారు. విద్యార్థుల ఆధార్ నెంబర్లను బ్యాంక్ అకౌంట్‌తో సీడింగ్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్లే కాకుండా, పోస్టల్ అకౌంట్లను కూడా సీడింగ్ చేయవచ్చని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్స్ సందేహాలను సీజీజీ ప్రతినిధితో కలిసి జిల్లా వినోద్‌కుమార్ నివృత్తి చేశారు.

ఎన్ఆర్‌సీఎంలో ఆర్థిక విద్యపై సర్టిఫికేషన్ కోర్స్



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో... నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ (నీసం) విత్తి ప్రై.లిమిటెడ్ సౌజన్యంతో రెండురోజుల పాటు ఆర్థిక విద్యపై సర్టిఫికేషన్ కోర్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీసంలో ఫైనాన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.షైక్ మసూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆర్థిక మార్కెట్లపై పొదుపులు, పెట్టుబడుల వ్యూహాలపై ఆచరణాత్మక విశ్లేషణను అందచేశారు. ఈ విధి విధానాల వల్ల భారత ఆర్థిక వ్యవస్థ ఎలా పురోగమిస్తోందో తెలుసుకోవచ్చు అని తెలిపారు. ఇందులో భాగంగా కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ సమాజంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను విమర్శనాత్మక ఆలోచనలతో తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కళాశాల డైరెక్టర్ డా.ఎ మోహన్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం ఎంబీఏ విద్యార్థులకె పరిమితం కాదని, నేటి సమాజంలో ప్రతిఒక్కరు తెలుసుకోదగ్గ అంశమని, అందుకు అనుగుణంగా భవిష్యత్తు ను రూపొందించుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని అప్పుడే ఒక వ్యక్తి భవిష్యత్తుతో పాటు సమాజ భవిష్యత్తు కూడా బావుంటుందని తద్వారా మనదేశం ఆర్థిక పురోగతిని మరింత సాధించగలదని చెప్పారు. తదుపరి ఎంబీఏ విభాగాధిపతి డా. నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మెన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఎ.మోహన్ బాబు, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, ఎంబీఏ విభాగాధిపతి డా.నాగరాజు, పలు విభాయగాధిపతులు విద్యార్థులున్నారు.

రైల్‌లో గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..



- 16.545 కేజీల గంజాయిని స్వాధీనం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రైల్‌లో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని నాంపల్లి హైదరాబాద్ రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 16.545 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఐఆర్‌పి బి.ప్రవీణ్ కుమార్ లింగంపల్లి ఆర్‌పిఎఫ్ సిబ్బందితో కలసి మాదకద్రవ్యాల వ్యాపారుల కోసం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుండగా శుక్రవారం నిర్వహించిన తనిఖీలో పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర పూణే, ధనోవా పోస్ట్‌లో భోద్రి ప్రాంతానికి చెందిన అనిల్ సోనవ్నే కుమారుడు హనుమంత్ ఎలక్ట్రీషియన్, గంజాయి సేవించే అలవాటున్నది. ఈ విషయంలో మహారాష్ట్రలోని పూణెలోని ఎంఐడీసీ లోకల్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై కేసు నమోదు చేయబడింది. అతను ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతు సునాయాసంగా డబ్బు సంపాదించాలని, మాదకద్రవ్యాల ఫీడర్ అయిన విక్కీ అలియాస్ వికాస్ అనే వ్యక్తి అతనిని కలిశాడు. వికాస్ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి గంజాయిని రవాణా చేసే పనిని ప్రతిపాదించాడు, దాని కోసం అతను ప్రతి రవాణాకు రూ.3వేలు చెల్లిస్తానని హామీ ఇచ్చాడు. దీంతో నిందితుడు హన్మత్ హన్మకొండ వెళ్లి విక్కీని కలిశాడు. మూడు రోజులు వేచి ఉన్న తర్వాత ఈ నెల 7వ తేదీన 16.545 కిలోల (03) బండిల్స్‌తో కూడిన రెండు లగేజీ బ్యాగ్‌లను కళ్యాణ్, కర్జాత్‌కు రవాణా చేయడానికి ఏర్పాటు చేశాడు. ఈ గంజాయి సంచులను అందుకున్న నిందితులు కాజీపేట రైల్వేస్టేషన్‌కు చేరుకుని ట్రైన్ నంబర్. 18519 ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్‌లోని జనరల్ కోచ్‌లో ఎక్కారు. ప్రయాణంలో లింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపం లో రైల్వే పోలీసు బృందం అనుమానంతో అతని లగేజీ బ్యాగుల గురించి విచారించగా.. విచారణలో అతను నేరాన్ని అంగీకరించాడు. అతడిని లింగంపల్లి రైల్వేస్టే షన్‌లో అదుపులోకి తీసుకుని పంచనామా నిర్వహించి, రెండు లగేజీ బ్యాగుల్లో (03) ప్యాకెట్లు 16.545 కిలోల గంజాయి, ఒక ఒపో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసు కున్నారు. విక్కీ అలియాస్ వికాస్ పరారీలో ఉన్నారని తెలిపారు.

25శాతం మందికి 'వెరికోస్ వెయిన్స్' సమస్య

- అందుబాటులోకి అత్యాధునిక చికిత్సా విధానాలు
- జాతీయ, అంతర్జాతీయ వైద్య నిపుణులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మన దేశంలో దాదాపు 25శాతం మంది ప్రజలు 'వెరికోస్ వెయిన్స్' సమస్యతో బాధపడుతున్నారనీ, వీరిలో చాలా మందికి శస్త్రచికిత్సలు అవసరం లేకుండానే నయం చేయొచ్చని జాతీయ, అంతర్జాతీయ వైద్య నిపుణులు తెలిపారు. ప్రస్తుతం అనేక అత్యాధునిక చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయనీ, వాటిని అందిపుచ్చుకుని దేశంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా అద్భుతమైన చికిత్సలు చేయొచ్చని వివరించారు. అవిస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని డిస్ట్రిక్ట్-150 కాన్ఫరెన్స్ హాల్‌లో 'జాతీయ స్థాయిలో ఇండియన్ వెయిన్ కాంగ్రెస్-2024'ను శుక్రవారం నిర్వహించారు. దీనికి అవిస్ హాస్పిటల్ వ్యవస్థాపకులు, ప్రముఖ వాస్క్యులర్ ఇంటర్వెన్షనల్ నిపుణుడు డాక్టర్ రాజా వి.కొప్పాల నేతృత్వం వహించారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 100 మంది వరకు వైద్య నిపుణులు ప్రత్యక్షంగా హాజరుకాగా.. బ్రెజిల్ నుంచి కొందరు నిపుణులు ఆన్‌లైన్‌లో హాజరై తమ అభిప్రాయాలు, అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా వెరికోస్ వెయిన్స్ సమస్యను శస్త్రచికిత్సలు అవసరం లేకుండా లేజర్ల ద్వారా, ఇతర మార్గాల్లో నయం చేయడం ఎలాగన్న అంశంపై ఇందులో విస్తృతంగా చర్చించారు. అవిస్ హాస్పిటల్‌లో ఎనిమిదేండ్లుగా ఇప్పటికీ దాదాపు 40 వేల మందికి పైగా రోగులకు శస్త్రచికిత్స అవసరం లేకుండా నయం చేశామనీ, ఈ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం చాలా ముఖ్యమని డాక్టర్ రాజా వి.కొప్పాల అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయంగా పేరున్న డాక్టర్ రోడ్రిగో గోమ్స్ డీ ఒలీవియెరా, డాక్టర్ రాజేష్ వాసు, డాక్టర్ ఫెర్నాండో ట్రెస్ సిల్వేరియా లాంటి వాస్క్యులర్, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ నిపుణులు ఈ సదస్సుకు హాజరై.. అంతర్జాతీయంగా ఈ రంగంలో వస్తున్న పలు మార్పులు, చికిత్సా విధానాలు, ఎదురవుతున్న సవాళ్ల గురించి సుదీర్ఘంగా చర్చించారు. వీరితోపాటు వాస్క్యులర్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు కూడా పాల్గొన్నారు.

దొడ్డతొరుగు సరస్సు పరిశీలన





నవతెలంగాణ-సిటీబ్యూరో

బెంగుళూర్ టూర్ తర్వాత హైడ్రా మరింత దూకుడు పెంచనుంది. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణతోపాటు పార్కులు, నాలాలు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించనున్నారు. బెంగుళూర్ మహానగరంలో దాదాపు 350 ఆక్రమణలోవున్న చెరువులను మంచినీటి సరస్సులుగా మార్చడంలో కర్ణాటక ప్రభుత్వం విజయం సాధించింది. ఈ నేపథ్యంలో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణపై అక్కడ అధ్యనం చేస్తున్న హైడ్రా బృందం వాటి ఫలితాలతో హైదరాబాద్‌లోని చెరువుల పునరుజ్జీవంలో అమలు చేయనున్నారు. శుక్రవారం దొడ్డతొరుగు చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెరువులను సహజ సిద్ధంగా చేయడం తోపాటు వివిధ దశల్లో అభివృద్ధి చేయడం ఎలా తదితర అంశాలపై 'లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా' ఆనంద్ మల్లిగవడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కర్ణాటక ట్యాంక్ కన్సర్వేషన్, డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులతో సమావేశమైన హైడ్రా కమిషనర్ 'కేటీసీడీఏ' యాక్ట్ 2014ను పరిశీలించారు. అంతేకాకుండా దాని సీఈఓ రాఘు వన్‌తో సమావేశమయ్యారు. చెరువుల పరిరక్షణలో 'కేటీసీడీఏ' చేపడుతున్న చర్యలపై అధ్యయనం చేశారు. ముఖ్యంగా ఎఫ్‌టీఎల్‌తో పాటు బఫర్ జోన్స్‌లో వున్న భూమిలో ఎంత మొత్తం ప్రభుత్వ భూమిగా పరిగణిస్తామ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్‌ను కర్ణాటకలో మాగ్జిమం వాటర్ లెవెల్‌గా పిలుస్తారని సీఈఓ రాఘవన్ తెలిపారు. కర్ణాటకలో 'దిశాంక్ ఆప్‌లో' ప్రభుత్వ భూమి, పట్టా భూమి ఏది అనే వివరాలతో పాటు ఆ భూమి హక్కుదారుడు ఎవరు, ఆ భూమికి సంబంధించిన పూర్తి వివరాలు సులభం గా తెలుసుకునే వీలుంటుందని వివరిచారు. ముఖ్యంగా చెరువు ఆక్రమణల తొలగింపులో 'కేటీసీడీఏ' అనుసరిస్తున్న విధానాలను అధ్యయ నం చేశారు. చెరువుల అభివద్ధిలో 'డీపీఆర్' రూపొందించడం, దానిని టెక్నికల్ టీం అధ్యయనం చేయడం తర్వాత పనులను చేపట్టడం విధానాలను వివరించిన హైడ్రా బృందానికి రాఘవన్ వివరించారు.

మైనర్ బాలికను పెళ్లి చేసుకున్న వ్యక్తి అరెస్ట్..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఓ వ్యక్తి మైనర్ బాలికను పెళ్లి చేసుకోగా సుల్తాన్ బజార్ పోలీస్‌లు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా మిర్యాలగూడ, ఆళ్లగడప గ్రామానికి చెందిన వంశీ (ఫోటోగ్రాఫర్), సూర్యాపేటకు చెందిన ఓ మైనర్ బాలిక కోఠి ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ చేస్తుంది. బాలిక ఆళ్లగడ్డలోని తన చుట్టాల ఇంటికి వెళ్లగా వంశీ అక్కడ పరిచయం అయ్యాడు. ఈ క్రమంలో నాలుగు సంవత్సరాలుగా వీరువురి మధ్య ప్రేమ ప్రయాణం నడిచింది. కాగా ఈ నెల 2న బల్కంపేటలోని ఎల్లమ్మ దేవస్థానంలో పెళ్లి చేసుకున్నారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితున్ని చాదర్ఘాట్ రోడ్ వద్ద పట్టుకున్నారు. అనంతరం రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు..

IN THE COURT OF THE HON'BLE II Addl. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT:: MALKAJGIRI
I.A. No. 584 OF 2022 IN O.S. No. 184 OF 2016

BETWEEN:
P. Venkat Reddy ...Petitioner/Plaintiff
AND
1. Singaraju Nageshwara Rao and others ...Respondents/Defendants

To
1. Singaraju Nageshwara Rao, S/o. Late Krishna Murthy,
2. Singaraju Sita, W/o. Late Krishna Murthy
3. Singaraju Ram Narayana, S/o. Late Krishna Murthy,
4. Singaraju Ravi Shankar, S/o. Krishna Murthy,
All are R/o: 1st floor, Plot No.5, Meenakshi Estate Colony, Jeedimetla, Hyderabad.

Take notice that the Plaintiff filed a above suit for Declaration and perpetual Injunction vide in I.A. No. 584 of 2022 in O.S. No. 184 of 2016 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge, Medchal-Malkajgiri District at Malkajgiri, with regard to the suit schedule property House bearing No.1-6-192, Plot No.86/A, in Sy. No. 34, admeasuring land area of 210 Square Yards. Situated at Phanigir Colony, Kothapet Village, Uppal Mandal, earlier Ranga Reddy District, presently Medchal-Malkajgiri under GHMC limits and bounded by North : H.No.1-6-192/A, South : H.No.1-6-193 on Plot No.86/B, East : 25 feet vide road, West : H.No.1-6-191, and the case is posted on **25-11-2024 AT 10:30 AM** before the above said Hon'ble Court. If anybody is having objection over the said matter, may appear on the said date before the above said Hon'ble Court for filing of counter or any, otherwise, the Hon'ble court will proceed on merits and pass orders as per records available.

// BY THE ORDERS OF THE HON'BLE COURT //
Sd/-
S.VIJAY PRASHANTH
ADVOCATE
// COUNSEL FOR PLAINTIFFS //

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE, AT: IBRAHIMPATNAM
I.A.NO.1381 OF 2021 IN O.S.NO. 190 OF 2021

BETWEEN:
M.JAYA PRADA And others ...PETITIONERS/PLAINTIFFS
AND
BOLLA SEETHAIAH And others ...RESPONDENTS/ DEFENDANTS/PROPOSED DEFENDANTS

To
R/P.D-13 Kotha Rekha, W/o Late Kotha Madhu, Age: Major, Occ: Housewife, R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd
R/P.D-14 Kotha Bhanu Prasad, S/o Late Kotha Madhu, Age: Major, Occ: not knownR/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd
R/P.D-15 Kotha Babitha, D/o Late Kotha Madhu, Age:Major, Occ: not known R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd

NOTICE

The Petitioners/Plaintiffs herein had filed the above I.A.under Order 22, Rule 3 of CPC against the Respondents/Defendants which includes you. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said I.A. and the matter is posted **on 25.11.2024 at 10.30 a.m**. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- V.SESHAGIRI RAO,
K.Kavitha
Advocates, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE,CITY CIVIL COURT, HYDERABAD
O.P.NO. 447 OF 2015

Between :
THE SPL. DY COLLECTOR, LA, GHMC,HYD. ...REFFERING OFFICER
AND
SYED ASKAR ALI ......CLAIMANT

TO,
SYED ASKAR ALI H.No:10-3-274/2,LAKIDIKAPOOL TO SAROJINI DEVI EYE HOSPITAL Hyderabad-District.

Please take notice that in pursuant to the reference made under section 18 by the referring officer, the present OP is registered and the same is posted to 28.11.2024. Therefore, you are hereby called upon to appear before the above said Hon'ble court either in person or through an Advocate on 28.11.2024 at 10.30 AM , Failing which the matter will be decided in your absence as per Law.

"BY ORDER OF THE COURT"
B.JANARDHAN
ADVOCATE
GOVERNMENT PLEADER
CITY CIVIL COURT,HYDERABAD
Kundanika Residency, C-Lane, DD Colony, Bagh Amberpet Hyd-13,
Cell: 9948097474.
Email.janardhanbaile@gmail.com

IN THE COURT OF THE X TH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT :: HYDERABAD
O.S.NO.5148/2024

Between :
1. Mettugari Sravanthi, 46 years, Wife of mettugari kasavulu Satiah kumar,
2. Mettugari Vaishanvi, aged about 24 years, Daughter of Mettugari Kesavulu Satish Kumar, occ : Private Service,
3. Mettugari Ajay Kumar, aged about 22 years, S/o. Mettugari Kesavulu Satish Kumar, occ : Private service.
All are resident of House No.1-8-518/307/15/A, N.B.T. Nagar, Pati gadda Road, Secunderabad -3 ....Plaintiffs

-VERSUS-

1.The Tahasildar/Mandal Revenue Officer, Secunderabad Mandal Revenue Office, Telangana State.
2. To
ALL CONCERNED
(To whom so ever concerned) ....Respondents

Public Notice

Please take notice that the Plaintiffs have filed above suit for Declaration of Legal Heirs against you for declaring the Plaintiffs are the sole and whole legal heirs of deceased Mettugari Kasavulu Satish Kumar, S/o. Late. Galaiah the same is coming for your appearance on 04.12.2024. If anyone has any objections, you are hereby directed to appear before the court either in person or through Advocate on 04.12.2024 at 10.30 AM failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
T.Siva Sankar
Advocate
#1-8-518/A/4,N.B.T Nagar, Patigadda Road Secunderabad-03
Cell 8179796120

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE, AT: IBRAHIMPATNAM
I.A.NO.306 OF 2022 IN O.S.NO.190 OF 2021

BETWEEN:
M.JAYA PRADA And others ...PETITIONERS/PLAINTIFFS
AND
BOLLA SEETHAIAH And others ...RESPONDENTS/ DEFENDANTS/PROPOSED DEFENDANTS

To
R/P.D-13 Kotha Rekha, W/o Late Kotha Madhu, Age: Major, Occ: Housewife, R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd
R/P.D-14 Kotha Bhanu Prasad, S/o Late Kotha Madhu,Age:Major Occ: not knownR/o2-3-647/K/17/C,NewPremnagar, Amberpet,Hyd
R/P.D-15 Kotha Babitha, D/o Late Kotha Madhu, Age: Major, Occ: not knownR/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd

NOTICE

The Petitioners/Plaintiffs herein had filed the above I.A.under Section 5 of Limitation Act against the Respondents/Defendants which includes you. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said I.A. and the matter is posted **on 25.11.2024 at 10.30 a.m.** Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- V.SESHAGIRI RAO,
K.Kavitha
Advocates, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 5216 OF 2024

BETWEEN:
Donakonda Venkatasubbamma & others ... Plaintiffs
AND
1. The Tahsildar, Musheerabad Mandal, Hyderabad.
2. All concerned. ... Defendants

To,
All Concerned. ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed suit for Declaration to declare the Plaintiffs herein are the legal heirs of Late D. Radhakrishna Murthy H/o. Donakonda Venkatasubbamma and the same is stand posted to 09-12-2024 if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S. Rajkumar
G. Nagesh
Mirza Abbas Ali Khan
Advocates
Office at 3-6-128/3, Hyderguda, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT. AT L.B.NAGAR
E.P.NO..102 OF 2023 IN O.S.NO. 2078 OF 2014

Between:-
Syed Ghaziuddin (Died per L.Rs) Smt. Faiz Unnisa Begum and others ..Decree-Holders
And
Smt. Arshia Mohiuddin @ Samrah ..Judgment Debtor

To,
J.Dr. Arshia Mohiuddin @ Samrah, D/o. Mirza Moinuddin Baig, Aged 47 years, R/o.H.No.11-3-1188, Habeebnagar, Mallepally, Hyd.

Take notice that the Decree-Holders filed the above Execution Petition against you for execution of Regular Registered Sale Deed infavour of Decree-Holders in pursuance to the Decree passed by this Hon'ble Court in O.S.No.2078/2014 Darted 07-08-2015 in respect of the E.P. Schedule Property and the said case is stands posted to 26-11-2024 for your appearance and counter if any. Hence, you are hereby directed to be appear before the above Hon'ble Court on 26-11-2024 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the Property bearing Plot No.49, in Sy.No.66/3, admeasuring 300 Sq.yards, situated at Raidurg Pam Maqta Village, Serilingampally Mandal or Taluq. Ranga Reddy District and bounded by:
NORTH :: Plot No.58
SOUTH :: 60' feet wide Road
EAST : Plot No.48.
WEST : Plot No.50

(BY ORDER OF THE COURT)
Sd/-
(C.SRI RAM)
Advocates, Hyd.
Counsel for the Decree-Holder

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE,CITY CIVIL COURT, HYDERABAD
O.P.NO. 35 OF 2015

Between :
THE SPL. DY COLLECTOR,LA,GHMC,HYD. ...REFFERING OFFICER
AND
ZEHRA FATIMA ......CLAIMANT

TO,
ZEHRA FATIMA,H.No:10-3-311/1, Mallepally Village,Asifnagar-Mandal,Hyderabad-District.

Please take notice that in pursuant to the reference made under section 18 by the referring officer, the present OP is registered and the same is posted to 27.11.2024. Therefore, you are hereby called upon to appear before the above said Hon'ble court either in person or through an Advocate on 27.11.2024 at 10.30 AM , Failing which the matter will be decided in your absence as per Law.

"BY ORDER OF THE COURT"
B.JANARDHAN
ADVOCATE
GOVERNMENT PLEADER
CITY CIVIL COURT,HYDERABAD
Kundanika Residency, C-Lane, DD Colony, Bagh Amberpet Hyd-13,
Cell: 9948097474.
Email.janardhanbaile@gmail.com

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE, AT: IBRAHIMPATNAM
I.A.NO.304 OF 2021 IN O.S.NO.190 OF 2021

BETWEEN:
M.JAYA PRADA And others ...PETITIONERS/PLAINTIFFS
AND
BOLLA SEETHAIAHAnd others ... RESPONDENTS/ DEFENDANTS/PROPOSED DEFENDANTS

To
R/P.D-13 Kotha Rekha, W/o Late Kotha Madhu, Age: Major, Occ: Housewife, R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd
R/P.D-14 Kotha Bhanu Prasad, S/o Late Kotha Madhu, Age:Major Occ:not known R/o 2-3-647/K/17/C, New Premnagar,Amberpet,Hyd
R/P.D-15 Kotha Babitha, D/o Late Kotha Madhu, Age: Major, Occ: not known R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd

NOTICE

The Petitioners/Plaintiffs herein had filed the above I.A. filed under Order XXII Rule 4, R/w Sec.151 of CPC seeking to implead the proposed L.Rs of deceased Respondent/Defendant No.3 as a Respondents/ Defendant Nos.13 to 15 in the main suit against the Respondents/Defendants which includes you. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said I.A. and the matter is posted **on 25.11.2024 at 10.30 a.m.** Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- V.SESHAGIRI RAO,
K.Kavitha
Advocates, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
O.S No.916 OF 2024

BETWEEN:
Sri. NEELAM SAI KUMAR & Anr. ...Plaintiffs
AND
The Mandal Revenue Officer, Alwal Mandal & Others ...Defendants

To
All Concerned ...Defendant No.2
Sir,

Please take notice that the above plaintiffs filed Suit For Declaration Of The Plaintiffs As Legal Heirs Of The Deceased Late Sri. Neelam Ramchander and Late Sri. Neelam Lalitha against you. When it came up for consideration the Hon'ble Court was pleased to direct the Plaintiff to issue service of notice through Paper Publication to you and posted the matter for appearance on 19-11-2024 at 10.30 A.M. before the above Court either in person or through your Counsel. If none of the parties appear on the above date on the above court the matter will be heard as per law.

//BY ORDER OF THE COURT//
D. MADHAVA RAO
G. VINAYA BHUSHAN
T. CHAITHANYA
ASHISH MALATHKER
Advocates,
M/s DMR LAW CHAMBERS
#41, ISHAQ COLONY, WELLINGTON ROAD, SECUNDERABAD - 500015
+91 9705494531

IN THE COURT OF THE HON'BLE III ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. NO. 496 OF 2024

Between :
Chimalgi Usha Uday & Ors. .....Plaintiffs
AND
Dy. Commissioner,GHMC & Ors. .....Defendants

To,
ALL CONCERNED,

This is to bring to the notice of the general public that the above named plaintiffs have filed the above O.S. No.496 of 2024 on the file of Hon'ble III Addl. Chief Judge, City Civil Court at Hyderabad for Declaration as Legal Heirs with respect to the immovable Property vide;1) First Floor of the Residential House bearing No.3-4-60/6 at Lingampally, Hyderabad 2) 1/3 share in First Floor in Residential house bearing municipal No.2-2-647/273/2 at Amberpet 3) undivided 1/3 rd share in premises bearing No.3-4-60/6 in 1/4 th undivided share of land admeasuring 146 Square Yards at Lingampally 4) Plot No.66&67 in Survey No.105 at Dharwad, Hubballi belonging to the deceased Late Chimalgi Uday Raghvendra@Uday Raghavendra Chimalgi. The said O.S. stands posted to **09.12.2024.** If any members of general public has any objection of the same, they are hereby called upon to appear before the court of Hon'ble III Addl Chief Judge at Hyderabad on 09.12.2024 at 10.30.a.m. failing which the court shall proceed with the next step in the matter.

ISSUED UNDER ORDERS OF THE COURT//
M. Kirankumar,
Advocate
C/o Shri. Udaykumar
H.No.3-4-180, Lingampally, Kachiguda, Hyd - 500027

భారత్ స్కౌట్స్ గైడ్స్ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ లోగో ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత్ స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర 75 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయంలో డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ లోగోను స్కౌట్స్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టేట్ సెక్రటరీ సీజే అరుణ్ కుమార్, జాన్ శ్యాముల్ మాట్లాడుతూ 9వ తేదీ (నేటి) నుండి 11వ తేదీ వరకు దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయంలో సెలబ్రేషన్స్ జరుగుతున్నాయని తెలిపారు. మొదటి రోజు శనివారం రాష్ట్ర గవర్నర్ హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. 75 సంవత్సరాల స్కౌట్ జెండాను ఆవిష్కరించి ఈ ఉద్యమంలో సేవలు అందిస్తున్న సీనియర్ లీడర్లను సన్మానించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జిల్లా అగ్నిమాపక అధికారి టి.వెంకన్న, గౌలిగూడ అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ ఎన్.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అగ్నిమాపక భద్రతపై అవగాహన కల్పించారు. ఫైర్ సేఫ్టీపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. రోగుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

అధికారులు.. కేసులు..!

- ఏసీబీ వలలో రెవెన్యూ, విద్యుత్ ఉద్యోగులు
- పలువురు సబ్ రిజిస్ట్రార్లపై కేసులు నమోదు
- ఆరు నెలల్లో ఏసీబీకి చిక్కిన ఆరుగురు
- అయినా మారని కొందరి తీరు..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఓ వైపు ఐటీ, రియల్ ఎస్టేట్, పరిశ్రమలు, మరోవైపు ఎడ్యుకేషన్, హెల్త్ హబ్‌గా విరాజిల్లుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ఆనుకుని ఉండటంతోపాటు ఇటీవలే దాదాపు 90శాతం జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో అర్బన్ జిల్లా మారిపోయింది. జిల్లాలో దాదాపు 11 వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు, 5 వేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు ఉన్నాయి. దీనికితోడు సిటీకి సగ భాగం శివారు ప్రాంతం కావడంతో దుండిగల్, కుత్బుల్లాపూర్, జవహర్ నగర్, మేడ్చల్, కీసర, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, ఘట్‌కేసర్, అల్వాల్, మల్లంపేట లాంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీనితోడు వేల సంఖ్యలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కూడా ఉన్నాయి. దీంతో ఏదైనా అవసరం నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్యులకు కొందరు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. జిలాల్లో దాదాపు మేజర్ కార్యాలయాల్లో అవినీతి వేళ్లూనుకుంది. కొన్ని శాఖల్లో చేతులు తడిపితే తప్ప కాగితం కార్యాలయం గడప దాడటం లేదు. అవసరం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే అడిగినంత ఇచ్చుకోలేక, అటు సమయానికి పనులు కాక, సామాన్యులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అధికారుల వేధింపులకు విసుగు చెందుతున్న తప్పనిసరి పరిస్థితుల్లో ఏసీబీని ఆశ్రయిస్తే, ఏసీబీకి పట్టు బడుతుండగా.. మరి కొందరు వారి పాపం పండి పలు కేసుల్లో ఇరుక్కుపోతుండగా.. ఇంకొందరిపై కేసులు సైతం నమోదవుతున్నాయి. అయినా కొందరు అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. గడిచిన ఆరు నెలల కాలంలో దాదాపు ఆరుగురు అధికారులు ఏసీబీకి పట్టుబడగా.. పలువురు అధికారులు వివిధ కేసుల్లో బాధితులుగా ఉన్నారు.

> "అధికారుల అవినీతి రోజురోజుకూ పెరిగిపోతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. కొందరు నాయకులతో కుమ్మక్కు అవుతుంటే.. మరికొందరు రియల్టర్లతో చేతులు కలుపుతుండగా.. మరికొందరు ప్రభుత్వ భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతుండగా.. ఇంకొందరు ఏసీబీకి పట్టుబడుతుంటే.. మరికొందరు అధికారులపై కేసులు నమోదవుతున్నాయి. అయినా వారిలో ఏమాత్రమూ మార్పు రావడం లేదు. దొరికితే దొంగ.. దొరక్కపోతే దొర అన్న చందంగా వ్యవహరిస్తుండటం గమనార్హం."



ఆరు నెలలు.. ఆరుగురు అధికారులు..

జిల్లాలో కొందరు అధికారులు ఏసీబీని లెక్క చేయడం లేదు. ఆరు నెల్లల్లో ఆరుగురు అధికారులను ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయినా అవినీతి విషయంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. రెవెన్యూ మున్సిపల్, విద్యుత్ అధికారులే ఎక్కువగా ఏసీబీ ట్రాపులో పట్టుబడుతున్నారు. జిల్లా శివారు ప్రాంతం కావడంతో భూములకు ఎక్కువ విలువ ఉంది. ధరణి ఏర్పాటుతో భూ సంబంధిత సమస్యలు ఎక్కువ అయ్యాయి. ఇదే అదనుగా భావించిన కొందరు రెవెన్యూ అధికారులు లంచాలు డిమాండ్ చేస్తున్నట్టు బాధితులు ఏసీబీకి ఫిర్యాదు చేస్తున్నారు.

గతంలో కీసర తహసీల్దార్‌గా పని చేసిన ఓ అధికారి ఏకంగా రూ.కోటి నగదుతో ఏసీబీకి దొరికి కటకటాల పాలై చివరికి జైలులో ఆత్మహత్య చేసుకున్నారు. పాస్ పుస్తకాలిచ్చేందుకు శామిర్‌పేట తహసీల్దార్ ఏకంగా రూ.10లక్షలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. టీజీఎస్పీడీసీఎల్ హబ్సిగూడ శాఖలో పని చేస్తున్న జూనియర్ అకౌంటెంట్ అదే శాఖలో పని చేస్తున్న మరో ఉద్యోగి తనకు రావాల్సిన బకాయిల కోసం వెళ్తే లంచం డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కూడా ఓ కేసు నుంచి తప్పించేందుకు లంచం తీసుకుంటూ ఇటీవల ఏసీబీకి పట్టుబడ్డాడు. ఇటీవల ఘట్‌కేసర్ మున్సిపల్ ఏఈ, వర్స్ ఇన్‌స్పెక్టర్ ఓ కాంట్రాక్టర్‌ను లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు చిక్కారు.

కలెక్టరేట్‌లోనూ లంచాలు..

ఆయా మండలాలు, మున్సిపల్ కార్యాలయాలు, విద్యుత్ శాఖలు అంటే ఏమో కానీ.. కలెక్టరేట్‌కు కూడా లంచాలకు కేరాఫ్‌గా మారుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఏకంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కొనసాగే కలెక్టరేట్‌లోనూ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తుండటం గమనార్హం. గతంలో రూ.45వేలు లంచం తీసుకుంటూ జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏబీసీకి చిక్కారు. ఇటీవల కలెక్టరేట్‌లోని జిల్లా కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏబీసీకి చిక్కారు.

పలు కేసులు నమోదు

లంచాలు తీసుకుంటూ కొందరు అధికారులు ఏసీబీకి పట్టుబడితే.. మరికొందరు భూ సంబంధిత వ్యవహారాల్లో కేసులను ఎదుర్కొంటున్నారు. ఈ కోవాలోకి ఎక్కువగా సబ్ రిజిస్ట్రార్స్, తహశీల్దార్లు వస్తారు. ప్రగతినగర్ వాసవీ ఎన్‌క్లేవ్ సమీపంలో ప్లాట్‌ను తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలతో కుత్బుల్లాపూర్‌లో పని చేసిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లపై కేసు నమోదైంది. ప్రభుత్వ భూమిని ప్రయివేటు భూమిగా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. అక్కడ పని చేసిన తహశీల్దార్‌తోపాటు సబ్ రిజిస్ట్రార్‌పై కేసు నమోదైంది. ఇటీవల సికింద్రాబాద్ సబ్‌రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న, గతంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసి జ్యోతిపై ఇటీవలే కేసు నమోదైంది. నకిలీ పత్రాలతో స్థలం రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్‌గా పని చేసిన ఓ అధికారి ఆగస్టులో సస్పెన్షన్‌కు గురయ్యారు. గతంలో సంగారెడ్డిలో పని చేసే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా భూములను రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలతో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ సస్పెండ్ చేశారు. నిజాంపేట మున్సిపాల్టీ పరిధిలోని ఎర్రకుంట చెవురు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలకు సహకరించినట్టుగా ఆరోపణలు రావడంతో నిజాంపేట తహశీల్దార్‌పై ఆగస్టు 30వ తేదీన పోలీసులు కేసు నమోదు చేశారు.

తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి



- ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తప్పులేని ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల ఓటరు జాబితా పరిశీలకులు, రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం అన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో తప్పులు లేని ఓటరు జాబితా తయారుపై పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ప్రధాన భూమిక ఉంటుందని, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం ప్రత్యేక ముసాయిదా ఓటరు జాబితా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విడుదల చేశారన్నారు. ఆ జాబితాలో తప్పుల సవరణకు అవకాశం కల్పించారని, అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వరకు అవకాశం ఉందన్నారు. నవంబర్ 9 ,10న ప్రత్యేక క్యాంపెయిన్ ఉందన్నారు. డిసెంబర్ 24న క్లెయిమ్ అండ్ అబ్జెక్షన్ పరిష్కారం చేస్తారని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఓటరు జాబితాపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 1న ఫైనల్ చేస్తారని, తుది ఓటరు జాబితాను జనవరి 6న విడుదల చేస్తారని తెలిపారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీకి నియోజకవర్గ ఈ.ఆర్.ఓ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం వారం వారం నిర్వహిస్తారని, అక్కడ కూడా ఓటరు జాబితాపై ఏమైనా పొరపాట్లుంటే సూచనలు, సలహాలను ఇవ్వొచ్చున్నారు. అనుమానాలు, అపోహలు లేకుండా ఓటరు జాబితా తయారీలో పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. బూత్ స్థాయి అధికారి వద్ద ఇటీవల విడుదల చేసిన ఓటరు జాబితా మాత్రమే ఉండలని ఆదేశిం చారు. ఓటరు జాబితా నమోదు, జనవరి 1, 2025 తేది నాటికి 18 సంవత్స రాలు నిండిన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవచ్చునన్నారు. అందుకు కాలేజీలలో ఓటరు నమోదుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిషనల్ కమిషనర్ అలి వెలు మంగతాయారు, కాంగ్రెస్ పార్టీ నుంచి నాగర్ కర్నూల్ ఎం.పీ మల్లు రవి, ఎంఐఎంఐ నుంచి చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫీకర్ అలీ, బి జేపీ పార్టీ నుంచి మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైర్మెన్‌ను సన్మానించిన జే.సత్యనారాయణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ ప్రభుత్వం ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన కాల్వ సుజాతను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేస్తున్న జె.సత్యనారాయణ, టీపీసీసీ కార్యదర్శి పాశం రాజేందర్ యాదవ్ తదితరులు

అంబర్ పేట కబేలాకు వెంటనే టెండర్లు వేయాలి

- లీజు పొడగింపు ఆపాలి
- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంబర్ పేట కబేలాను నిర్వహించే కాంట్రాక్ట్ పిరియడ్ ఏప్రిల్ 2024లో ముగిసినప్పటికీ టెండర్లు వేయకుండా లీజును పొడిగించడం దారుణమని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. ఏప్రిల్ నుండి ఆరు నెలల పాటు పొడిగించిన జీహెచ్ఎంసీ అధికారులు మరోసారి పొడిగించడానికి ప్రయత్నిం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టెండర్లు వేయకుండా లీజ్ పొడిగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. 2021 ఏప్రిల్‌లో అన్మోల్ ట్రేడింగ్ కంపెనీ అల్ ఆహాద్ కంపెనీలతో కూడిన కన్సార్టియంతో మూడేళ్ల కాలానికి ఒప్పందం కుదుర్చుకున్న జీహెచ్ఎంసీ, 2024 ఏప్రిల్ కంటే ముందే టెండర్ ప్రక్రియ మొదలుపెట్టకుండా సమయం లేదంటూ లీజ్ పొడిగిస్తూ వెళ్తున్నారని తెలిపారు. లీజ్ పొడిగింపులో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందన్నారు. గత కొన్నేళ్లుగా చెంగిచెర్ల కబేలాలో గత ప్రభుత్వం ఇదే రకమైన అక్రమాలకు పాల్పడిందని, ఈ ప్రభుత్వం కూడా అంబర్‌పేటలో అదే పద్ధతి కొనసాగిస్తోందన్నారు. లీజ్ పొడిగింపు తక్షణమే ఆపాలని, టెండర్ ప్రక్రియని వెంటనే మొదలు పెట్టాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

మాల సామాజికవర్గ యువత స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలి

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాబోయే స్థానిక ఎన్నికల్లో మాల సామాజిక వర్గ యువత ఎన్నికల్లో నిలబడి పోటీ చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. తమ రాజకీయ ఉనికి, మాల సామాజికవర్గ బలాన్ని నేటి పాలకులకు చూపించాలన్నారు. తెలంగాణతో పాటు ఏపీ రాష్ట్రాల్లో తమను తక్కువ చేసి చూస్తున్న అగ్రవర్ణ రాజకీయ పార్టీల కు ఈ స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సర్పంచ్ పదవి నుంచి కా ర్పొరేటర్ వరకు స్వతంత్రంగా పోటీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామా, గెలుస్తామా అనే అంశాలపై ఆలోచించకుండా రాజకీయ రంగంలోకి మాల యువత ముందుకు రావాల ని సూచించారు. కొన్ని దశాబ్దా ల కాలం పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలలో కొన్ని కుటుంబాలే నిరంతరం రాజకీయ పదవులు అనుభవిస్తు న్నారని, ఇలా చేస్తే మిగతా కుటుంబాల యువతకు అన్యాయం చేసిన ట్లేనని ప్రశ్నిం చారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ యువకులు ఉన్నారన్నారు. కేవలం నాయకులు వారి రాజకీయ లబ్ధి కోసం కులాలను, కుల సంఘాలను అడ్డం పెట్టుకుని తరతరాలుగా వారే రాజకీయ ప్రతినిధులుగా పదవులు అనుభవిస్తున్నారని, ఇది అన్యాయమన్నారు. ఈ అంశంపై బహుజన రాజకీయ కురవృద్ధులు ఆలోచించుకోవాలని పబ్బతి శ్రీకృష్ణ కోరారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతులు కల్పించాలి

- డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు హస్మి బాబు ఎండీ.జావీద్

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నగరంలో నీలోఫోర్, గాంధీ, ఉస్మానియా, కింగ్ కోఠి ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు హస్మి బాబు ఎండీ.జావీద్ లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలోఫర్ ఆస్పత్రిలో నీళ్ల లేక ఇబ్బందులకు గురయ్యారు. బోర్లు పనిచేయకపోవడంతో సర్జరీలు నిలిచిపోయాయి రాష్ట్రంలోనే చిన్నపిల్లల పెద్ద ఆస్పత్రిగా పేరుగాంచిన నీలోఫర్‌లో రెండు రోజుల క్రితం సంపు వద్ద ఉన్న బోరు పాడవడంతో ఎమర్జెన్సీ భాగంలో నీటి కొరత ఏర్పడిందని తెలిపారు. రెండు రోజులుగా నీరు అందక నంకం చూసినట్లు రోగులు సహాయకులు ఆవేదన చెందుతున్నారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తరచుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అనేక సమస్యలతో సతమతమవుతూ ప్రజలకు సరైన వైద్యాన్ని అందించలేక పోతున్నారు. తక్షణమే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అన్ని ఆస్పత్రులను సందర్శించి కనీస అవసరాలు, మౌలిక వసతులను కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడానికి చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా ఎం.కృష్ణ సాహితీ'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా ఎం.కృష్ణ సాహితీని శుక్రవారం ఏర్పా టు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్ష లుగా బి.రెబెకా కవిత, నటరాజన్, బి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా సుక్క సునయన, సంయుక్త కార్యదర్శులుగా కె.ఎన్.రాధా రాణి, దివ్యలోచన, షేక్ సోహెల్, కోశాధికారి గా డి.రోజా, కార్యనిర్వాహక సభ్యుల గా రేఖ, మహమ్మద్ ముర్తుజా, అంజలి, సోనాలి నాగ్దావ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అసోసియేషన్ హైద రాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఎం.కృష్ణ సాహితీ మాట్లాడుతూ నేటి రోజుల్లో విద్యార్థుల్లో పెరిగిపోతున్న విపరీత పోకడ లకు మానసికంగా అపసవ్యంగా ఉండడమే కారణమన్నారు. సైకాలజిస్టులకు రాష్ట్ర స్థాయిలో ఒక "సైకాలజిస్ట్స్ కౌన్సిల్" ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి కళాశాలలో ఒక సైకాలజిస్ట్ ని నియమిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజానికి ఇబ్బందికరంగా ఉండే సమస్యల పట్ల అవగాహన తరగ తులు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో జిల్లాల్లోని సైకాల జిస్టులలో కౌన్సిలింగ్ నైపుణ్య పెంపుదలకు గాను త్వరలో "కౌన్సిలింగ్ మెళకువలు వినూత్న ప్రక్రియలు" అనే అంశం పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముజీబ్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

- ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ- సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాప అధ్యక్షులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే కాన్సర్ ఆస్పత్రి ప్రాంగణంలో కేక్ కట్ చేసి, సుమారు వెయ్యి మంది రోగులకు వారి సహాయకులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఎం.ఎన్.జె కాన్సర్ ఆసుపత్రి సంచాలకులు శ్రీనివాసులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ సీఎం చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా విక్రమ్ కుమార్, సహాధ్యక్షుడు కే.ఆర్. రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గం ఖాలెద్ అహ్మద్ వైదిక్ శస్త్ర, ముఖీమ్ , శ్రీధర్, యూనిట్ సభ్యులు శివ కుమార్, చంద్ర శేఖర్, ఏ పి ఆర్ ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, ఉస్మాన్ అలీ ఉస్మాని, రామ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమాజ శ్రేయస్సుకు రచనలు రచించడం అభినందనీయం



- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం

నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళా కవులు సమాజ శ్రేయస్సుకు ప్రత్యేక రచనలు రచించడం అభినందనీయమని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం అన్నారు. శుక్రవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హృదయ భారతి సేవా సంస్థ స్వర్ణ పుష్పం సామాజిక మాసపత్రిక చైర్ పర్సన్, ఎడిటర్ మక్కపాటి మంగళ ఆధ్వర్యంలో శతాధిక కవి సమ్మేళనం, ప్రముఖ రచయితలు వెంకటకృష్ణ రచించిన తాపత్రయం, లెళ్ళ నవోదయం రచించిన రస రాగిణి పుస్తకాలను ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, వర్ధమాన సినీ గేయ రచయిత మలిక్, సూర్య ధనుంజయ, కసిరెడ్డి వెంకటరెడ్డి, మంగళ నరసింహారావు అక్షరాయం సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి, ప్రముఖ రచయిత మనోహర్‌రెడ్డి, సాహితీ వేత్త వెంకటస్వామి, ప్రముఖ రచయిత వీణరెడ్డి, ప్రముఖ దర్శకులు రాజ్ కందుకూరు, శంకర్రావు మల్లీశ్వరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేశం మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో మహిళల పాత్ర పురుషుల కంటే అధికంగా ఉంటుందన్నారు. వారి రచనలు ప్రతి ఒక్కరిని కదిలిస్తాయని ఆధ్యాత్మికం వైపు ప్రయాణించేలా చేస్తాయన్నారు. సమాజంలో జరుగుతున్న వివక్షపై గొంతుఎత్తి ప్రశ్నిస్తాయని విద్య పై మక్కువను పెంచే విధంగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేటి భారతి స్త్రీ పురస్కార గ్రహీతలకు అవార్డులను అందజేశారు. హృదయ భారతి గౌరవ పురస్కారం గ్రహీతలకు అందజేశారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ ఆవరణలో టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పి.రవీంద్రకుమార్, గౌరవాధ్యక్షులు కోమటి రెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ కార్యదర్శి పి.శ్రీనివాస్, కోశాధికారి జె.శ్రీనివాస్, జోన్ -1 ప్రెసిడెంట్ మార్గం రవీంద్ర, ఆర్టీవో కిషన్, ఎంవీఐలు యు.సుభాష్ , ఎం. సురేష్ రెడ్డి, ఎస్. ఆర్. పర్విందర్ రాజ్, కిరణ్ కుమార్ , శీతల్ చౌహాన్, ఏఎంవీఐలు హరీంద్ర, కార్తీక్, రవాణా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఎంజే మార్కెట్ చౌరస్తాలో



నవతెలంగాణ-ధూల్‌పేట్

సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ జాయింట్ సెక్రటరీ కప్రవేణి నగేష్ ఆధ్వర్యంలో ఎంజే మార్కెట్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్ను పప్పేన్, పరమేశ్వరి సింగ్, మమతా సంతోష్ గుప్తా, అశోక్ బండా, బద్దం సతీష్ గౌడ్, విజి పురుషోత్తం, యోగి, ప్రజాబలం శ్రీనివాస్, ఎస్ ధనరాజ్, దాసరి రాజ్‌కుమార్, రాధా కృష్ణ కొర్రీ, ముంద్రాయి శ్రీనివాస్, రాబర్ట్, జై శంకర్, పల్లెటి నగేష్, కళ్యాణ్, ఉదయ్ సాయి, జెగపతి శేఖర్, మల్లేష్ , కమల్ లు పాల్గొన్నారు.


నిత్య జన గణ మన కేంద్రంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హైదరాబాద్

సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వందే ప్రజ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లకుంటలోని నిత్య జనగణమన వేదికపై శుక్రవారం సీఎం జన్మదినోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాక ఆవిష్కరణ, కేక్ కటింగ్, రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.పి మురళీకష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ ఆయన సతీమణి ఉషశ్రీ దంపతులు, రేవంత్‌రెడ్డి 55వ పుట్టినరోజుకు గుర్తుగా ఐదున్నర కేజీల కేకు కట్ చేసి జన్మదినోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకష్ణ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి కషి చేస్తున్నారన్నారు. అనంతరం ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం తెలంగాణ సత్వర అభివృద్ధి కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు. జర్నలిస్టులు, ప్రజలు జరుపుకుంటున్న ఈ జన్మ దినోత్సవాలే దానికి నిదర్శనం అన్నారు. ఆ తర్వాత జర్నలిస్టులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శ్రీకాంత్‌గౌడ్ దంపతులతో పాటు కార్యక్రమానికి హాజరైన ఖైరతాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కష్ణగౌడ్, నల్లకుంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సీహెచ్ మురళీకష్ణ, గోల్నాక కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్మోహన్, కత్తుల సుదర్శన్, తదితరులను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. వందే ప్రజా సంస్థకు చెందిన ఎన్. మధు, ఏంకే శ్రీనివాస్, ఉపేంద్ర ప్రసాద్ దుబె, డిఎస్ రావు, భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రేమంటేనే బాధ్యత




ఇద్దరు వ్యక్తులు కలిసి జీవించాలంటే ప్రేమ ఒక్కటుంటే చాలు... ఇంకేమీ అవసరం లేదు అనుకుంటారు చాలా మంది. కానీ వాస్తవానికి కలిసి కలకాలం జీవించడానికి, బంధం బలంగా ఉండటానికి ప్రేమ ఒక్కటే సరిపోదు. ప్రేమ ముఖ్యమైనదే అయినా దాంతో పాటు మరికొన్ని ఉంటాయి. అవి ఒకరిపై ఒకరికి నమ్మకం, ఒకరినొకరు గౌరవించు కోవడం, కమ్యూనికేషన్, క్వాలిటీ సమయం కేటాయించుకోవడం, నీకు నేనున్నా అనే భరోసా ఇవ్వడం. కాబట్టి వీటిని పదిలంగా చూసుకోవల్సిన బాధ్యత ఆ ఇద్దరిపై ఉంటుంది. నిజానికి వారి మధ్య ఉన్న ప్రేమ నిజమైనదే అయితే ఇవన్నీ కచ్చితంగా ఉంటాయి. అలా కాకుండా ఒక్కరు మాత్రమే బాధ్యతగా ఉండి ఇంకొకరు నిర్లక్ష్యంగా ఉంటే ఆ బంధంలో ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో ఈ వారం ఐద్వా అదాలత్‌లో చూద్దాం...

ఆమెకు నా ప్రేమ కన్న డబ్బులు మాత్రమే కావాలి. అందుకే ఇన్ని రోజులు నేను ఉద్యోగం చేసినపుడు మా మధ్య ఎలాంటి గొడవలు లేవు. ఇప్పుడు ఉద్యోగం చేయడం లేదు, డబ్బులు రావడం లేదు కాబట్టి గొడవ చేస్తుంది. ఇక్కడి వరకు వచ్చింది. సరే మేడం, నేను ఆమెకు డబ్బులు తెచ్చి ఇస్తాను సరిపోతుంది కదా! అలాగే చేస్తాను'



ఆయనకు ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే ఏదైనా బిజినెస్ లేకపోతే షాప్ ఏదైనా పెట్టుకోవచ్చు. అది కూడా చేయడం లేదు. ఆ మధ్య ఇదే విషయంపై గొడవ జరిగితే ఒక రెండు నెలలు వేరే దగ్గర ఉద్యోగం చేసి డబ్బులు తెచ్చి ఇచ్చారు. నీకు కావలసింది డబ్బే కదా! నా ప్రేమ నీకు అవసరం లేదు. డబ్బు వుంటేనే అన్ని బాగుంటాయి లేక పోతే లేదు' అంటూ తిడుతున్నాడు.



సృజనకు సుమారు 45 ఏండ్లు ఉంటాయి. పెండ్లి జరిగి 23 ఏండ్లు అవుతుంది. పాప, బాబు ఉన్నారు. సృజన ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తుంది. భర్త ప్రమోద్ కూడా గతంలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగి. ప్రస్తుతం ఏమీ చేయడం లేదు. కరోనా సమయంలో ఆ సంస్థ మూతపడటంతో అతని ఉద్యోగం పోయింది. అప్పటి నుండి ఇప్పటి వరకు అతను వేరే ఉద్యోగం కోసం ప్రయత్నం చేయలేదు. సృజన ఉద్యోగం చేసి వచ్చిన డబ్బుతోనే సర్దుకుంటున్నారు. దాంతో ఇంట్లో ఆర్థిక సమస్యలు ఎక్కువయ్యాయి. అప్పటి నుండే ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఉద్యోగం చేడయం లేదు. ఇంట్లో ఉండడం లేదు. సృజనతో మాట్లాడడం పూర్తిగా మానేశాడు. అవసరం ఉంటేనే మాట్లాడతాడు. ఆమెను దగ్గరకు కూడా రానీయడం లేదు. పైగా అనుమానిస్తున్నాడు. ఏ బధం అయినా బలంగా ఉండాలంటే మూడు 'టి'లు. అంటే టైమ్, ట్రస్ట్, టచ్. ఇవి కచ్చితంగా ప్రతి రిలేషన్‌షిప్‌లో ఉండాలి. ఏ బంధానికి అయినా నమ్మకం అనేది పునాదిగా ఉండాలి. ఆ పునాది ఎంత బలంగా వుంటే ఆ బంధం అంత బలంగా ఉంటుంది. ఆ నమ్మకం ప్రయోద్‌కు తగ్గిపోయింది అనేది సృజన బలంగా నమ్ముతుంది. ఇలాంటి సమయంలోనే ఆమె ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చి 'నాతో మాట్లాడడం లేదు, దగ్గరకు రానీయడం లేదు. ఆయనకు ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే ఏదైనా బిజినెస్ లేకపోతే షాప్ ఏదైనా పెట్టుకోవచ్చు. అది కూడా చేయడం లేదు. ఆ మధ్య ఇదే విషయంపై గొడవ జరిగితే ఒక రెండు నెలలు వేరే దగ్గర ఉద్యోగం చేసి డబ్బులు తెచ్చి ఇచ్చారు. 'నీకు కావలసింది డబ్బే కదా! నా ప్రేమ నీకు అవసరం లేదు. డబ్బు వుంటేనే అన్ని బాగుంటాయి లేక పోతే లేదు' అంటూ తిడుతున్నాడు. ప్రేమ మాత్రమే ఉంటే సరిపోతుందా! మనం బతకడానికి తినాలి కదా! అది ఎక్కడి నుండి వస్తుంది అంటే వినిపించుకోడు. 'పెండ్లికి ముందు నాకు ఏమీ వద్దు నీవు, నీ ప్రేమ ఉంటే చాలు ఉన్నావు. ఇప్పుడు మాత్రం ప్రేమ ఒక్కటే వుంటే సరిపోదు, బాధ్యత కూడా ఉండాలి అంటున్నావు. కాబట్టి నీతో ప్రేమగా ఉండాల్సిన అవసరం లేదు. నీకు డబ్బులతో అవసరం కాబట్టి అవే తెచ్చి ఇస్తాను' అంటూ రెండు నెలలు ఇచ్చాడు. ఆ తర్వాత ఆ ఉద్యోగం కూడా మానేశారు. అసలు ప్రమోద్ ఎందుకు ఇంతగా మారిపోయాడో అర్థం కావడం లేదు. పిల్లల చదువు పూర్తి కావొస్తుంది. పాపకి పెండ్లి చేయాలి. ఇలాంటి సమయంలో ప్రమోద్ ప్రవర్తతో చాలా ఇబ్బందిగా వుంది. మీరు అతనితో మాట్లాడి మాకు ఒక దారి చూపించండి' అంటూ బాధపడింది.

మేము ప్రమోద్‌ను పిలిపించి మాట్లాడితే 'మాది ప్రేమ వివాహం. పెండ్లికి ముందు నాకు ఏమీ వద్దు, నీవు నీ ప్రేమ వుంటే చాలు. నీ నుంచి నేను ఏమీ ఆశించడం లేదు. నీ ప్రేమ లేకపోతే నేను బతకలేను' అని చెప్పింది. ఇప్పుడేమో 'నీకు బాధ్యత లేదు, దేని గురించి పట్టించుకోవు' అంటుంది. నాకు అర్థం అయింది ఏమిటి అంటే ఆమెకు నా ప్రేమ కన్న డబ్బులు మాత్రమే కావాలి. అందుకే ఇన్ని రోజులు నేను ఉద్యోగం చేసినపుడు మా మధ్య ఎలాంటి గొడవలు లేవు. ఇప్పుడు ఉద్యోగం చేయడం లేదు, డబ్బులు రావడం లేదు కాబట్టి గొడవ చేస్తుంది. ఇక్కడి వరకు వచ్చింది. సరే మేడం, నేను ఆమెకు డబ్బులు తెచ్చి ఇస్తాను సరిపోతుంది కదా! అలాగే చేస్తాను' అన్నాడు.

దానికి మేము 'ప్రేమ అంటే ఏమిటి మీ దృష్టిలో'. ప్రేమ ఉంది అని మాటల్లో చెప్పడం కాదు. నిజంగా మీకు ప్రేమ ఉంటే బాధ్యతగా ఉండేవారు. కానీ మీరు అలా లేరు. భార్య పట్ల, పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలి. వారి అవసరాలు తీర్చాలి. మీరు ఉద్యోగం మానేసి నాలుగేండ్లు అవుతుంది. అప్పటి నుండే కదా మీ మధ్య గొడవలు వస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువైనపుడు సాధారణంగా ఇలాంటి సమస్యలే వస్తాయి. నేను ఉద్యోగం చేయడం లేదు కాబట్టే నాపై ప్రేమ తగ్గింది అనుకుంటున్నారు. మరి ఇంట్లో అందరూ సంతోషంగా ఉండాలంటే ఆర్థిక సమస్యలు పరిష్కరించాలి కదా! మీ పిల్లలకు ఓ దారి చూపించాల్సిన బాధ్యత మీదే కదా! అలా ఎందుకు ఆలోచించడం లేదు. ఇదేనా మీ ప్రేమ. పైగా మీకు మీ భార్యపై నమ్మకం లేకుండా పోయింది. ప్రేమ పేరు చెప్పి బాధ్యతల నుండి తప్పించుకుంటున్నారు. ప్రేమ అంటే మనం ప్రేమించే వారి పట్ల బాధ్యతగా ఉండడం. ముందు ఏదైనా ఉద్యోగం చేసుకోండి. అలాగే సృజన కోసం రోజూ కొంత సమయం కేటాయించండి. మీ సమస్యలు అన్నీ దూరమవుతాయి' అని చెప్పాము.

దానికి అతను 'సరే మేడం, మీరు చెప్పినట్టే చేస్తాను. కచ్చితంగా ముందు ఉద్యోగం చూసుకుంటాను. కరోనా సమయంలో ఉద్యోగం పోయిన తర్వాత నాకు ఉద్యోగంపైనే ఆసక్తి పోయింది. ఆ చిరాకులో ఏదేదో ఆలోచించాను. మీరు చెప్పింది నిజమే. ఆర్థిక సమస్యల వల్లే మా మధ్య గొడవలు వస్తున్నాయి. ఇకపై మీరు చెప్పినట్టు చేస్తాను. నా భార్యను, పిల్లలను సంతోషంగా చూసుకుంటాను' అని చెప్పి సృజనను తీసుకొని వెళ్లాడు.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

- వై వరలక్ష్మి
9948794051

తొక్కే కదా అని...

దానిమ్మ రంగు రుచి గురించి ప్రత్యేకంగా చెప్పక్కరలేదు... ఇక ఆరోగ్య ప్రయోజనాలు ఇందులో అనేకం. అయితే, దానిమ్మ తొక్కలోని ప్రయోజనాల గురించి బహుశ చాలా మందికి తెలియకపోవచ్చు. తొక్కే కదా అని పడేస్తుంటాం. అయితే ఈ తొక్కలో కూడా అనేక రకాల బ్యూటీ బెనిఫిట్స్ ఉన్నాయంటున్నారు బ్యూటీ నిపుణులు. దానిమ్మ తొక్కను సన్ స్క్రీన్ గాను, మాయిశ్చరైజర్ గాను, ఫేషియల్ స్క్రబ్ గాను



ఉపయోగించుకోవచ్చు. దానిమ్మ తొక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మానికి, కేశాలకు పోషకాలను అందిస్తుంది.

తొక్కను ఎండలో బాగా ఎండబెట్టి పొడి చేసుకొని మూత టైట్‌గా ఉండే డబ్బాలో నిల్వచేసుకోవాలి. ఈ పౌడర్ స్కిన్, హెయిర్ బ్యూటీకి ఏ విధంగా ఉపయోగపడుతుందో చూద్దాం.

మొటిమలను నివారిస్తుంది

దానిమ్మ తొక్క పౌడర్ మొటిమలు, మచ్చలను నివారిస్తుంది. ఇంకా ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మొటిమలకు కారణం అయ్యే బ్యాక్టీరియాను నివారిస్తుంది. దానిమ్మ పౌడర్ కు కొద్దిగా నిమ్మరసం మిక్స్ చేసి, ఈ పేస్ట్ ను ముఖానికి పట్టించి 20నిముషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి.

వృద్ధాప్య లక్షణాలను నివారిస్తుంది

దానిమ్మ పౌడర్ చర్మంలోపల విడుదలయ్యే కొల్లాజెన్‌ను విచ్ఛిన్నం చేసి, కొత్త చర్మకణాలు ఏర్పడేందుకు సహాయపడుతుంది. దాంతో ముఖంలో ముడుతలు, ఫైన్ లైన్స్‌ను నివారించుకోవచ్చు. దానిమ్మ పౌడర్‌కు కొద్దిగా పాలు మిక్స్ చేసి , ఈ మిశ్రమాన్ని ముఖాని పట్టించి కొద్దిసేపటి తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

హెల్తీ హెయిర్

దానిమ్మ పౌడర్‌ను కేశ సంరక్షణ కోసం కూడా ఉపయోగించుకోవచ్చు . ఇది జుట్టు రాలడం అరికడుతుంది, చుండ్రు నివారిస్తుంది.

ఎఫెక్టివ్ మాయిశ్చరైజర్

దానిమ్మ పౌడర్ చర్మానికి అవసరం అయ్యే తేమను అందిస్తుంది. ఇది చర్మంలోని పిహెచ్ బ్యాలెన్స్ ను తిరిగి పునరుద్ధరింపచేస్తుంది. కొద్దిగా దానిమ్మ తొక్క పొడిని పెరుగులో మిక్స్ చేసి, ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి కొద్దిసేపటి తర్వాత శుభ్రపరుచుకోవాలి. ■

రేవంత్‌రెడ్డి సీఎం.. కేటీఆర్ యాక్టింగ్ సీఎం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రేవంత్‌రెడ్డి సీఎం అయితే..కేసీఆర్ కొడుకు యాక్టింగ్ సీఎంగా వ్యవహరిస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. వారిద్దరూ పగలు ఫైట్ చేసుకున్నట్టు నటిస్తూ రాత్రయితే ఒక్కటైపోతున్నారని ఆరోపించారు. కేటీఆర్‌తో రేవంత్ రెడ్డి రాజీ పడటంతోనే ఈ ఫార్ములా రేస్, రేవ్ పార్టీ, డ్రగ్స్, తదితర స్కామ్‌లలో కేటీఆర్ ప్రధాన నిందితుడని తెలినా అయన్ను అరెస్ట్ చేయకుండా మీన మేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంగెం వద్ద కాదు హైదరాబాద్‌లోని మూసీ బాధిత ప్రాంతాల్లో సీఎం పాదయాత్ర చేయాలనీ, అప్పుడే పేదల బాధలేంటో తెలుస్తాయని సీఎంకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. కేటీఆర్‌తో పోలిస్తే హరీశ్‌రావుకు విశ్వసనీయత ఎక్కువని కొనియాడారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఆనాడు తను, రేవంత్‌రెడ్డి ఫైట్ చేశామనీ, తామిద్దరమూ ఫైటర్లమని నొక్కి చెప్పారు. అందుకే కేసీఆర్ కొడుక్కి నిద్రలో కూడా తామే గుర్తొస్తున్నామన్నారు. అయితే, ఇటీవల కేటీఆర్‌తో రేవంత్‌రెడ్డి కలిసిపోయారని విమర్శించారు. కేసీఆర్ కొడుకు పెద్ద బ్లాక్‌మెయిలర్, అవినీతిపరుడని ఆరోపించారు. కేసీఆర్ చెబితేనే ఫోన్‌ట్యాపింగ్ చేశామని అధికారులు ఒప్పుకున్నా, కాళేశ్వరంలో అవినీతి జరిగిందని తెలినా కేసీఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్ కేసులో విజయ్ మద్దూరి అడ్డంగా దొరికితే రాజ్‌పాకాలపై నామమాత్రపు కేసు పెట్టి వదిలేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులైతే ఏనాడూ పోలీసులకు ఫోన్ చేయని కేసీఆర్... కొడుకు బావమరిది ఫామ్‌హౌస్ పార్టీపై ఏకంగా డీజీపికి ఫోన్ చేసిండంటేనే విషయమేంటో అర్థం చేసుకోవచ్చునన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పక్కచూపు చూస్తున్నా, ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నా పట్టించుకోకుండా కేసీఆర్ ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని విమర్శించారు. సర్పంచులను బిచ్చగాళ్లను చేసిందే బీఆర్ఎస్ పార్టీ అనీ, ఇప్పుడు ఆ పార్టీ నేతలే ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేసీఆర్ కొడుకు పిరికిపంద అనీ, ఆయనకు ట్విట్టర్లో పోస్టులు చేయడం తప్ప ప్రజల్లోకి వెళ్లి పోరాటం చేయడం తెలియదని విమర్శించారు. తాను లీగల్ నోటీసులకు సమాధానమిస్తే కేటీఆర్ నోరు మూసుకుని కూర్చున్నారని విమర్శించారు. ఆయనకు తానే నోటీసులిస్తానని చెప్పారు.

రేఖపల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్

నవతెలంగాణ-చర్ల

సరిహద్దు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా రేఖపల్లి-కోమటపల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఉసూర్-బాసగూడ-పామెడ్-తార్రెమ్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల సంచరిస్తున్నారన్న నిఘా అధికారుల సమాచారంతో డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా, సీఆర్పీఎఫ్ జాయింట్ పోలీస్ పార్టీ అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఆ క్రమంలో రేఖపల్లి-కోమత్‌పల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం నుంచి పోలీసులకు, మావోయిస్టులకు మధ్య చీకటి పడే వరకూ ఎన్‌కౌంటర్ జరిగింది. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించగా యూనిఫారం ధరించిన ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభించాయి. అలాగే, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, నాలుగు దేశవాళీ తుపాకులు, పెద్ద ఎత్తున ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టులను గుర్తించేందుకు చర్యలు వేగవంతం చేసినట్టు బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.







నిరుద్యోగులకు నిరాశే!

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం అశ్రద్ధ వహించడం వల్ల లక్ష్యం నీరుగారి పోతుంది.

తయారీ, సేవా రంగాలకు రుణాలు

బిజినెస్ చేయాలన్న కోరిక, ఆసక్తి ఉంటుంది. కానీ.. అందుకు పెట్టుబడికి సరిపడా డబ్బులుండవు. అలాంటి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం రూపొందించబడింది. ఇందులో ఉత్పత్తి రంగం, లేదంటే వ్యాపార, సేవా రంగం కింద ఏదైన యూనిట్ ఏర్పాటు చేసుకునే అవకాశముంది. కొత్తగా ఏర్పాటు చేసే చిన్న, సూక్ష్మ కుటీలర పరిశ్రమల యూనిట నుంచి మధ్య తరహా పరిశ్రమల స్థాయి వరకు రుణాలు పొందే వీలుంది. పీఎంఈజీపీ కింద దరఖాస్తుదారులు ఎస్సీ, ఎస్టీ, ఓ బీసీ, మహిళలు, ట్రాన్స్‌జెండర్, శారీర వైకల్యం కలిగిన వారైతే గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు 35 శాతం వరకు రాయితీ వర్తిస్తుంది. పట్టణ ప్రాంతాల్లోని ప్రాజెక్టులకు 25 శాతం రాయితీ వస్తుంది. జనరల్ క్యాటగిరి లబ్దిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే యూనిట్లకు 25 శాతం, పట్టణాల్లో అయితే 15 శాతం రాయితీ లభిస్తుంది. పీఎంఈజీపీ కింద పొందిన రుణాల్లో సబ్సిడీ పోగా మిగతా సొమ్మును మూడు నుంచి ఏడు సంవత్సరాల్లో తిరిగి చెల్లించే వెసులుబాటు ఉంటుంది. డైయిరీ ఫామ్, పౌల్ట్రీ, ఆక్వాకల్చర్, ట్రావెల్స్, పబ్లిక్ అండ్ గూడ్స్ ట్రాన్స్‌పోర్టు వాహనాల వంటి యూనిట్లు ఏర్పాట్లు చేసుకోవచ్చు.

లక్ష్యం, గ్రౌండింగ్ అరకొరే

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉత్పత్తి, వ్యాపార, సేవా రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరుద్యోగ యువతకు అందించే పీఎంఈజీపీ రుణాల లక్ష్యం, యూనిట్ల గ్రౌండింగ్ అరకొరనే చెప్పాలి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో పీఎంఈజీపీ కింద నిర్దేశించిన యూనిట్ల లక్ష్యం, గ్రౌండింగ్ చేసిన యూనిట్ల పరిస్థితి చూస్తే 'పేరు గొప్ప-ఊరు దిబ్బ' అన్న తీరుగా ఉంది. 2022-23 సంవత్సరంలో 76 యూనిట్లకు రూ.2.50 కోట్ల రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కేవలం 11 యూనిట్లకు రూ.29.88 లక్షలు మంజూరు చేసి గ్రౌండింగ్ చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 91 యూనిట్లకు రూ.237.72 లక్షల రుణాలు మంజూరు చేయాలని లక్ష్యం కాగా కేవలం 44 యూనిట్లను రూ.142.07 కోట్లతో గ్రౌండింగ్ చేశారు. 2024-25 సంవత్సరంలో 100 యూనిట్లకు రూ.350.10 లక్షల రుణాలివ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 15 యూనిట్లకు మంజూరిచ్చినా గ్రౌండింగ్ కాలేదు.

నిరుద్యోగ యువత పట్ల పాలకుల నిర్లక్ష్యం: అనిల్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

పీఎంఈజీపీ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించేందుకు రుణాలివ్వడంలో ప్రభుత్వం విఫలమవుతుంది. వేలాది మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. పీఎంఈజీపీ రుణ సహాయం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని బ్యాంకు రుణం కోసం తిరుగుతున్నారు. కేంద్రం నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయించకపోవడం వల్లనే నిరుద్యోగులకు రుణాలందట్లేదు. యూనిట్ల సంఖ్యను నిర్ణయించడం, గ్రౌండింగ్ చేయడం కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ లేకపోవడం వల్ల నిరుద్యోగులకు నష్టం జరుగుతుంది.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. గతనెల 24న ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉద్యోగ సంఘాల జేఏసీల సమావేశాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. అందులో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తెచ్చారు. 51 డిమాండ్లను పరిష్కరించాలంటూ రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న డీఏలు ప్రకటించడం, 317 జీవో బాధితుల సమస్యను పరిష్కరించడం, పీఆర్సీ నివేదికను తెప్పించుకుని ఫిట్‌మెంట్‌ను ప్రకటించడం, సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను పునరుద్ధరించడం, ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయడం, ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)ను పటిష్టంగా అమలు చేయడంతోపాటు ఇతర సమస్యలను సీఎంకు వివరించారు. ఆర్థికపరమైనవి, ఆర్థికపరమైన సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్పుడే ప్రకటించారు. శుక్రవారం అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉద్యోగుల సమస్యలను పరిశీలించి ఉద్యోగ సంఘాలతో సమావేశాలను నిర్వహించి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని కోరారు. సంబంధిత శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు మంత్రివర్గ ఉపసంఘం సమావేశాలకు హాజరు కావాలని ఆదేశించారు.

ఉద్యోగ జేఏసీ హర్షం

ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ ఉద్యోగ జేఏసీ హర్షం ప్రకటించింది. ఈ మేరకు జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులు త్వరితగతిన సమావేశాలను ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు ప్రకటించారు.

లెబనాన్, గాజాల్లో ఇజ్రాయిల్ దాడులు

(మొదటిపేజీ తరువాయి)

ఇజ్రాయిల్‌కు చెందిన రామత్ డేవిడ్ వైమానిక స్థావరంపై దాడి చేసింది. ఈ విమానాశ్రయం వద్ద హెజ్బుల్లా గ్రూపు క్షిపణులను ప్రయోగించింది. గాజాలోని బీట్ లాహియా, జబాలియా ప్రాంతాల్లోని నివాసితులను అక్కడి నుంచి వెళ్లిపొమ్మని ఇజ్రాయిల్ సైన్యం ఆదేశాలిస్తూనే ఉంది.

మూసీ మురికికి, నల్లగొండ ఫ్లోరోసిస్‌కు కాంగ్రెస్, టీడీపీలే కారణం : దేవి ప్రసాద్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ మురికికి, నల్లగొండ ఫ్లోరోసిస్ సమస్యకు 50 ఏండ్లు కాంగ్రెస్, 16 ఏండ్లు తెలుగుదేశం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేసిన పాలనే కారణమని మాజీ ఉద్యోగ సంఘాల చైర్మెన్ దేవిప్రసాద్ విమర్శించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశాన్ని 57 ఏండ్లు పాలించిన పార్టీ కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. కేంద్రం మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ ను విమర్శించడం సీఎం రేవంత్ రెడ్డికి తగదని తెలిపారు.



మైనారిటీ హోదాను కాదనలేం

న్యూఢిల్లీ : అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ (ఎఎంయు)ను మైనారిటీ విద్యా సంస్థగా పరిగణించలేమంటూ 1967నాటి రాజ్యాంగ ధర్మాసనం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీం కోర్టు తాజాగా తోసిపుచ్చింది. ఈ మేరకు 4:3తో సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మెజారిటీ తీర్పును శుక్రవారం వెలువరించింది. చట్టం ద్వారా ఒక విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లైతే దాన్ని ఏర్పాటు చేశామని మైనారిటీ కమ్యూనిటీ చెప్పుకోలేదంటూ 1967నాటి బెంచ్ పేర్కొంది. అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీకి మైనారిటీ హోదాను ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ శుక్రవారం తీర్పును వెలువరించింది. మైనారిటీ కమ్యూనిటీ ఏర్పాటు చేసిన సంస్థ నిజానికి మైనారిటీ విద్యా సంస్థేనని చంద్రచూడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పాలనా వ్యవహారాలు మైనారిటీ కమ్యూనిటీ వద్ద లేవనే కారణంతో ఆ సంస్థ మైనారిటీ స్వభావాన్ని కోల్పోదని మెజారిటీ తీర్పు పేర్కొంది. కాగా, ఎఎంయుకు మైనారిటీ హోదా ఇచ్చే అంశాన్ని పరిశీలించేందుకు ఈ కేసును తిరిగి రెగ్యులర్ బెంచ్‌కు పంపించింది.

1967నాటి అజీజ్ బాషా వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో ఎఎంయు కేంద్ర యూనివర్శిటీ అని దాన్ని మైనారిటీ విద్యా సంస్థగా పరిగణించలేమని ఆనాటి ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. నిజానికి ఆ వర్శిటీని ముస్లిం మైనారిటీలు స్థాపించలేదని, లేదా కనీసం పాలనా వ్యవహారాలు చూడడం లేదని బెంచ్ పేర్కొంది. అందువల్ల రాజ్యాంగంలోని 30(1)వ అధికరణ కింద దానికి రక్షణ కల్పించాలని కోరలేరని పేర్కొంది. కాగా, 'ఒక శాసనం ద్వారా చట్టపరమైన పాత్రను పొందినట్లైతే మైనారిటీ కమ్యూనిటీనే విద్యా సంస్థను స్థాపించనక్కరలేదని అజీజ్ భాషా వ్యక్తం చేసిన నిర్ధారణ తోసిపుచ్చబడిందని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆ వర్శిటీకి గల జాతీయ స్వభావం దృష్ట్యా దాన్ని మైనారిటీ విద్య సంస్థగా పరిగణించలేమని విచారణ సందర్భంగా కేంద్రం కూడా వాదించింది. ఎఎంయును ప్రత్యేకించి ఒక మతానికి చెందిన లేదా ఒక మత ఆధిపత్యం కలిగిన సంస్థగా పరిగణించరాదని పేర్కొంది. కాగా మరోవైపు మైనారిటీ విద్యార్థులకు విద్య, సాధికారత కల్పించడం కోసం ముస్లింలు దీన్ని ఏర్పాటు చేశారని యూనివర్శిటీ వాదిస్తోంది. 1875లో అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ ఏర్పడింది.

కాగా ఈ విద్యా సంస్థకు మైనారిటీ హోదాను 1981లో ఎఎంయు (సవరణ) చట్టం ద్వారా పునరుద్ధరించారు. అయితే 2006 జనవరిలో అలహాబాద్ హైకోర్టు 1981నాటి చట్ట నిబంధనను కొట్టివేసింది. దాంతో ఆ అంశాన్ని 2019లో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించారు.

అల్జీమర్స్, క్యాన్సర్ల నిర్ధారణకు నానో సెన్సార్

(మొదటిపేజీ తరువాయి)

వాటికి చికిత్సనందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. దీనికి తోడు, రాగి వున్న కొత్త ఔషధాల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి, అలాగే శరీర కణాల్లో రాగి పేరుకుపోవడం పై అధ్యయనం చేయడానికి కచ్చితంగా రాగి స్థాయిని నిర్ధారించడం చాలా కీలకమని పరిశోధకులు పేర్కొన్నారు. సార్వజనీనమైన, అత్యధిక కచ్చితత్వంతో అభివృద్ధిపరిచిన ఈ సెన్సార్‌తో శరీరంలో రాగి సాంద్రతలను లెక్కించవచ్చు. విడివిడిగా కణాల నుండి మొత్తంగా అవయవాల్లో పేరుకున్న రాగి మొత్తాన్ని నిర్ధారించవచ్చునని పరిశోధకులు పేర్కొన్నారు. అనలిటికల్ కెమిస్ట్రీలో ఈ పరిశోధనా అంశాలు ప్రచురితమయ్యాయి.

సంజు శతకం

- 50 బంతుల్లో 107 బాదిన శాంసన్
- తొలి టీ20లో భారత్ ఘన విజయం

భారత్ 202/8, దక్షిణాఫ్రికా 141/10



నవతెలంగాణ-దర్బన్

పొట్టి ఫార్మాట్‌లో టీమ్ ఇండియా జోరు కొనసాగుతుంది. బ్యాట్‌తో, బంతితో ఎదురులేని ప్రదర్శన చేసిన భారత్ తొలి టీ20లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. 203 పరుగుల ఛేదనలో ఆతిథ్య దక్షిణాఫికా 141 పరుగులకే కుప్పకూలింది. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి (3/25), రవి బిషో?య్ (3/28) మూడేసి వికెట్లతో మాయజాలం చేశారు. దీంతో భారత్ 61 పరుగుల తేడాతో దర్బన్‌లో ఏకపక్ష విజయం నమోదు చేసింది. నాలుగు మ్యాచుల టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. సఫారీ తరఫున గెరాల్డ్ కోయేట్జి (23, 11 బంతుల్లో 3 సిక్సులు), హెన్రిచ్ క్లాసెన్ (25, 22 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), రియాన్ రికెల్టన్ (21, 11 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. అంతకుముందు, సంజు శాంసన్ (107, 50 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సులు) మెరుపు సెంచరీతో చెలరేగాడు. 47 బంతుల్లోనే శతకబాదిన సంజు శాంసన్ టీ20 ఫార్మాట్‌లో వరుస మ్యాచుల్లో సెంచరీలు సాధించిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. తెలుగు తేజం తిలక్ వర్మ (33, 18 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్ (21, 17 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) సైతం రాణించటంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 202 పరుగుల భారీ స్కోరు సాధించింది. శతక వీరుడు సంజు శాంసన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 ఆదివారం జరుగనుంది.

శతకబాదిన సంజు

టీ20ల్లో వరుస మ్యాచుల్లో శతకాలు బాదిన తొలి బ్యాటర్‌గా సంజు శాంసన్ నిలిచాడు. హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌పై కెరీర్ తొలి సెంచరీ సాధించిన సంజు శాంసన్.. దర్బన్‌లో ఆ జోరు కొనసాగించాడు. బౌండరీల మోత మోగించి 47 బంతుల్లోనే వంద మార్క్ చేరుకున్నాడు. పీటర్‌పై వరుస సిక్సర్లతో 27 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన సంజు శాంసన్.. ఆ తర్వాత టాప్ గేర్‌లో దూసుకెళ్లాడు. తర్వాతి 20 బంతుల్లోనే సెంచరీ బాదాడు. ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో వంద మార్క్ అందుకఉన్న శాంసన్ సఫారీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. స్పిన్, పేస్‌పై అలవోకగా సిక్సర్లు సంధించి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. సంజు శాంసన్‌కు పవర్‌ప్లేలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (21) చక్కటి సహకారం అందించాడు. సూర్య నిష్క్రమించినా, తెలుగు తేజం తిలక్ వర్మ (33) తోడుగా దంచికొట్టాడు. తిలక్ వర్మ మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో ఆకట్టుకునే ఇన్నింగ్స్ నమోదు చేశాడు. స్కోరు వేగం పెంచే క్రమంలో సంజు శాంసన్, తిలక్ వర్మ నిష్క్రమించగా భారత్ జోరు నెమ్మదించింది. హార్దిక్ పాండ్య (2), రింకు సింగ్ (11), అక్షర్ పటేల్ (7) వికెట్‌తో సఫారీ బౌలర్లు డెత్ ఓవర్ల పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. ఆఖరు ఐదు ఓవర్లలో 5 వికెట్లు చేజార్చుకున్న భారత్ 35 పరుగులే చేసింది.

సంక్షిప్త స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : 202/8 (సంజు శాంసన్ 107, తిలక్ వర్మ 33, సూర్య 21, కోయేట్జి 3/37, జాన్సెన్ 1/24)

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ : 141/10 (క్లాసెన్ 25, కోయేట్జి 23, మిల్లర్ 18, వరుణ్ 3/25, రవి బిషో?య్ 3/28)

బ్యాటర్లది అదే వ్యథ

రాహుల్, గైక్వాడ్, పడిక్కల్ విఫలం



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా-ఏతో రెండో అనధికార టెస్టులో భారత్-ఏ బ్యాటర్ల ప్రదర్శన ఏమాత్రం మారలేదు. బౌలర్ల మెరుపులతో భారత్-ఏ రేసులోకి వచ్చినా బ్యాటింగ్ లైనప్ పూర్తిగా తేలిపోయింది. కెఎల్ రాహుల్ (10), అభిమన్యు ఈశ్వరన్ (17), సాయి సుదర్శన్ (3), రుతురాజ్ గైక్వాడ్ (11), దేవదత్ పడిక్కల్ (1) విఫలమయ్యారు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత్-ఏ 31 ఓవర్లలో 73/5తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. ధ్రువ్ జురెల్ (19 నాటౌట్), నితీశ్ కుమార్ రెడ్డి (9 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. పేసర్లు ప్రసిద్ కృష్ణ (4/50), ముకేశ్ కుమార్ (3/41) మెరవటంతో ఆసీస్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 223 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మార్కస్ హారిస్(74) అర్థ సెంచరీతో రాణించాడు. ఆసీస్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 62 పరుగుల ఆధిక్యం దక్కించుకుంది. రెండో రోజు ఆట ముగిసేసరికి భారత్-ఏ 11 పరుగుల ముందంజలో కొనసాగుతుంది. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉండగా.. లోయర్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ల ప్రదర్శనపైనే భారత్-ఏ ఆశలు పెట్టుకుంది.

స్వైటెక్ నిష్క్రమణ

డబ్ల్యూటీఏ ఫైనల్స్ 2024



రియాద్ (సౌదీ అరేబియా) : మహిళల సింగిల్స్ వరల్డ్ నం.2 ఇగా స్వైటెక్ (పోలాండ్) పోరాటానికి తెరపడింది. గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌లో విజయం సాధించినా స్వైటెక్‌కు సెమీస్‌లో చోటు దక్కలేదు. గ్రూప్ దశలో మూడో మ్యాచ్‌లో స్వైటెక్ 6-1, 6-0తో దరియ కసట్కినాపై వరుస సెట్లలో విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో కొకా గాఫ్‌పై బార్బర క్రజికోవ 7-5, 6-4తో విజయం సాధించింది. క్రజికోవ విజయంతో స్వైటెక్ సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. క్రజికోవ, కొకొ గాఫ్, సబలెంకతో పాటు క్విన్వెన్ జెంగ్ సైతం సెమీఫైనల్స్‌కు చేరుకుంది.

సెమీఫైనల్లో కిరణ్

కొరియా మాస్టర్స్ 2024



ఇక్సాన్ సిటీ : భారత వర్ధమాన షట్లర్ కిరణ్ జార్జ్ కొరియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్ 300 టోర్నమెంట్ సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జపాన్ షట్లర్ టకుమ ఒబయాసిపై కిరణ్ జార్జ్ 21-14, 21-16తో వరుస గేముల్లో విజయం సాధించాడు. 39 నిమిషాల్లోనే వరల్డ్ నం.34 టకుమను చిత్తు చేసిన కిరణ్ జార్జ్ సెమీఫైనల్లో టాప్ సీడ్ కునాల్‌విట్ విటిడ్‌శరన్ (ఇండోనేషియా)ను ఎదుర్కోనున్నాడు. ప్రీ క్వార్టర్స్‌లో మూడో సీడ్ చైనీస్ తైపీ షట్లర్ యు జెన్‌ను 21-17, 19-21, 21-17తో చిత్తు చేసిన కిరణ్ జార్జ్.. సీజన్లో తొలి టైటిల్ దిశగా సాగుతున్నాడు.



విజయంతో ముగిస్తారా?

పుణెరితో తెలుగు టైటాన్స్ ఢీ నేడు

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్ గత రెండు సీజన్లలో 44 మ్యాచుల్లో నాలుగు విజయాలే సాధించిన తెలుగు టైటాన్స్.. ఈ సీజన్లో అంచనాలను నిలబెట్టుకుంది!. సొంతగడ్డపై జరుగుతున్న తొలి అంచె మ్యాచుల్లో ఏకంగా నాలుగు విజయాలు సాధించింది. పాయింట్ల పట్టికలో తొలి అర్థభాగంలోకి అడుగుపెట్టింది. పవన్ సెహ్రావత్, ఆశీష్ నర్వాల్ కూతలో టైటాన్స్‌ను కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. దీంతో తెలుగు టైటాన్స్‌పై అభిమానుల్లో మరోసారి అంచనాలు భారీగా పెరిగాయి. హైదరాబాద్ వేదికగా టైటాన్స్ తన చివరి మ్యాచ్‌ను నేడు ఆడనుంది. డిఫెండింగ్ చాంపియన్ పుణెరి పల్టన్‌తో టైటాన్స్ నేడు తలపడనుంది. టాప్ గేర్‌లో ఉన్న పల్టన్‌ను టైటాన్స్ నిలువరించి విజయంతో సొంతగడ్డ అంచెను ముగించేందుకు ఎదురుచూస్తుంది.



బోపన్న జోడీకి ఆరో సీడ్

ఏటీపీ ఫైనల్స్ 2024

ట్యురిన్ (ఇటలీ) : ఏడాది ఆఖర్లో జరిగే ప్రతిష్టాత్మక ఏటీపీ ఫైనల్స్‌లో భారత టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న జోడీకి ఆరో సీడ్ లభించింది. పురుషుల డబుల్స్ విభాగంలో ఆస్ట్రేలియా భాగస్వామి మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి రోహన్ బోపన్న ఏటీపీ ఫైనల్స్ బరిలో నిలిచాడు. పురుషుల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో టాప్-8లో నిలిచిన క్రీడాకారులు మాత్రమే ఈ టోర్నీలో పోటీపడతారు. ఆరో సీడ్ బోపన్న, ఎబ్డెన్ జోడీ సోమవారం తొలి రౌండ్‌లో ఇటలీ ఆటగాళ్లు బొలెలి, ఆంద్రీలతో తలపడనున్నారు. గ్రూప్ దశలో ప్రతి గ్రూప్‌లో నాలుగు జోడీలు పోటీపడతాయి. టాప్-2లో నిలిచిన జోడీలు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. పురుషుల సింగిల్స్‌లో జానిక్ సినెర్, అలెగ్జాండర్ జ్వెరెవ్, కార్లోస్ అల్కరాజ్, డానిల్ మెద్వదేవ్, టేలర్ ఫ్రిట్జ్, కాస్పర్ రూడ్, అలెక్స్ డీ, ఆండ్రీ రూబ్లెవ్ రేసులో నిలిచారు. నవంబర్ 11-17న ఏటీపీ ఫైనల్స్ జరుగుతాయి.



రాజస్థాన్‌దే పైచేయి!

హైదరాబాద్, రాజస్థాన్ రంజీ పోరు

జైపూర్ : రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్-బి మ్యాచ్‌లో హైదరాబాద్ బ్యాటర్లు, బౌలర్లు సమిష్టిగా రాణించినా.. రాజస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో విలువైన ఆధిక్యం దక్కించుకుంది. మహిపాల్ (111, 150 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్సులు), శుభమ్ (108, 107 బంతుల్లో 8 ఫోర్లు, 9 సిక్సులు) సెంచరీలతో కదం తొక్కారు. అభిజీత్ తోమర్ (60), జుబెర్ అలీ (57) సైతం రాణించటంతో రాజస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 108.2 ఓవర్లలో 425 పరుగులు చేసింది. తనయ్ త్యాగరాజన్ (3/104), సివి మిలింద్ (2/73), రోహిత్ రాయుడు (2/65) కీలక వికెట్లు తీసుకున్నారు. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 410 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

మూడో రోజు ఆట ముగిసే సరికి హైదరాబాద్ రెండో ఇన్నింగ్స్‌లో 7 ఓవర్లలో 36/0తో కొనసాగుతోంది. తన్మయ్ అగర్వాల్ (8 నాటౌట్), అభిరాత్ రెడ్డి (28 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. నేడు చివరి రోజు ఆటలో 20 వికెట్లు పతనం అయ్యే అవకాశాలు లేకపోవటంతో.. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రాజస్థాన్ కీలక పాయింట్లు సొంతం చేసుకోనుంది!.

29 నుంచి యుఏఈలో..

అండర్-19 ఏసీసీ ఆసియా కప్



దుబాయ్ : అండర్-19 ఆసియా కప్ ఈ నెల 29 నుంచి యుఏఈ వేదికగా జరుగనుందని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) శుక్రవారం వెల్లడించింది. షార్జా, దుబాయ్‌లో మ్యాచులు జరుగనుండగా.. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ బంగ్లాదేశ్‌తో అఫ్ఘనిస్థాన్ తలపడనుంది. తర్వాతి రోజు దాయాదులు భారత్, పాకిస్థాన్ ఢీకొట్టనున్నాయి. భారత్, పాకిస్థాన్, అఫ్గనిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ సహా నేపాల్, జపాన్, యుఏఈలు ఈ టోర్నీలో పోటీపడు తున్నాయి. గ్రూప్ దశలో నాలుగేసి జట్లు రౌండ్ రాబిన్ పద్దతిలో ఢీకొట్టనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2 జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించనున్నాయి. డిసెంబర్ 8న దుబాయ్‌లో టైటిల్ పోరు షెడ్యూల్ చేశారు.



సూర్య, రాజమౌళి

నవచిత్రం

థియేటర్లలో చూడాల్సిన సినిమా

సూర్య నటించిన పీరియాడిక్ చిత్రం 'కంగువ'. శివ దర్శకుడు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటించారు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు.

ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ, 'తెలుగు సినిమాను తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేయకుండా పాన్ ఇండియా స్థాయిలో నేను సినిమాలు చేసేందుకు స్ఫూర్తినిచ్చింది హీరో సూర్య. ఆయన నటన, ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్ నాకు చాలా ఇష్టం. సూర్య మేకర్స్ కంటే స్టోరీస్‌ను సెలెక్ట్ చేసుకుని జర్నీ చేస్తున్నాడు. ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తాను. ఈ సినిమాను చాలా రేర్ లొకేషన్స్‌లో సెట్స్ వేసి మరీ షూట్ చేశారు. మీరు పడిన కష్టం మేకింగ్ వీడియోలో తెలుస్తోంది. మీ టీమ్ కష్టమంతా సినిమా రిలీజ్ అయ్యాక విజయం రూపంలో ప్రతిఫలంగా దక్కుతుందని నమ్ముతున్నాను. ఇలాంటి సినిమాను థియేటర్స్‌లోనే చూడాలి. అప్పుడే ఆ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని పొందుతారు' అని అన్నారు.

'రాజమౌళి మా అందరికీ ఒక గొప్ప దారి చూపించారు. మేము ఆ దారిలో ప్రయాణిస్తున్నాం. 'కంగువ' లాంటి స్పెషల్ మూవీ నాకు ఇచ్చినందుకు దర్శక, నిర్మాతలు శివ, జ్ఞానవేల్‌రాజాకి థ్యాంక్స్' అని హీరో సూర్య చెప్పారు.

ప్రభాస్‌తో 3 మెగా ప్రాజెక్ట్స్



ప్రభాస్

ప్రభాస్ అభిమానులకు హోంబులే ఫిల్మ్స్ సంస్థ ఓ అద్భుతమైన అప్‌డేట్ ఇచ్చింది. తమ ప్రతిష్టాత్మక బ్యానర్‌లో ఏకంగా 3 ప్రాజెక్టులు చేసేందుకు ప్రభాస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. వీటిల్లో 'సలార్ పార్ట్ 2'తో పాటు మరో రెండు భారీ ప్రాజెక్టులు బ్యాక్ టు బ్యాక్ రానున్నాయి.

'కేజీఎఫ్1', 'కేజీఎఫ్2' 'కాంతార', 'సలార్ 1' వంటి అద్భుత విజయాలను సాధించిన చిత్రాలను హోంబులే ఫిల్మ్స్ నిర్మించింది. ఈ చిత్రాల నిర్మాణంలో దేశవ్యాప్తంగా భారీ బడ్జెట్ సినిమాలకు ఈ సంస్థ కేరాఫ్‌గా నిలిచింది. ప్రభాస్‌తో చేయబోయే సినిమాలతో పాటు 'కాంతార 2', 'కేజీఎఫ్ చాప్టర్ 3'లను కూడా భారీ స్థాయిలో నిర్మించనుంది. ప్రభాస్ ప్రస్తుతం 'సలార్2'తో పాటు 'రాజా సాబ్', 'స్పిరిట్', 'కల్కి 2', 'ఫౌజీ' ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

ఈ సందర్భంగా హోంబులే ఫిల్మ్స్ వ్యవస్థాపకుడు విజయ్ కిరగందూర్ మాట్లాడుతూ,'సరిహద్దులను దాటే పవర్ ఆఫ్ స్టోరీ టెల్లింగ్‌ని మేము విశ్వసిస్తాం. ప్రభాస్‌తో మా కొలాబిరేషన్ రాబోయే తరాలకు స్ఫూర్తి. వినోదాన్ని పంచే టైమ్‌లెస్ సినిమాలని రూపొందించే దిశగా ప్రభాస్‌తో మేం ఒక అడుగు ముందుకేస్తున్నాం' అని తెలిపారు.

అరుదైన సక్సెస్‌గా భావిస్తున్నా

'మహానటి', 'సీతారామం' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల తర్వాత హీరో దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు.

వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. దీపావళి కానుకగా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ, సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది.

'సార్' వంటి ఘన విజయం తర్వాత వెంకీ అట్లూరి-సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్‌లో మరో బ్లాక్ బస్టర్ నమోదైంది. ఈ నేపథ్యంలో దర్శకుడు వెంకీ అట్లూరి మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.



వెంకీ అట్లూరి

- ఈ చిత్ర విజయం నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. నా మొదటి సినిమా 'తొలిప్రేమ' విజయం సాధించినప్పటికీ, ఒక ఐదు శాతం మంది ప్రేమకథే కదా అన్నట్టుగా కాస్త నెగటివ్‌గా మాట్లాడారు. కానీ ఈ సినిమాకి మాత్రం ఒక్క శాతం కూడా అలాంటి నెగటివ్ స్పందన రాలేదు. ప్రీమియర్ల నుంచే అన్ని చోట్లా పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రేక్షకులు, రివ్యూ రైటర్లు అందరూ సినిమా బాగుంది అన్నారు. ఒక సినిమాని ఇలా చూసిన వారందరూ బాగుందని చెప్పడం నిజంగా గొప్ప విషయం. అదృష్టంగా భావిస్తున్నాను. దీన్ని అరుదైన సక్సెస్‌గా భావిస్తున్నా.
- ఈ కథ ఫస్ట్ హాఫ్ వినగానే ఈ సినిమా నేను చేస్తున్నాను అని దుల్కర్ చెప్పారు. షూటింగ్ ఎప్పుడు అనుకుంటున్నారు? ఎన్నిరోజుల డేట్స్ కావాలి? అని అడిగారు. ఈ సినిమా విజయం సాధిస్తుందని దుల్కర్ బలంగా నమ్మారు.
- కథతోపాటు ఇందులోని సంభాషణలు, పాత్రల తీరు తెన్నులకు మంచి అప్లాజ్ వచ్చింది. ఈ కథని నాకంటే మా నిర్మాత నాగవంశీ, హీరో దుల్కర్ నమ్మారు. వారి నమ్మకం ఈ సక్సెస్‌తో నిజమైనందుకు చాలా సంతోషంగా ఉంది.

తోగ్గూడెం క్వారీల్లో తోడేళ్ళు

అడ్డగోలుగా కంకర రాయి తవ్వకాలు

బినామీ పేర్లతో కాంట్రాక్టర్ల దందా

- విచ్చలవిడిగా బ్లాస్టింగ్ దాడులకూ వెనుకాడని మాఫియా
- రూ.100 కోట్ల ఫైన్ లో పైసా చెల్లించకున్నా చర్యలు శూన్యం
- కరెంట్ కనెక్షన్ లు ఇవ్వొద్దన్నా వినని విద్యుత్ శాఖ
- పాల్వంచ మండలం నుంచి వివిధ రాష్ట్రాలకు అక్రమ సరఫరా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తోగ్గూడెంలో మైనింగ్ మాఫియా కొనసాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా కంకర తవ్వకాలు జరుపుతున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదు. 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులను అడ్డుపెట్టుకొని బినామీలు సాగిస్తున్న దందాను నిలువరించడంలో అధికారులు విఫలమవుతున్నారు. కండ్ల ముందు సహజ సంపద తరలిపోతున్నా కాసుల కక్కుర్తితో చోద్యం చూస్తున్నారు.

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తోగ్గూడెం అటవీ ప్రాంతంలో మైనింగ్ మాఫియా కొనసాగుతోంది. బినామీ పేర్లతో కొందరు ఆంధ్ర, తెలంగాణ కాంట్రాక్టర్లు సాగిస్తున్న దందాతో రూ. వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు మైనింగ్ తవ్వకాలు జరపడానికి వీలు లేదు. కానీ గిరిజనులను అడ్డుపెట్టుకొని బినామీలు సాగిస్తున్న దందాతో రూ. వేలకోట్ల విలువ చేసే సహజ సంపద అక్రమార్కులపాలై కరిగిపోతోంది. ఫారెస్ట్, రెవెన్యూ, మైనింగ్ చట్టాలను తూట్లు పొడుస్తూ అడ్డువచ్చిన వారిపై దాడులు నిర్వహిస్తూ ఈ మైనింగ్ మాఫియా సాగిస్తున్న ఆగడాలు అన్నీఇన్నీ కావు. మైనింగ్, పోలీస్, రెవెన్యూ, అటవీ అధికారుల అండతో విచ్చలవిడి తవ్వకాలు జరుగుతున్నా ప్రశ్నించేవారు లేరు. అడ్డొచ్చిన అధికారులను నయానో భయానో ఒప్పించడం.. లేదంటే దాడులకు తెగబడటం ఇక్కడ పరిపాటిగా మారింది. రూ.కోట్ల కోట్ల విలువైన నాణ్యమైన కంకర ఇక్కడ లభిస్తుండటంతో నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తూ ఇక్కడి క్రషింగ్ మిల్లుల యజమానులు భారీగా దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. నిర్వాహకులపై పలు కేసులు ఉన్నా.. రూ.100 కోట్లకు పైగా ఫైన్లు విధించినా ఏమాత్రం జంకు లేకుండా యథేచ్ఛగా దందా కొనసాగిస్తుండటం గమనార్హం. ఇక్కడి క్వారీలు, మిల్లులకు విద్యుత్ కనెక్షన్ నిలిపివేయాలని సంబంధిత అధికారులకు భూగర్భ గనుల శాఖ సిఫారసు చేసినా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మైనింగ్ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు, అనధికారులకు కావలసినంత ముట్ట చెప్పడం, లేదంటే దాడులకు తెగబడటం మాత్రమే ఇక్కడి మైనింగ్ మాఫియాకు తెలిసిన విద్యగా పలువురు పేర్కొంటున్నారు. ఏటా రూ.3 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న ఒక్కో క్రషర్ మిల్లు నిర్వాహకుడు దీనిలో సగానికి పైగా లాభాలు ఆర్జిస్తున్నా ప్రభుత్వానికి మాత్రం పైసా రుసుం చెల్లించకపోవడంపై పలు అనుమానాలు ఉన్నాయి. రాజకీయ అధికారుల అండతోనే నిర్వాహకులు రెచ్చిపోతున్నారనే అభియోగాలు వెల్లు వెత్తుతున్నాయి.



రాజకీయ, అధికార అండతోనే మైనింగ్ మాఫియా!

రాజకీయ, అధికార అండతోనే మైనింగ్ మాఫియా మైనింగ్ మాఫియా రెచ్చిపోతుందని స్థానికులు అంటున్నారు. కొన్ని క్వారీలకు అనుమతులు ఉన్నప్పటికీ అటవీ, రెవెన్యూ భూముల పరిధిని, సరిహద్దులు దాటి తవ్వి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి తోగ్గూడెం క్వారీల్లో మైనింగ్ నిర్వహిస్తున్నారు. విద్యుత్, రెవెన్యూ, ఫారెస్ట్‌తో సహా ఇతర అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకొని అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. తోగ్గూడెం పరిసర ప్రాంతాల్లో అధికారికంగా కొన్ని క్వారీలకు అనుమతి ఉన్నా.. అనధికారంగా సుమారు 6 క్వారీలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది.

అక్రమ మైనింగ్‌తో రూ. కోట్ల ప్రజాధనానికి గండి

నిబంధనలను అతిక్రమించి అక్రమ మైనింగ్ చేస్తున్నారని తోగ్గూడెం క్వారీలపై బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఫారెస్ట్, రెవెన్యూ, విద్యుత్, మైనింగ్ నిబంధనలకు చట్టాలకు వ్యతిరేకంగా క్వారీలు నడుపుతున్నా అధికారులు వారిని కట్టడి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అనుమతులు కొంతమేర ఉన్నా ఫారెస్ట్, రెవెన్యూ భూములను ఆక్రమించి మైనింగ్ నిర్వహిస్తున్నట్టు సమాచారం. అనధికార క్వారీలపై చర్యలు తీసుకోవడం ఎవరి వల్ల కాదని అక్రమ మైనింగ్ యజమానులు బాహటంగానే మాట్లాడుతున్నట్టు చర్చ సాగుతోంది. నిబంధనల ప్రకారం మైనింగ్ జరిగినచోట మట్టితో ఆ ప్రాంతాన్ని నింపాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అటువంటిదేమీ లేదు. అక్రమ మైనింగ్ మాఫియా వారి పని కాగానే క్వారీని వదిలేస్తున్నారు. మైనింగ్ చేస్తున్న క్వారీల్లో సుమారు 50 శాతం భూమి ఫారెస్టు, రెవెన్యూకు చెందినదని సమాచారం.

గతంలో పలు పోలీస్ కేసులు..

మైనింగ్ బ్లాస్టింగ్‌లో జిలిటన్ స్టిక్స్‌ని వాడుతారు. తోగ్గూడెం క్వారీల్లో బాంబ్ బ్లాస్టింగ్‌కి విచ్చలవిడి జిలిటన్ స్టిక్స్ ఉపయోగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఐదేండ్ల క్రితం కంకర లారీ టిప్పర్‌లో మొరంపల్లి బంజర్ వద్ద భారీ ఎత్తున జిలిటన్ స్టిక్స్‌ని బూర్గంపాడు పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ప్రతినెలా క్వారీల యజమానులు పోలీసు అధికారులకు జిలిటెన్ స్టిక్స్ లెక్కలు చెప్పాల్సి ఉంటుంది. అసలు వీరికి జిలిటిన్ స్టిక్స్ సప్లయ్ ఎక్కడ నుంచి అవుతుంది? ఎంత మేరకు వాడకం? మిగతా స్టాక్ ఎంత అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గతంలో నాటి ఎస్పీ సునీల్ దత్ ఆధ్వర్యంలో ఇక్కడి క్వారీల్లో తనిఖీలు నిర్వహించి భారీగా బ్లాస్టింగ్ మెటీరియల్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన కొత్తగూడెం ఓఎస్డీ పరితోష్ పంకజ్, సీఐ వినయ్ కుమార్‌తో కలిసి క్వారీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సోదాల్లో బ్లాస్టింగ్ మెటీరియల్ లెక్కల్లో తేడాలున్నట్టు గుర్తించారు. క్వారీల యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్ చేసిన ప్రతిసారీ లెక్కలను కచ్చితంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని ఆదేశించారు. అయినా యజమానులు వారి తీరు మార్చుకోవట్లేదని సమాచారం.

విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని మైనింగ్ శాఖ సిఫారసు

మైనింగ్ శాఖ ఇటీవల తోగ్గూడెం క్వారీలపై చేసిన సర్వేల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఫారెస్ట్, రెవెన్యూ భూముల్లోకి అక్రమంగా చొరబడి బాంబ్ బ్లాస్టులు చేస్తున్నారని మైనింగ్ అధికారుల సర్వేలో తేలినట్టు సమాచారం. అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని నిర్ధారణకు వచ్చిన మైనింగ్ అధికారులు తోగ్గూడెం క్వారీలకు విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు సిఫారసు చేసినట్టు తెలుస్తోంది. అయినా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మైనింగ్ మాఫియాకు భయపడి అటు పక్కకు వెళ్లడానికి కూడా జంకుతున్నట్టు సమాచారం.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.